WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, డిసెంబర్ 3, 2024 | సంపుటి - 21 | సంచిక 75 | వెల - 7 | పేజీలు -12 + 12

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

# నిబంధనలకు పాతర

## తెలంగాణలో ఇష్టారీతిన వైద్యం దందా



- కాకేసుల కోసం ఆర్ఎంపీ, పీఎంపీలకు పర్సంటేజీలు..
- వైద్యులకు మందుల కంపెనీల కార్ల, టూర్ల బహుమతుల ఎర
- ఆగని వైద్యుల ఆగడాలు.. అడ్డదారుల్లో వైద్య పట్టాలు
- ప్రజలను ఆకర్షించడానికి అసలు కన్నా నకిలీ వైద్యులకే డిగ్రీలు ఎక్కువ..

- నాడి చూడటం తెలిస్తే చాలు నలుగురు వైద్యులు జతకలిసి నర్సింగ్ హోంలు తెరుస్తారిక్కడ
- అవసరం లేకున్నా ఆ పరేషన్లు
- వైద్యులు రాసిన మందుల పేర్లు తెలియట్లే అంటున్న "పేషంట్లు"
- ఆగని లింగ నిర్ధారణ "పరీక్ష"లు అక్రమ "సంబంధాల" అబార్షన్లు

**స్టేట్‌బ్యూరో**
**హైదరాబాద్, డిసెంబర్2 (నినాదం):**

ప్రభుత్వ నిబంధనలకు పాతరేసి తెలంగాణ రాష్ట్రంలో వైద్య వ్యాపారం విరాజిల్లుతుంది. లింగ నిర్ధారణ పరీక్షలు, అక్రమ సంబంధాల అబార్షన్లు ఆగట్లేదు. ప్రజలను ఇట్టే ఆకర్షించడానికి అసలు కన్నా నకిలీ వైద్యులు డిగ్రీలెక్కువ పెట్టుకుంటూ పెద్ద డాక్టర్లుగా చలా"మణి" పొందు తున్నారు. కా"కే"సుల కోసం ఆర్ఎంపీ, పీఎంపీలకు పర్సంటేజీల పరంపర సాగుతుంది. వైద్యులకు మందుల కంపెనీల కార్ల, టూర్ల బహుమతుల నజరానాల ఎరగా వేస్తున్నారనేది జగమెరిగిన సత్యం. అనారోగ్యంతో ఆసుపత్రికి వస్తే ప్రజలు ఆరోగ్యంగా తిరిగి వెళ్ళేలా వైద్య సేవలు అందించాలనే సేవా భావాన్ని వైద్యులు మరిచారనే విమర్శలు ఉన్నాయి. ప్రజల ఆరోపణలు, ప్రత్యారోపణలకు తగ్గట్టు వైద్యుల పని తీరు అద్దం పడుతుంది. అడ్డదారుల్లో వైద్య పట్టాలు పొందిన వారు. నాడి చూడటం వస్తే చాలు నలుగురు జతకలిసి నర్సింగ్ హోంలు తెరిచి కా"కే"సుల కోసం కక్కుర్తిపడి అవసరం లేకున్నా ఆపరేషన్లు చేస్తూ వైద్య వృత్తికే కళంకం తీసుకొస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వైద్యులు రాసిన మందుల పేర్లు తెలియట్లే, నర్సింగ్ హోమ్ ల ఆవరణలో ఉన్న మెడికల్ షాప్ ల నిర్వాహకులకు తప్పా ఇతర మెడికల్ షాప్ వారికి గీతల రాతలు అర్థం కావట్లేదని అంటున్నారని దీంతో నర్సింగ్ హోంల ఆవరణలో మెడికల్ షాప్ లను ఆశ్రయించక తప్పట్లేదని "పేషంట్లు" గగ్గోలు పెడుతున్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

▸▸తరువాయి2లో

---

# మహిళా కానిస్టేబుల్ హత్య

## కారుతో ఢీకొట్టి గొంతుకోసి హతమార్చిన తమ్ముడు

- రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో ఘటన
- నెలరోజుల క్రితమే ప్రేమ వివాహం చేసుకున్న నాగమణి



**హైదరాబాద్,డిసెంబర్8(నినాదం):**
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో మహిళా కానిస్టేబుల్ నాగమణి హత్యకు గురయ్యారు. రాయపోలు నుంచి ఎండ్లగూడ వెళ్లే రహదారిపై ఈ ఘటన జరిగింది. హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో నాగమణి విధులు నిర్వహిస్తున్నారు. గతంలో ఆమెకు వివాహం జరగ్గా, 10 నెలల క్రితం భర్తతో విడాకులయ్యాయి. అనంతరం నెల రోజుల క్రితం మరో వ్యక్తిని కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నారు.

2లో..

---

## డ్యూటీకి వెళ్తూ..

# మృత్యువాత

### రోడ్డు ప్రమాదంలో ఐపీఎస్ అధికారి మృతి



**న్యూఢిల్లీ, నినాదం:**

శిక్షణ పూర్తి చేసుకొని డ్యూటీలో చేరేందుకు వెళ్తున్న ఓ ఐపీఎస్ ఆఫీసర్‌ని మృత్యువు వెంటాడిరది. రోడ్డు ప్రమాదంలో సదరు ఆఫీసర్ ప్రాణాలు కోల్పోయాడు. విధుల్లో చేరాల్సిన అతను విగతజీవిగా మార్చురీలో చేరాడు. ఈ ఘటన కర్ణాటక రాష్ట్రంలో చోటు చేసుకుంది. మధ్యప్రదేశ్‌కు చెందిన హర్ష వర్ధన్ (26) సివిల్స్‌లో మంచి ర్యాంక్ సాధించి ఐపీఎస్ ఎంచుకున్నారు. కర్ణాటక కేడర్‌లో ఐపీఎస్‌కు ఎన్నికైన అతను.. మైసూరులోని కర్ణాటక పోలీస్ అకాడమీలో తన నాలుగు వారాల శిక్షణను పూర్తి చేసుకున్నారు. ఈ క్రమంలో హసన్ జిల్లాలో ప్రొబేషనరీ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌గా అతనికి తొలి పోస్టింగ్ వచ్చింది.

2లో..

---

## వాజేడు ఎస్ఐ

# ఆత్మహత్య..

- సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని సూసైడ్
- వ్యక్తిగత కారణాలే అంటున్న పోలీసులు
- ఎన్‌కౌంటర్ జరిగిన తెల్లవారే ఘటన
- ములుగు జిల్లాలో కలకలం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ ములుగు ప్రతినిధి,(నినాదం):**
తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఓ ఎస్ఐ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ములుగు జిల్లాలో కలకలం రేపుతోంది. ములుగు జిల్లా వాజేడు ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న హరీష్ ముళ్లకట్ట సమీపంలోని ఫెరిడో రిసార్ట్స్‌లో సోమవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

3లో..

---

## మావోయిస్టుల మృతదేహాలను

# భద్రపరచండి

### పోలీసులకు హైకోర్టు కీలక ఆదేశాలు

### ఏటూరునాగారం ఎన్‌కౌంటర్‌పై విచారణ పూర్తి

**హైదరాబాద్, డిసెంబర్8(నినాదం):**



ఏటూరు నాగారంలో మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. పోలీసులు బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని పౌరహక్కుల సంఘం తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. భోజనంలో మత్తుపదార్థాలు కలిపి మావోయిస్టులను కస్టడీలోకి తీసుకున్నారని, చిత్రహింసలకు గురిచేసి కాల్చిచంపారని న్యాయస్థానానికి తెలిపారు.

▸▸తరువాయి2లో

---

## జైలు నుంచి విడుదలైన మరుసటి రోజే

# మంత్రి పదవా?!

### మంత్రి హోదాలో ఉంటే సాక్షుల్లో ఆందోళన నెలకొనదా?

### సెంథిల్ బాలాజీ వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆగ్రహం

**న్యూఢిల్లీ, నినాదం:**
క్యాష్ ఫర్ జాబ్ స్కాంలో బెయిల్ పొందిన తమిళనాడు నేత సెంథిల్ బాలాజీకి... జైలు నుంచి విడుదలైన మరుసటి రోజే మంత్రి పదవి లభించడంపై సుప్రీంకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. మేం బెయిల్ ఇచ్చాం... తర్వాత రోజే మీరు మంత్రి అయ్యారు... ఏం జరుగుతోంది? అంటూ జస్టిస్ అభయ్ ఎస్ ఓకా ధర్మాసనం విస్మయం వెలిబుచ్చింది. సెంథిల్ బాలాజీ బెయిల్ తీర్పును రీకాల్ చేయాలంటూ దాఖలైన పిటిషన్ ను

2లో..

---

## చేవెళ్లలో ఘోర

# రోడ్డు ప్రమాదం

### నలుగురు మృతి,9మందికి తీవ్ర గాయాలు

- పలువురి పరిస్థితి విషమం
- రోడ్డు పక్కన కూరగాయలు అమ్ముతున్న వారి పైకి దూసుకెళ్లిన లారీ
- లారీ క్యాబిన్‌లో ఇరుకున్న డ్రైవర్, పరిస్థితి విషమం
- రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఆలూరు గేటువద్ద ఘటన





**చేవెళ్ల, డిసెంబర్ 02 (నినాదం):**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలోని ఆలూరు గేటు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చేవెళ్ల పట్టణ కేంద్రం మీదుగా హైదరాబాద్ – బీజాపూర్ వెళ్లే రోడ్డు లో గత కొంల కాలం నుంచి రైతులు పండించిన కూరగాయలను రోడ్డు పక్కన కూరగాయలు వ్యాపారం చేసుకుంటున్నారు.

దారిలో వేళ్లే వారు ఆపి కూరగయాలు కొనంటూ ఉంటారు. సోమవారం దాదాపు నాలుగు గంటల 30 నిమిషాల సమయంలో చేవెళ్ల నుంచి వికారాబాద్ వైపుగా వెళ్తున్న లారీ రోడ్డు పక్కన కూరగాయలు అమ్ముకుంటున్న వారిపై మృత్యువు రూపంలో దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో అక్కడే కూరగాయలు అమ్ముకుంటున్న వ్యాపారస్తులపై నుంచి లారీ వెళ్లడంతో అక్కడికక్కడే ముగ్గురు మృతి చెందారు. వారి శరీర భాగాలు గుర్తుపట్టలేనంతగా నుజ్జునుజ్ అయ్యాయి మరొకరు పరిస్థితి విషమించడంతో చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి లోగా మృతి చెందారు. తీవ్ర గాయాల పాలైన వారిని మెరుగైన చికిత్స కోసం దగ్గర్లో ఉన్న ఆస్పత్రికి తరలించారు.

▸▸2లో

---

## పది నెలల్లోనే అద్భుతాలు

# జరుగుతాయా?



- తెలంగాణ సమాజమే మా కుటుంబం
- ప్రభుత్వంపై విషప్రచారాన్ని తిప్పికొట్టండి
- మా తలరాతలు మార్చిన ప్రజాప్రభుత్వం
- మీరే ఈ ప్రభుత్వాన్ని కాపాడుకోవాలి!
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలే అవుతోందని, ఈ పది నెల్లలోనే అద్భుతాలు జరుగుతాయా? అయినా ఈ కాలంలో మనం చేయాల్సింది చేశామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై జరుగుతోన్న అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మీరు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీదే అన్నారు. ఈ ప్రభుత్వం కష్టం మీద వచ్చిందని చెప్పడం లేదని, కానీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయించడం ద్వారా మా తలరాతను మార్చి పెద్ద బాధ్యతలు ఇచ్చారని, కాబట్టి విషప్రచారాన్ని కూడా తిప్పికొట్టే బాధ్యత మీదే అన్నారు.

**హైదరాబాద్,డిసెంబర్8(నినాదం):**

నల్లచట్టాలు తెచ్చిన మోదీ, వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్ ఇప్పుడు రైతుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని సీఎం అన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఆరోగ్య ఉత్సవాలు నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మార్గ్‌లో గల హెచ్ఎండీఏ మైదానంలో ఈ ఉత్సవాలు నిర్వహించారు. ప్రజాపాలన వేడుకల్లో భాగంగా 213 అంబులెన్స్‌లను ప్రారంభించారు. 108, 102 వాహనాలను జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత విద్య, వైద్యం అన్నారు.

2లో..

- ఆరోగ్య ఉత్సవాలకు శ్రీకారం
- అంబులెన్సులు ప్రారంభించిన సీఎం
- సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్‌గా ఇందిరమ్మ పాలన
- దిగ్విజయంగా సాగుతున్న గృహజ్యోతి పథకం
- ప్రజాప్రభుత్వం సంకల్పం సత్ఫలితాలిస్తోంది
- హైదరాబాద్ లో 10 లక్షలకు పైగా కుటుంబాలకు లబ్ది
- గృహజ్యోతి పథకంపై సీఎం రేవంత్ ట్వీట్

---

# 'ప్రగతి'తో పరుగులు పెడుతోన్న అభివృద్ధి

- మౌలిక సదుపాయాల కల్పన వేగంగా అమలవుతోంది
- 'ప్రగతి ప్లాట్ ఫామ్ దేశవ్యాప్తంగా 340 ప్రాజెక్టల వేగవంతం
- సైద్ బిజినెస్ స్కూల్, గేట్స్ ఫౌండేషన్ వెల్లడి
- ప్రధాని మోడీ పనితీరుపై ఆక్స్‌ఫర్డ్ ప్రశంసలు




**న్యూఢిల్లీ, నవంబర్ 2(నినాదం):**

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డిజిటల్ గవర్నెన్స్ ప్లాట్‌ఫారమ్ ప్రో–యాక్టివ్ గవర్నెన్స్ అండ్ టైమ్లీ ఇంప్లిమెంటేషన్ ద్వారా మౌలిక సదుపాయాల కల్పన వేగంగా అమలవుతోందని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం, గేట్స్ ఫౌండేషన్ అధ్యయనాల్లో వెల్లడైంది. 'ప్రగతి ప్లాట్ ఫామ్ దేశవ్యాప్తంగా 340 ప్రాజెక్ట్‌లను వేగవంతం చేసింది. దీని విలువ సుమారు 205 బిలియన్ల డాలర్లు. 'ఇది కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల రూపకల్పన విషయంలో రెడ్ టేప్ బ్యూరోక్రసీని తగ్గించడానికి వీలు కల్పించింది. ఇందులో భాగంగా ఇప్పటి వరకు 44

2లో..

---



## తెలుగు విశ్వవిద్యాలయం క్యాంపస్‌ను

# ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,డిసెంబర్8(నినాదం):**
బాచుపల్లిలో నిర్మించిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నూతన క్యాంపస్ ను సోమవారం నాడు ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. 100 ఎకరాల సువిశాల ప్రాంగణంలో ఏర్పాటైన ఈ యూనివర్సిటీ నిర్మాణానికి ఇప్పటి దాకా రూ.35 కోట్లు వ్యయం చేసారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం 39 వ వ్యవస్థాప దినోత్సవాలను కూడా మంత్రి ప్రారంభించారు. విశ్వవిద్యాలయ విద్యార్థులకు కంప్యూటర్ల వినియోగంలో ప్రావీణ్యం కోసం 100 కంప్యూటర్లను కేటాయించనున్నట్టు శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.

2లో..

# వాజేడు ఎస్ఐ ఆత్మహత్య...

- సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని సూసైడ్
- వ్యక్తిగత కారణాలే అంటున్న పోలీసులు
- ఎన్‌కౌంటర్ జరిగిన తెల్లవారే ఘటన
- ములుగు జిల్లాలో కలకలం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ ములుగు ప్రతినిధి, (నినాదం):** తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఓ ఎస్ఐ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ములుగు జిల్లాలో కలకలం రేపుతోంది. ములుగు జిల్లా వాజేడు ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న హరీష్ ముళ్లకట్ట సమీపంలోని ఫెరిడో రిసార్ట్స్‌లో సోమవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆదివారం విధులు నిర్వహించిన ఎస్ఐ హరీష్ రాత్రి సమీపంలోని రిసార్ట్స్‌లో రూం తీసుకున్నాడు. సోమవారం ఉదయం రూం నుంచి గన్‌పేలిన శబ్దం రావడంతో సిబ్బంది ఎస్ఐ హరీష్ రూం వద్దకు వెళ్లి మరో తాళంతో తలుపులు తెరిచి చూడగా బెడ్‌పై రక్తపు మడుగులో పడి ఉండటాన్ని గమనించిన సిబ్బంది పోలీ సులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటీన రిసార్ట్స్‌కు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు. అయితే పోలీసుల ప్రాథమిక విచారణలో వ్యక్తిగత కారణాలతోనే ఎస్ఐ హరీష్ ఆత్మహత్యకు పాల్పడినట్లు



నిర్ధారణకు వచ్చినట్లు ఎస్పీ శబరీష్ తెలిపారు. పూర్తి విచారణ అనంతరం అన్ని విషయాలను వెల్లడిస్తామని తెలిపారు.

**ఎన్‌కౌంటర్ జరిగిన మరుసటి రోజునే..**

వాజేడు మండలం చల్పాకలో ఆదివారం తెల్లవారుజామున ఎన్‌కౌంటర్ జరిగిన ఏడుగురు మావోయిస్టులు మృతి చెందిన సంఘటన జరిగిన మరుసటి రోజునే ఎస్ఐ ఆత్మహత్య చేసుకోవడం సంచలనంగా మారింది. ఎన్‌కౌంటర్ అనంతరం వాజేడు అటవీ ప్రాంతంలో వాహన తనిఖీలు చేయడంతో పాటు విధి నిర్వహణ చేసిన హరీష్ సోమవారం ఉదయం ఆత్మహత్యకు పాల్పడటం జిల్లాలో కలకలం రేపింది. ఎస్ఐ ఆత్మ హత్యకు గల కారణాలు ఏంటనే విషయం చర్చనీయాం శమైంది.

**ఫ్రెండ్లీ పోలీస్‌కు నిలువెత్తు నిదర్శనంగా హరీష్ గుర్తింపు..**

జిల్లాలో ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ఎస్ఐ హరీష్ నిలువెత్తు నిదర్శనంగా గుర్తింపు పొందారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరి కొత్తపల్లి మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన రామన్న మల్లికాంబ దంపతుల కుమారుడు హరీష్. వ్యవసాయ కుటుంబానికి చెందిన హరీష్ పదో తరగతి వరకు స్థానికంగా చదువుకుని, ములుగులో ఇంటర్ పూర్తి చేసి పాల్వంచలో బీటెక్ చదివాడు. అటు తర్వాత పోలీస్ శిక్షణ పొందాడు. 2020-21 బ్యాచ్ కి చెందిన ఎస్సై హరీష్ మొదట వాజేడు ట్రైనింగ్ ఎస్సైగా విధులు నిర్వహించారు. అక్కడ నుండి వాజేడు మండలం పేరూరు పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా సంవత్సరం బాధ్యతలు చేపట్టారు. పేరూరులో సంవత్సర కాలం పాటు విధులు నిర్వహించిన హరీష్ ములుగు వీఆర్ కు బదిలీ అయ్యారు. అక్కడి నుండి మళ్లీ వాజేడు పోలీస్ స్టేషన్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు. హరీష్ సర్వీస్ కాలమంతా ములుగు వీఆర్ మినహా విధులన్ని వాజేడు మండలంలోని కొనసాగాయి. ఇక ఆత్మహత్య కూడా వాజేడు మండలంలోనే చేసుకోవడం గమనార్హం.

**యువతి ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్...**

వాజేడు ఎస్ఐ హరీష్ ఆత్మహత్య తర్వాత సోషల్ మీడియాలో వైరల్ అయిన ఫోటోల్లో ఓ యువతి ఉండటంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సర్వీస్ రివాల్వర్‌తో ఆత్మహత్య చేసుకుని బెడ్‌పై రక్తపు మడుగులో ఉన్న హరీష్ మెడకు ఓ చున్నీ ఉండటం, ఓ యువతి హరీష్ మృతదేహంపై పడి ఏడ్చిన ఫోటోలు వైరల్ అయ్యాయి. దీంతో అనేక అనుమానాలు సైతం వ్యక్తం అవుతున్నాయి. అసలు ఆ యువతి ఎవరు... రిసార్ట్స్‌లో ఎస్ఐ హరీష్‌తో ఆ రాత్రి ఎందుకు ఉందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ విషయంపై కూడా పోలీసులు స్పష్టత ఇవ్వకపోవడంపై మరిన్ని సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.



కెనరా బ్యాంక్
భారత ప్రభుత్వ రంగ సంస్థ
Syndicate
కొంపల్లి బ్రాంచ్, సర్వే నెం. 160, ప్లాట్ నెం. 9, సెంట్రల్ పార్క్, ఎన్‌హెచ్-7, మేడ్చల్ రోడ్, కొంపల్లి-500100

స్వాధీనతా ప్రకటన (సెక్షన్ 13(4)) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 2002 యొక్క 54) (ఇకముందు "చట్టంగా" వ్యవహరించెదరు) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ కెనరా బ్యాంక్ వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు తేది: 25.09.2024తో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము రుణగ్రహీతలు 1. శ్రీమతి ఎండ్ల లత భర్త ఎండ్ల భాస్కర్, ప్లాట్ నెం. 43, గ్రౌండ్ ఫ్లోర్, మధుర ఎన్‌క్లేవ్, అల్వాల్ తెలంగాణ-500010 మరియు 2. శ్రీ ఎండ్ల భాస్కర్ తండ్రి ఎండ్ల గణేష్, ప్లాట్ నెం. 43, గ్రౌండ్ ఫ్లోర్, మధుర ఎన్‌క్లేవ్, ఓల్డ్, అల్వాల్-500010 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తము రూ. 30,24,836.08 (రూపాయలు ముప్పై లక్షల ఇరవై నాలుగు వేల ఎనిమిది వందల ముప్పై ఆరు మరియు పైసలు ఎనిమిది మాత్రమే)ను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
కాని సదరు రుణగ్రహీత బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్‌లోని రూల్ 8 & 9తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతడు/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని తేది: 28 నవంబర్, 2024న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే కెనరా బ్యాంక్ వారికి చెందవలసిన బకాయి మొత్తము అనగా రూ. 30,18,502.61 (రూపాయలు ముప్పై లక్షల పద్దెనిమిది వేల ఐదు వందల రెండు మరియు పైసలు అరవై ఒకటి మాత్రమే) దానిపై మరియు వడ్డీ క్రింద వర్తించును. సదరు చట్టములోని సెక్షన్ 13(8)లోని సదుపాయముల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు ఇదియే సరియైన సమయమని భావించమని రుణగ్రహీతలను కోరడమైనది.
స్థిరాస్తి వివరణ: మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా యొక్క అల్వాల్ మండలం క్రింద మచ్చ బొల్లారం గ్రామం వద్ద గల సర్వే నెం. 94 నందు 194 చ.గ.లు లేదా 162 చ.మీ.లకు సమాన విస్తీర్ణము కలిగి ప్లాట్ నెం. 43పై నెం. 4-38/1 గల నివాసయుత గృహానికి చెందిన ఆస్తి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 44, దక్షిణం: 40' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 58, పడమర: 25' వెడల్పు రోడ్డు.
తేది: 28.11.2024, ప్రదేశము: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

IN THE COURT OF THE HONBLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT COURTS AT LBNAGAR, HYDERABAD
SOP.No. 30 of 2024
Between:
Smt. Vattem Chandra Kumari ...Petitioner
AND
1. Sri. Vattem Madan Mohan & Another
2. Vattem Ravi Teja
3. To whom so ever it may concern ...Respondents
Whereas an application for succession certificate has been filed by Smt. Vattem Chandra Kumari, W/o: Late. Sri. Vattem Narayana Vara Prasad @VNV Prasad, aged about 71 years, Occ: Nil, R/o: H. No: 11-7-17/1, C-97, Huda Colony, Saroor Nagar, Ranga Reddy to succeed the amount of share certificates of Kotak Mahindra Bank of being the successor of her deceased husband the deceased husband Late. Sri. Vattem Narayana Vara Prasad @ VNV Prasad who is stated to have died on 07-01-2022, under the Indian Succession Act.
Now, therefore it is notified for general information that any person having any objection thereto may appear either in person or through authorised agent on 24-12-2024 at 10-30 A.M. before the learned Hon'ble PRINCIPAL SENIOR CIVIL JUDGE COURT RANGA REDDY DISTRICT AT LBNAGAR, HYDERABAD to file written objections, if may, there against. In default, the application will be determined exparte.
(By the Order of the Court)
M. Rama Krishna
K. Ramesh Reddy
Advocates
Flat No. 102, Plot No. 260, Road No. 2, Doctors Colony, Saroornagar, Hyderabad-35
Cell No. 9848206220

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
అస్సెట్ రికవరీ బ్రాంచ్
నెం. 249/3ఆర్‌టి, 1వ అంతస్తు, ఎస్.ఆర్. నగర్, మెయిన్ రోడ్, హైదరాబాద్, తెలంగాణ- 500038.

అమ్మకం గురించి తెలియజేస్తూ, రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 సందలి రూల్ 6(2)/ 8(6)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ వారు డిమాండ్ నోటీసు జారీచేసి, నిర్ణీత కాలవ్యవధిలోగా బకాయిలను చెల్లించమని మిమ్మల్ని కోరడమైనది. మీరు నిర్ణీత కాలవ్యవధిలోగా సదరు నోటీసును పాటించడంలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడుతూ చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్నారు. సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా బ్యాంక్‌కు చెందిన బకాయిలు చెల్లించుటలో మీరు విఫలమైనారు. కావున ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా క్రింద తెలిపిన ఆస్తులను అమ్ముటకు తప్పనిసరి అయినది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు మరియు ఆస్తుల యొక్క రిజర్వు ధరతోపాటు ఇ-వేలం తేది మరియు సమయములను, ఇ-వేలం నిర్వహించుట గురించి మీకు విడిగా తెలియజేయబడును.
ఒకవేళ అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా బ్యాంక్‌కు చెందిన బకాయి మొత్తము మరియు బ్యాంక్‌చే వెచ్చించిన వ్యయములతో మీరు చెల్లించినచో, ఆస్తుల అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్యలను చేపట్టరు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్ణీత గడువులోగా మీ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరు.

1 రుణగ్రహీత పేరు మరియు చిరునామా: 1) మెస్సర్స్ శ్రీ రామ రిటైల్ అవుట్‌లెట్, ఇం.నెం. 6-62, సర్వే నెం.168, హెచ్‌పి పెట్రోల్ పంప్, మలిపురం, తిరుమలగిరి మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508223. ప్రొప్రైటర్/తనఖాదారు: 2) శ్రీ కాశపాక వెంకట సత్యేంద్ర కుమార్, ఇం.నెం.: 3-8-429 సూర్యోదయ కాలనీ, మన్సూరాబాద్, సరూర్‌నగర్, ఎల్‌బి నగర్, రంగారెడ్డి జిల్లా-500074 మరియు ఇం.నెం.29-158/1/24, ప్లాట్ నెం.24, ఆర్.కె. శ్యామల ఎన్‌క్లేవ్, న్యూ విద్యానగర్, నేరేడ్‌మెట్, హైదరాబాద్-500056. హామీదారు: 3) శ్రీమతి కాశపాక రాధిక, భర్త కె.వి.ఎస్. కుమార్, ఇం.నెం. 3-8-429 సూర్యోదయ కాలనీ, మన్సూరాబాద్, సరూర్‌నగర్, ఎల్‌బి నగర్, రంగారెడ్డి జిల్లా-500074.
డిమాండ్ నోటీసు తేదీ: 03.10.2019 స్వాధీనత ప్రకటన తేదీ: 24.12.2021
బకాయి మొత్తం: 31-10-2024 నాటికి రూ.92,33,498.82 (రూపాయలు తొంభై రెండు లక్షల ముప్పై మూడు వేల నాలుగు వందల తొంభై ఎనిమిది మరియు పైసలు ఎనభై రెండు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులు.
ఆస్తుల షెడ్యూల్
శ్రీ కాశపాక వెంకట సత్యేంద్ర కుమార్‌కి చెంది ఉండి తెలంగాణ- 508223, సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి మండలం, మలిపురం గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న సర్వే నెం. 168లోని 594 చ.అ.ల ప్లింత్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్‌తో ఇం.నెం. 6-62 గల పెట్రోల్ బంక్ భవనము మరియు 1856 చ.గ.ల విస్తీర్ణము గల వాణిజ్య భూమి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: వంగల దేవయ్య భూమి, దక్షిణం: శ్రీ వంగల దేవయ్య & నర్సయ్య భూమి, తూర్పు: సూర్యాపేట్ నుండి జనగాం రోడ్డు (100 అ.ల వెడల్పు రోడ్డు), పడమర: శ్రీ వంగల సోమయ్య & వెంకటయ్య భూమి.

2 రుణగ్రహీత పేరు మరియు చిరునామా: 1) మెస్సర్స్ Vibgyor ప్రాజెక్ట్స్, (ప్రతినిధిగా ప్రొప్రైటర్: శ్రీ శ్రీనివాస్ దెండుకూరి) ఫ్లాట్ నం.617, 6వ అంతస్తు, చెనోయ్ ట్రేడ్ సెంటర్ కాంప్లెక్స్, పార్క్ లేన్, సికింద్రాబాద్-500003. ప్రొప్రైటర్-కమ్- తనఖాదారు: 2) శ్రీ శ్రీనివాస్ దెండుకూరి, తండ్రి డి.జి. కృష్ణం రాజు, నివాసం: ప్లాట్ నెం.23, ఎస్‌బిహెచ్ కాలనీ, డి.ఆర్.ఆర్. మిల్స్ సికింద్రాబాద్. హామీదారులు -కమ్- తనఖాదారు: 3) శ్రీమతి అల్లంశెట్టి శైలజ భర్త అల్లంశెట్టి రఘునాథ్, నివాసం: 5బి1, జాగృతి రెసిడెన్సీ, వీధి నెం.8, ఈస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్. 4) శ్రీ అల్లంశెట్టి రఘునాథ్ తండ్రి సుందర్ రాజు నాయుడు, నివాసం: 5బి1, జాగృతి రెసిడెన్సీ, వీధి నెం.8, ఈస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్.
డిమాండ్ నోటీసు తేదీ: 15.04.2021 స్వాధీనత ప్రకటన తేదీ: 22.10.2021
బకాయి మొత్తం: 31-10-2024 నాటికి రూ.1,32,93,159.57 (రూపాయలు ఒక కోటి ముప్పై రెండు లక్షల తొంభై మూడు వేల నూట యాభై తొమ్మిది మరియు పైసలు యాభై ఏడు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులు.
ఆస్తుల షెడ్యూల్
శ్రీ దెండుకూరి శ్రీనివాస్‌కి చెంది ఉండి సికింద్రాబాద్- 500003, పార్క్‌లేన్, చెనోయ్ ట్రేడ్ సెంటర్‌లోని 21 చ.గ.ల అవిభాజ్య వాటాతో పాటు 1018 చ.అ.ల విస్తీర్ణము గల ఎంసిహెచ్ నెం. 1-7-255 నుండి 263 మరియు 275 నుండి 280 మరియు 1-7-350 నుండి 377, 6వ అంతస్తు, కమర్షియల్ ఆఫీస్ స్పేస్ నెం. 617. సరిహద్దులు: ఉత్తరం: ఆఫీస్ నెం. 616, దక్షిణం: ఆఫీస్ నెం. 618, తూర్పు: ప్యాసేజ్, పడమర: ఖాళీ ప్రదేశం.
తేది: 26-11-2024 చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# అభివృద్ధిలో తెలంగాణే అగ్రగామి

- రుణమాఫీలో తెలంగాణా రికార్డ్
- 11నెలల పాలనలో 22 వేల కోట్ల రుణమాఫీ
- రికార్డ్ స్థాయిలో ధాన్యం దిగుబడి
- మొట్టమొదటి సారిగా సన్నాలకు బోనస్
- ఉద్యగాల భర్తీ వేగవంతం
- నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

**కోదాడ డిసెంబర్ 2 (నినాదం న్యూస్):** అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం పరుగులు పెడుతూ దేశంలోనే అగ్రగా మిగా నిలుస్తుందని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 25 కోట్లతో ఎన్ హెచ్ 9 నుండి మోతే వరకు డబల్ రోడ్డు నిర్మాణం, 20 కోట్లతో బరాకతగూడెం నుండి కాగితా రామచంద్రపురం వరకు డబల్ రోడ్డు నిర్మాణం ,25 కోట్లతో శాంతినగర్ నుండి నడిగూడెం వరకు డబల్ రోడ్డు నిర్మాణం, 16 కోట్లతో ఆకుపాముల నుండి రత్నవరం వరకు డబల్ రోడ్ నిర్మాణం ,18 కోట్లతో కోదాడ పట్టణంలోని లారీ ఆఫీస్ నుండి కొమరబండ జంక్షన్ వరకు ఫోర్ లైన్ రోడ్డు విస్తరణ ,8 కోట్లతో కోదాడ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆర్ అండ్ బి సబ్ డివిజన్ కార్యాలయ శంకుస్థాపన, 20 కోట్లతో చనుపల్లి నుండి అనంతగిరి వరకు డబల్ రోడ్ నిర్మాణం ,10 కోట్లతో ఆకుపాములలో నైపుణ్య అభివృద్ధి కేంద్రంను ఆయన ప్రారంభించారు. అనంతరం మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ... తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ఏడాది డిసెంబర్ 9న అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపైన శ్వేతపత్రం విడుదల చేసి వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరించామన్నారు.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా దిగజారిందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు.. రూ 7 లక్షల కోట్ల అప్పు ఉన్నప్పటికీ ఆధైర్య పడకుండా ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తున్నామని తెలిపారు.. రైతును రాజును చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు వెళ్తాందన్నారు. రుణమాఫీ, ఉచిత విద్యుత్, సబ్సిడీ ఎరువులు, మద్దతు ధర, ఉపాధి హామీ పథకం లాంటి వాటితో రైతులను ఆదుకుంటున్నామన్నారు.. 2023 వానాకాలం కేసీఆర్ రైతు బంధు ఎగ్గొడితే.. తాము అధికారంలో రాగానే రూ.7,625 కోట్లను రైతు బంధు కింద చెల్లించామని గుర్తుచేసారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రుణమాఫీ చేశామన్నారు. 25 రోజుల్లో 22,22,067 మంది రైతులకు రూ.17,869 కోట్ల రుణమాఫీ చేశామని, స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు 29 రాష్ట్రాల్లో ఎక్కడా ఇంత తక్కువ సమయంలో 20.616 కోట్ల రుణమాఫీ చేయలేదు. దేశంలో ఇది గొప్ప రికార్డు అని చెప్పారు. 2018 నుంచి 2023 వరకు ఐదేళ్లలో తీసుకున్న రుణాలన్నీ ఏకకాలంలో తీర్చినట్లు వివరించారు. ఎన్నికల సమయంలో అవుటర్ రింగ్ రోడ్డును అమ్మి రూ.11 వేల కోట్ల రుణమాఫీ మాత్రమే చేశారని,నాలుగున్నర యేళ్లు రుణమాఫీ చేయకపోవడం వల్ల వడ్డీ కింద రైతులు రూ.8,578.97 వేల కోట్ల చెల్లించాల్సి వచ్చిందని ఉత్తమ్ తెలిపారు. బీఆర్ఎస్ రెండోసారి చేసిన రుణమాఫీ కేవలం రూ.3,331 కోట్ల మాత్రమే బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ ఎలాంటిదో రైతులకు తెలుసన్నారు. మూసినది పునరజ్జీవం ద్వారా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కొత్త ఆయాకట్టను సేద్యంలోకి తీసుకొచ్చేందుకు బృహత్ ప్రణాళికలు రూపొందించి అమలు పరుస్తున్నామన్నారు. హైదరాబాద్ మహానగరంలో నిర్మించ తలపెట్టిన క్రీడా విశ్వవిద్యాలయం దక్షిణ భారతదేశానికే తలమానికం కానుందన్నారు. గృహజ్యోతి పథకం పేద ప్రజలకు వరంగా మారిందన్నారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ ను వినియోగించుకుంటున్న వినియోగదారులందరికి ఉచితంగా విద్యుత్ నందించడం ప్రభుత్వం సాధించిన విజయాలలో ఒకటని ఆయన అన్నారు. మార్చి 2024 నుండి మొదలైన గృహజ్యోతి పథకంలో ఇప్పటి వరకు 49లక్షల 51 వేల 725 మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందారన్నారు. 350 ప్రభుత్వ సబ్సిడీతో కేవలం 500 రూపాయలకే ప్రభుత్వం అందిస్తున్న వంటగ్యాస్ పథకం సామాన్యులకు వరంగా





మారిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం కాలంలో వంటగ్యాస్ సబ్సిడీ పథకం కింద కోటి 25 లక్షల 20 వేల 892 మంది లబ్ధిదారులకు ప్రయోజనం జరిగిందన్నారు. సబ్సిడీ కింద వంటగ్యాస్ లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 368.95 కోట్లు చెల్లించిందన్నారు. రూ.2 లక్షల వరకు ఉన్న అందరికీ రుణమాఫీ పూర్తయ్యింది. ఖాతాల్లో పొరపాట్ల వల్ల ఆగిపోయిన వారికి శనివారం రుణమాఫీ చేశామన్నారు. తప్పుడు సమాచారం ఇస్తే శిక్షలు తప్పవని చెప్పడంతో బ్యాంకులువివరాలు సరిచేసి ఇచ్చాయని, ఇప్పుడు వాస్తవ లెక్కలు వచ్చాయన్నారు. సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ పై కొందరు అపోహలు సృష్టించారని ఆరోపించారు. వరి కొనుగోలు కేంద్రాలను మూసి వేస్తామని, వరి వేసుకుంటే ఉరేనని కేసీఆర్ గతంలో అన్నారు. మా ప్రభుత్వం మాత్రం సన్న వడ్లు పండించండి బోనస్ ఇస్తామని చెపుతోందన్నారు. ఇప్పటి వరకు 31 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మా ప్రభుత్వం సేకరించింది.. వచ్చే సీజన్ కూడా 500 రూపాయల బోనస్ కొనసాగుతుంది. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని తేల్చి చెప్పారు. ప్రజలు అభివృద్ధిని మాత్రమే చూస్తున్నారని ప్రతిపక్ష పార్టీ టిఆర్ఎస్ చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ మాజీ శాసనసభ్యులు, వేనేపల్లి చందర్రావు ఆర్డిఓ సూర్యనారాయణ, ఏసీపీ నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఈఈ సీతారామయ్య, సంబంధిత అధికారులు వివిధ మండల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

# పైసలిస్తే దీవెనలు.. ఇయ్యకుంటే శాపాలు...

- పసి పిల్లలతో భిక్షాటన చేస్తూ జనాలకు ఇబ్బందులు
- కోదాడలో ప్రజలను విసుగెత్తిస్తున్న బెగ్గర్లు
- బెగ్గింగ్ వెనక మాఫియా ఏమైనా ఉందా నే ప్రశ్నలు ఉత్పన్నం

**కోదాడ, డిసెంబర్ 2 (నినాదం న్యూస్):** : పసిపిల్లలతో భిక్షాటనచేస్తే కఠిన చర్యలు తప్పవు అన్న అధి కారుల మాటలు నీటి మీద రాతలుగా మారాయని పలువురు విమర్శిస్తున్నారు. ఎందుకంటే నెలల వయసు గల పసిపిల్లలతో భిక్షాటన చేస్తూ పలువురు మహిళలు సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వారు అడగగానే డబ్బులు ఇస్తే ఒకలా... డబ్బులు ఇవ్వకుంటే ఇంకొకల మాటలంటూ జబర్దస్తీ చేస్తుండడంతో ఇలాంటి వారి పై చర్యలు తీసుకునే వారే లేరా అని ప్ర శ్నిస్తున్నారు. పసిపిల్లలను బలవంతం గా ఏడిపిస్తూ భిక్షమెత్తుకునే ఈ విష సంస్కృతి ఒకప్పుడు హైదరాబాద్లో కనిపించేది. కోదాడ పట్టణంలోని పలు జంక్షన్ ల వద్ద అతి సమీపంలో ఉన్న పలు హోటల్స్, టీ స్టాల్స్ షాపింగ్ కాంప్లెక్స్, దేవాలయాల వద్ద పసి పిల్లలను చంకనేసుకొని హోటల్స్ వద్ద భోజనం కోసం వాహనాలు ఆపిన వారి దగ్గర భిక్షమెత్తుకుంటున్న మహిళలు పెద్ద సంఖ్యలో కనిపిస్తున్నారు. నెలల వయసున్న పిల్లలను చంకనేసుకుని పిల్లలను బలవంతంగా ఏడిపిస్తూ భిక్షాటన కొనసాగిస్తున్నారు. ఇంకా కొందరు మహి ళలు పిల్లలకు భిక్షాటన నేర్పిస్తున్నారని అక్కడి హోటల్ నిర్వాహకులు చెబుతున్నారు.

**కోదాడ పట్టణంలో సైతం ప్రజలను విసుగెత్తిస్తూ...**

కోదాడ పట్టణంలో సైతం బెగ్గర్లు విసుగెత్తిస్తున్నారు. నిజంగా పొట్టకూటి కోసం బెగ్గింగ్ చేసే వాళ్లకు దానం చేయడంలో ఏటువంటి తప్పులేదు, అంగవైకల్యం చెంది ఏ పని చేయని వాళ్లకు ప్రజలు ఏప్పుడు దానం చేసేందుకు సిద్ధంగా ఉంటారు. కానీ కొందరు పనిచేయలేక సోమరులుగా మారి ఇదే పనిగా బెగ్గింగ్ చేస్తున్నారు. టీ స్టాల్ వద్ద, దేవాలయాల వద్ద, షాపింగ్ మాల్స్ వద్ద, ఫంక్షన్ హాల్ వద్ద, ఇలా ఒకచోట కాదు ప్రతి చోట ప్రజలకు విసుగు తెప్పిస్తున్నారు. చిన్నపిల్లలకు వేషధారణలు చేపించి వారిని అడ్డుగా పెట్టి బెగ్గింగ్ చేస్తున్నారు. దీంతో ప్రజలు దానం చేసే సమయంలో ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. నిజమైన పేదవాడికి దానం చేస్తే ఆ రూపాయి మనకు లాభాన్ని ఇస్తుంది. కానీ మనం చేసే దానం నిజమైన పేదవాడికి చెందుతుందా లేదా అనేది చెప్పలేని పరిస్థితి... రూపాయి పెట్టుబడి లేకుండానే రూ. లక్షల్లో సంపాదన




వచ్చే మార్గాల్లో బెగ్గింగ్ మాఫియా కూడా ఒకటి. మరి కొంతమంది చిన్న పిల్లలకు స్వాతంత్ర సమరయోధుల వేషధారణ వేసి రోడ్ల వెంట తిప్పుతూ బిక్ష ఎత్తిస్తున్నారు. కొంతమంది తమ స్వార్థం కోసం ముసలి వాళ్ళను, పిల్లలను, ఆడవాళ్ల చేతికి పసి పిల్లలను ఇచ్చి భిక్షం ఎత్తుకునేలా చేస్తుంటారు. వారిని రోడ్లపై అడుక్కు నేలా చేసి ఆ డబ్బుతో లక్షల రూపాయలు గడిస్తుంటారు. అలాంటి బెగ్గింగ్ మాఫియా కోదాడ పట్టణంలో భిక్షాటన దందా మొదలు పెట్టిందేమో అనే అనుమానాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే. ఈ మధ్య పదుల సంఖ్యలో మహిళలు,వృద్ధులు కోదాడలో భిక్షమెత్తుతూ కనిపిస్తున్నారు.

**బాలరక్షక వాహనాల గురించి తెలుసా....**

ఆపదలో ఉన్న బాలల రక్షణ కోసం గత ప్రభుత్వం 2022లో 1098 హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి, జిల్లాకు ఒకటి చొప్పున సీఎస్ఆర్ నిధులతో బాల రక్షక్ వాహనాలను కేటాయించింది. అనాధ బాలలు, 18 ఏండ్ల లోపు పిల్ల లు భిక్షాటన చేసినా, బాల్య వివాహం జరుగుతున్నా 1098 హెల్ప్ లైన్స్కు కాల్ చేయాలని తెలి పింది. హెల్ప్ లైన్కు కాల్ వచ్చిన వెంటనే ప్రొటెక్షన్ ఆఫీసర్, జిల్లా బాలల సంరక్షణ యూనిట్ అధికారులు కలిసి బాలరక్షక్ వాహనంతో సంఘటనా స్థలానికి చేరు కొని వారిని రక్షిస్తారు. బాలసదనంకు చేర్చి వారికి వసతి, భోజన సౌకర్యం కల్పిస్తారు. అలాగే పరిస్థితులను బట్టి పోలీసు, రెవెన్యూ తదితర సంబంధిత్ శాఖల అధికారుల సహకారం కూడా తీసుకుంటారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పర్యవేక్షణలో బాల రక్షక వాహనాలు నిర్వహించబడతాయి. ఇప్పటికైనా బాలల సంరక్షణ యూనిట్ అధికారులు స్పందించి పిల్ల లను రక్షించాలని పలువురు కోరుతున్నారు.

# నిరుద్యోగ విజయోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయండి

**మంథని డిసెంబర్ 2(నినాదం న్యూస్):** పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే నిరుద్యోగ విజయోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 4 వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు యువశక్తి గళానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారని, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండలంలోని ప్రతి గ్రామంలో నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, ముత్తారం పిఏసిఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్,బీసీ సెల్ మండల అధ్యక్షులు కుమారస్వామి,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు వాజీద్ పాషా,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గాదం శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్,మాజీ సర్పంచులు తూటి రజిత రఫీ,పులిపాక నాగేష్, వేల్పూరి సంపత్ రావు,వకులారాణి



శంకర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అస్తమించిన విద్యోదయ విద్యాసంస్థల అధినేత రామస్వామి


**జమ్మికుంట, డిసెంబర్ 2 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణానికి చెందిన మాజీ ఎంపీపీ విజోదయ విద్యాసంస్థల అధినేత ఏ బూసి రామస్వామి సోమవారం మధ్యాహ్నం మృతి చెందారు. పట్టణంలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన రామస్వామి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దివంగత నేత మాజీ మంత్రి పుత్తసాని దామోదర్ రెడ్డి హయాంలో టిడిపి పార్టీ నుండి జమ్మికుంట ఎంపీపీగా 1991 నుండి 1996 వరకు విధులు నిర్వర్తించారు. ఆరోజుల్లో ముద్దసాని దామోదర్ రెడ్డికి నమ్మినబంటుగా రామస్వామి ఉండేవారు. టిడిపి పార్టీలో క్రియేషన్ సభ్యునిగా ఉంటూ దామోదర్ రెడ్డికి అప్పుడి గా ఉండేవాడు రామస్వామి. అనంతరం 1993 వ సంవత్సరంలో విద్యోదయ విద్యాసంస్థలను ప్రారంభించి అంచలంచలుగా ఎదుగుతూ ఇంగ్లీష్ మీడియం విద్యా విధానాన్ని సైతం ప్రవేశపెట్టిన ఘనత రామస్వామికి దక్కుతుంది. తాను ప్రారంభించిన పాఠశాలలో చదువుకున్న చాలామంది విద్యార్థులు దేశ విదేశాలలో డాక్టర్లుగా ఇంజనీర్లుగా వివిధ శాఖలలో పలు హోదాలలో పనిచేస్తూ ఉన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. 2013 సంవత్సరం నుండి అనారోగ్యానికి గురై గత ఆరు మాసాల నుండి తీవ్రమైన అస్వస్థతతో బాధపడుతూ సోమవారం మధ్యాహ్నం ఆయన మృతి చెందారు. రామస్వామి మృతి పట్ల పట్టణంలోని పలువురు ప్రజాప్రతినిధులు విద్యాసంస్థల అధినేతలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.



# కెన్ స్టార్ షిప్‌ను ఎందుకు వదిలేశారు?

**స్టెల్లాను మాత్రమే పవన్ కల్యాణ్ తనిఖీ చేశారు - వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని నిలదీత**

**అమరావతి:** కాకినాడ పోర్ట్ నుంచి పెద్ద ఎత్తున బియ్యం అక్రమంగా తరలిపోతోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మండిపడ్డ సంగతి తెలిసిందే. పవన్ కాకినాడ పర్యటన గురించి వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని స్పందిస్తూ... స్టెల్లా షిప్ ను తనిఖీ చేసిన పవన్ కల్యాణ్ కెన్ స్టార్ షిప్ ను ఎందుకు వదిలేశారని ప్రశ్నించారు. ప్రస్తుత ఆర్థికమంత్రి వియ్యంకుడు ఆ షిప్ లో బియ్యం తరలిస్తున్నారనే సమాచారం ఉందని చెప్పారు. కెన్ స్టార్ షిప్ లోకి వెళ్లేందుకు అనుమతించలేదని పవన్ చెపుతున్నారని... అక్కడే ఉన్న అధికారులు కాకుండా ఇంకెవరు అనుమతి ఇవ్వాలని ప్రశ్నించారు. కెన్ స్టార్ షిప్ లోకి వెళ్లవద్దని పవన్ కు చంద్రబాబు చెప్పారా? అని అడిగారు.



సంపాదకీయం

## తెలంగాణ రాజకీయ చరిత్రపై
# చెరగని సంతకం

తెలంగాణ తొలి దశ ఉద్యమ సారథి.. రెండు సార్లు ముఖ్యమంత్రి పదవి.. సుదీర్ఘ కాలం పాటు గవర్నర్ బాధ్యతలు.. చిన్న వయసులోనే మంత్రి హోదా... ఆయనే డాక్టర్ మర్రి చెన్నారెడ్డి. ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాలపై చెన్నారెడ్డి వేసిన ముద్ర చాలా ప్రభావవంతమైనది. రాజకీయ దురంధరుడిగా.. పాలనాదక్షుడుగా ఆయన నడిచిన బాట అనితర సాధ్యం. తెలంగాణ రాష్ట్ర సాధనకు కారణభూతుడు కూడా ఆయనే. 1969 ఉద్యమాన్ని పతాక స్థాయికి చేర్చి.. మలిదశ ఉద్యమానికి మార్గం సుగమం చేశారు డాక్టర్ చెన్నారెడ్డి. 1971 లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ ప్రజా సమితి (టీపీఎస్) అఖండ విజయం సాధించిన ప్పటికీ, సీపీఐ నేత ఎస్ఏ డాంగే సలహాతో ఇందిరాగాంధీ రాష్ట్ర ఏర్పాటుకు నిరాకరించారని చెబుతారు. కొన్ని రక్షణలను హామీగా పొందడంతో సరిపెట్టుకొని, చెన్నారెడ్డి టీపీఎస్‌ను కాంగ్రెస్‌లో విలీనం చేశారు. చెన్నారెడ్డి, 'తెలంగాణ అభిమాని, నిర్ద్వంద్వంగా తెలంగాణవాది.' చెన్నారెడ్డి మాటలు ఎంతో ప్రేరణాత్మకంగా, ఆసక్తికరంగా, ఉల్లాసంగా ఉండేవని ఆయనను కలిసిన వారు..ఆయన గురించి తెలిసిన వారు చెబుతారు. రాజకీయాలలో ఎదుగుతున్న, ఎదగాలనుకున్న యువ నాయకులకు చెన్నారెడ్డి జీవితం గొప్ప పాఠ్యగ్రంథం. ఆయనకు వున్న రాజకీయ పరిజ్ఞానం, నేతృత్వ లక్షణాలు, సంక్షోభ నిర్వహణలో నైపుణ్యత, క్లిష్టమైన రాజకీయ పరిస్థితుల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించే తీరు ఇతరులలో అరుదుగా కనిపిస్తుంది.1950లో ప్రొవిజనల్ పార్లమెంట్‌కు నామినేట్ కావడం, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ విప్‌గా నియమితులవడం కాక ముందు, చెన్నారెడ్డి మూడు సంవత్సరాలు వైద్యవృత్తిలో వున్నారు. చిన్ననాటి నుంచి డాక్టర్ కావాలని కలగన్న చెన్నారెడ్డి తన 22వ ఏట ఎంబీబీఎస్ పట్టా తీసుకోవడం ద్వారా ఆయన కల నెరవేర్చుకున్నారు. ఆ తర్వాత వరంగల్ గాంధీ ఆస్పత్రిలో ప్రభుత్వ డాక్టర్ గా నియమితులయ్యారు. ఉద్యోగంలో చేరిన రెండు నెలల్లోనే రాజీనామా చేసి హైదరాబాద్ లో సొంతంగా రెండు హాస్పిటల్లు ఏర్పాటు చేసి వైద్యం చేయడం మొదలుపెట్టారు. రెండేండ్ల తర్వాత ఆ రెండు హాస్పిటల్లను మూసివేసి, తన జీవితాన్ని దేశ రాజకీయాలకు అంకితం చేశారు. 30 సంవత్సరాలు పీసీసీ వర్కింగ్ కమిటీ సభ్యునిగా ఉన్నారు. పార్లమెంటులో హైదరాబాద్ లోని విషమ పరిస్థితులను గురించి చెన్నారెడ్డి చేసిన ప్రసంగాలు నెహ్రూ, రాజాజీ వంటి వారిని ఆకర్షించాయి. దీంతో చెన్నారెడ్డి కాంగ్రెస్ పార్టీ విప్ గా ఎన్నికయ్యారు. 1952లో, హైదరాబాద్ రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికై, బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. 1967 సాధారణ ఎన్నికల తరువాత, ఇందిరాగాంధీ కేంద్ర కేబినెట్‌లో చేరమని సూచించినప్పటికీ, ముఖ్యమంత్రిగా కొనసాగడానికే మొగ్గుచూపిన బ్రహ్మానందరెడ్డి తనకు బదులుగా చెన్నారెడ్డి పేరును ప్రతిపాదించారు. ముల్కీ ఉద్యమాన్ని నడిపేందుకు 'తెలంగాణ ప్రజా సమితి' (టీపీఎస్)ను స్థాపించిన ఏ.మదన్‌మోహన్, తన అధ్యక్ష స్థానాన్ని చెన్నారెడ్డికి అప్పగించారు. ఇది చెన్నారెడ్డి నేతృత్వ సామర్థ్యాలను, నాయకత్వ పటిమను ప్రజలు తెలుసుకోవడానికి, తరువాత జరిగిన 1971 లోక్‌సభ, 1978 అసెంబ్లీ, 1980 లోక్‌సభ, 1989 లోక్‌సభ అసెంబ్లీ ఎన్నికలలో 'భారీ విజయాలు' సాధించడానికి మార్గం సుగమం చేసింది. ఈ విజయాల వల్ల చెన్నారెడ్డి 'అద్భుతమైన నాయకత్వ నైపుణ్యం' ఉన్న వ్యక్తిగా నిరూపితమయ్యారు. ఎన్టీఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ, జైలు భరో కార్యక్రమం అద్భుతంగా ఆయన నిర్వహించడంతో రాష్ట్ర కాంగ్రెస్‌ను ఉత్తేజపరిచాయి. 1989 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ 294 సీట్లలో 181 సీట్లు గెలుచుకుంది. డాక్టర్ చెన్నారెడ్డి రెండవ సారి ముఖ్యమంత్రి అయ్యారు. దాక్టర్ మర్రి చెన్నారెడ్డి వంటి వ్యక్తులు రాజకీయాల్లోకి రావడం తెలంగాణ ప్రజల భాగ్యం. తెలంగాణ ఉద్యమానికి ఆయన దిశానిర్దేశర, నాయకత్వ నైపుణ్యం, ప్రజలతో సన్నిహితంగా మమేకం కావడం వంటి ప్రత్యేకతలు ఆయనను అసాధారణ నేతగా నిలిపాయి. రాజకీయ చతురతతోనూ, ప్రగతిశీల ఆలోచనలతోనూ, అత్యున్నత ప్రజాసేవా దృక్పథంతోనూ ఆయన తన సేవలు అందించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పాత్ర అపూర్వం, అపురూపం. దీనిపై రెండో మాట లేదు. వర్తమాన తెలంగాణ విజయగాథలో చెన్నారెడ్డి స్ఫూర్తి ప్రతిబింబిస్తున్నది. ఆయన విలువలు, ఆలోచనల నుంచి మనం ఎన్నో, ఎన్నెన్నో పాఠాలు నేర్చుకోవాలి. మర్రి చెన్నారెడ్డి లేకుండా తెలంగాణ ఉండేది కాదు. అందుకే ఆయన చిర స్మరణీయులు. తెలంగాణ రాజకీయ చరిత్రలో చెరగని సంతకం.

**(డిసెంబర్ 2` మర్రి చెన్నారెడ్డి వర్ధంతి)**

## బీజేపీ నుంచి షిండే, అజిత్ ల
# ఎగ్జిట్ ఎన్నడు?



మహారాష్ట్ర అసెంబ్లీలో మొత్తం స్థానాలు 288. కనీస మెజారిటీ 145. ప్రస్తుతం బీజేపీకి సొంతంగా 132 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. శివసేన (షిండే) పార్టీ తరఫున గెలిచన వారి సంఖ్య 57. ఎన్సీపీ (అజిత్) పార్టీ తరఫున 41 మంది గెలిచారు. ప్రస్తుతం బీజేపీ ఫార్ములా ప్రకారం.. సీఎం సీటు బీజేపీ నేతకు, షిండే, అజిత్ లకు డిప్యూటీ సీఎం పదవులు అని అంటున్నారు. మొన్నటి వరకూ షిండేకు డిప్యూటీగా ఉన్న దేవేంద్ర ఫడ్నవీస్ సీఎం అవటం దాదాపు ఖాయమైంది. గతంలో తను సీఎంగా వ్యవహరించినప్పటికీ ఫడ్నవీస్ అవసరార్థం ఆ తర్వాత షిండేకు డిప్యూటీగా చేశాడు కాబట్టి, ఇప్పుడు షిండే ఆయనకు డిప్యూటీగా చేయడంలో పెద్ద ఘోరం ఏమీ లేదనేది బీజేపీ థియరీ. ఇక రెండవ డిప్యూటీ సీఎం పాత్రను అజిత్ పవార్ మరోసారి పోషిస్తాడు. అజిత్‌కు ఈ సర్దుమాటు సరే.. కానీ షిండే లోనే అసంతృప్తి ఉంది. మోడీ, షాలు ఏది చెబితే అది అని అంటున్నారాయన. కానీ శివసేనను చీల్చుకొచ్చినప్పుడు తనను సీఎంగా చేశారు కాబట్టి, ఇప్పుడు కూడా తననే సీఎంగా చేయాలనే డిమాండ్ ఆయన వైపు నుంచి వినిపించింది. ఇలాంటి డిమాండ్ చేసినందుకే కదా.. ఉద్ధవ్ ఠాక్రేని బీజేపీ దెబ్బతీసిన విషయం షిండేకు తెలియనిది కాదు! రాజీ పడటం మినహా షిండేకు మరో మార్గం లేదు. ఆయన ఆ మాత్రం లౌక్యం తెలియనివాడూ కాదు. అయితే సీఎం హోదాలో ఉన్నప్పుడే షిండే పలు సార్లు అలిగాడు. తనను సీఎంగా కూర్చోబెట్టి మొత్తం బీజేపీ వాళ్లు ఆడుకుంటున్నారనే ఆక్రోశం ఆయనలో గతంలోనూ ధ్వనించింది. ఒక దశలో ఆయన అలిగి వెళ్లిపోయారనే ప్రచారమూ జరిగింది. సీఎంగా తను ఉండగా.. కేబినెట్ గురించి అయినా, మరో విషయంలో అయినా డిప్యూటీ సీఎం ఢిల్లీకి వెళ్లి చర్చించి రావడం గురించి షిండే నొచ్చుకున్నారు! అయితే అప్పుడు అలా నొచ్చుకున్నా పెద్ద మార్పేం కనిపించలేదు. గత్యంతరం లేక బీజేపీతోనే షిండే ఎన్నికలకు వెళ్లారు. మరి ఇప్పుడు ఆయన కొత్తగా చేయగలిగింది ఏమీ లేదనే చెప్పాలి. ఐతే, షిండే డిప్యూటీ సీఎం తీసుకోకపోవడమే మంచిదని. కావాలంటే కేంద్ర మంత్రి పదవి, లేదా ఈ కూటమి కన్వీనర్ వంటి పదవి తీసుకుంటే మంచిదని అనేది ఆయన సన్నిహితుల సలహా. అయితే ఏ హోదాలో ఉన్నా, షిండే కు పెద్దగా ప్రాధాన్యత ఉండదనేది మాత్రం నిజం. బీజేపీ తన అవసరార్థమే షిండేకు సీఎం సీటు ఇచ్చింది. అయినా ఇప్పుడు ప్రతీకారం అయితే గట్టిగానే ఉండొచ్చు. బీజేపీ కోరిక మేరకే షిండే శివసేనను చీల్చు కొచ్చారు. బీజేపీతోనే కలిసి సాగుతున్నారు. అయినా షిండేకు చుక్కలు కనిపించడం ఖాయం. పైగా ఇలాంటివి బీజేపీకీ అలవాటైనవే. కాబట్టి తన వద్ద 57 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని షిండే మురిసిపోవాల్సిందేమీ లేదు! వారిలోంచి మరో షిండేను పుట్టించాల్సిన అవసరం కూడా ఇప్పుడు బీజేపీ లేదు. గంప గుత్తగా శివసేనను బీజేపీ లో విలీనం చేసేసుకున్నా అరిచి గగ్గోలు పెట్టే నాథుడు లేడు! బీజేపీ అనుకుంటే.. ఈ విలీనం రోజుల వ్యవధిలో పూర్తవుతుంది. షిండే ఒక్కడూ అప్పుడు గగ్గోలు పెట్టినా పట్టించుకునే వారు ఉండరు. అప్పుడు ఉద్ధవ్ కు నువ్వు నామాలు పెడితే, ఇప్పుడు నీకు బీజేపీ నామాలు పెట్టిందనే మాటే సర్వత్రా వినిపిస్తుంది. ఇక అజిత్ పవార్ సంగతి సరే సరి. ఆయనకు పెద్దగా ఆశలు లేవు. కేసులు, ఇబ్బందులు లేకపోతే చాలు. మంత్రి పదవి, డిప్యూటీ సీఎం.. హోదాల గురించి పట్టించుకునే పరిస్థితి ఉండదు గతంలో తాము తీవ్ర అవినీతి పరుడుగా చెప్పిన అజిత్ కు బీజేపీ ఎప్పుడో మంచి వాడనే సర్టిఫికేట్ ఇచ్చింది. కాబట్టి.. బీజేపీ ప్రాపకంలో అజిత్ బ్యాలెన్స్ రాజకీయ జీవితం కొనసాగవచ్చు! అది ఆయన అదృష్టం. కానీ, అజిత్ ను బీజేపీ వదిలించుకోవాలనే డిమాండ్ కమలం పార్టీలోని ఒక వర్గం నుంచి వినిపిస్తూ ఉంది. అవసరానికి తీసుకున్నారు సరే, ఇప్పుడు అతడి అవసరం లేదని, ఇక శంకరగిరి మాన్యాలు పట్టించాలని ఈ వర్గం వాదిస్తూ ఉంది. కాబట్టి.. అజిత్ వీలైనంతా సాగిలా పడటమే మిగలవచ్చు! ఏదేమైనా, మహారాష్ట్ర రాజకీయాల్లో షిండే, అజిత్ పేర్లు ఇక వీలైనంత తక్కువగా, వీలైనంత చిన్నగా వినిపిస్తాయి. వచ్చే ఎన్నికల నాటికి వీరిని రాజకీయ చిత్రం నుంచి వీరి ప్రాధాన్యత తగ్గుతుంది. అసలు వీరొకరు ఉన్నారనే విషయాన్ని ప్రజలు, పరిశీలకులు కూడా పట్టించుకోని పరిస్థితి రావచ్చు.

# కాలం చెల్లిన వాహనాలతో కాలుష్య సమస్యలు



***ఫిట్ నెస్ లేక పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు..***
****రవాణా శాఖ "స్క్రాప్ పాలసీ"తక్షణమే కఠిన తరం చేయాలి..***
***ఫిట్ నెస్ లేని, కాలం చెల్లినవాహనాలు రోడ్లపై తిరగనివ్వరాదు..***
***పర్యావరణానికి,మానవాళి హితం కోసం సమిష్టి బాధ్యత..***

మానవులు మెరుగైన పర్యావరణ పరిస్థితుల్లోనే శారీరకంగా,మానసికంగా,ఆరోగ్యంగా ఉంటేనే దేశాభివృద్ధికితోడ్పడుతారు. ఆధునిక నాగరికత,టెక్నాలజీ సమాజ,పర్యావరణ హితాన్ని కోరుకోవాలి. వ్యక్తిగత సౌలభ్యం,సౌకర్యం కోసమో ఉమ్మడి బాధ్యతలు విస్మరిస్తున్న తీరును చూస్తున్నాం. ★కాలం చెల్లిన వాహనాలు తో వాయు కాలుష్యం, ఫిట్నెస్ లేక జరుగుతున్న ప్రమాదాల ప్రభావాల్ని విశ్లేషిద్దాం.. మన ఆర్థిక స్తోమతను బట్టి నూతన వాహనాలను ప్రయాణ సౌలభ్యం కోసమో,సమయం ఆదా కోసమో సౌకర్యవంతమైన ప్రయాణం కోసమో బైకులు,కార్లు, ఆటోలు,ఫోర్ వీల్స్, సిక్స్ వీల్స్ తదితర వాహనాలను రవాణా కోసం కొనుగోలు చేస్తుంటాము. ఇలా మనం కొత్త వాహనం కొన్నప్పుడు రవాణా శాఖ 15 సంవత్సరాలకే అనుమతిస్తూ రిజిస్ట్రేషన్ చేస్తుంది. తరువాత కూడా తిరగాలంటే రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేసుకోవాలి. ఫిట్ గానే ఉందా! లేదా? నిర్ధారించి రవాణా శాఖ అనుమతిస్తుంది.15 ఏళ్లు దాటిన వాహనాలకు ఫిట్నెస్ తగ్గి ప్రమాదాలకు ఆస్కారం అధికంగా ఉంటుంది. వీటి నుండి పొగ అధికంగా వస్తూ పర్యావరణం పై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ నేపథ్యంలో జీవితకాలం దాటిన బండ్ల(వాహనాల)కు ఫిట్నెస్ పరీక్షలతో పాటు గ్రీన్ టాక్స్ ను రవాణా శాఖ విధిస్తుంది. పేరుకు నిబంధనలు ఉన్నా ఇలాంటి వాహనాలను తనిఖీలు చేయడం లేదు,రోడ్లపై ఏదేచ్ఛగా తిరుగుతున్నాయి. ఫిట్నెస్ సమస్య, కాలుష్యం అధికంగా వెదజల్లే కాలం చెల్లిన వాహనాలు హైదరాబాద్,రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలతో కూడిన (జి హెచ్ ఎం సి)పరిధిలో 23,86,641 అంటే 57శాతానికిపైగా ఉన్నాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ పరిస్థితుల నుంచి బయటపడడానికి ఈమధ్య రవాణా శాఖ "స్క్రాప్ పాలసీ"ని తీసుకువచ్చింది. కాలం చెల్లిన వాహనాన్ని ఇస్తే కొత్త బండి జీవిత పన్ను, త్రైమాసిక పన్నుపై నిర్ణీత శాతం మినహాయింపు ఇస్తామని పేర్కొంది. అయితే ఈ తుక్కు విధానం స్వచ్ఛందమేనట. ఇలాంటి వాహనాలతో తలెత్తే సమస్యను వీలైనంత తగ్గించేందుకు మరో కీలక నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తుందని తెలుస్తోంది.15 ఏళ్లు దాటిన వాహనాల్ని రోడ్లపై తిరగనీయకుండా ప్రత్యేక విధానం తీసుకొస్తామని సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాదులో జరిగిన (ఏ ఎం వి ఐ)ల నియామక పత్రాల పంపిణీ కార్యక్రమాలు చెప్పారు.కాలం చెల్లిన వాహనాల విషయంలో ఢిల్లీ ఇతర రాష్ట్రాల్లో ఎలాంటి విధానం ఉందో.. సాధకబాధకాలు ఏంటో అన్న విషయంపై దృష్టి పెట్టనున్నట్లు రవాణా శాఖలో కీలక అధికారులు అంటున్నారు. గ్రీన్స్ టాక్స్ ను పెంచడంతో సహా పలు ఇతర ప్రతిపాదనలపై చర్చిస్తున్నట్లు సమాచారం.తెలంగాణ రాష్ట్రంలో కాలం చెల్లిన వాహనాల సంఖ్య భారీగా పెరిగిపోతుంది. అన్ని రకాలవి కలిపి అక్టోబర్ ఆఖరి నాటికి ఏకంగా 41.86లక్షల వాహనాల జీవితకాలం ముగిసింది. ఇందులో ద్విచక్ర వాహనాలే ఏకంగా 31.36లక్షలు(75.38% )ఉన్నాయి.ఆ తర్వాత అన్ని రకాల కార్లు కలిపి 5,53,777 ఉన్నాయి .రాష్ట్రంలో రహదారి ప్రమాదాల్లో నిత్యం 20 మంది చనిపోతున్నారు.ఈ ప్రమాదాల్లో ఫిట్ నెస్ లేని వాహనాల ప్రభావం కూడా ఉంది. ఈ నేపథ్యంలో 15 ఏళ్లు దాటిన వాహనాల విషయంలో ప్రభావంతంగా ఉండేలా తాజాగా నూతన విధానం తీసుకుని రావడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ పరిణామం అభినందనీయమే అయినప్పటికీ రవాణా వాహనాలు సాధారణంగా ఎనిమిదేళ్ల వరకే ఫిట్ గా ఉంటాయి.

### రాష్ట్రంలో ఏకంగా 4.15 లక్షల రవాణా వాహనాలు

15 ఏళ్లు దాటినా రోడ్ల పైన తిరుగుతున్నాయి.★రవాణా వాహనాలు 15 ఏళ్లు దాటినవి★.. ఆటో రిక్షాలు: 1,14,933./కాంట్రాక్టు క్యారేజీలు: 4,375./బడి,కళాశాల బస్సులు: 5,824./ గూడ్స్ క్యారేజీలు:1,81,387./మ్యాక్స్ క్యాబులు: 4,609./మోటార్ క్యాబ్లు: 24,111./ ప్రైవేట్ సర్వీస్ వాహనాలు: 1,542./ఇతర వాహనాలు: 4,683./స్టేజి క్యారేజీలు: 6,869./ ట్రాక్టర్లు, ట్రైలర్లు:66,787./ ★★జీవితకాలం దాటినవి రవాణా వాహనాలు :4,15,131./ వ్యక్తిగత వాహనాలు: 37,71,606./★★ ★★ ఇక 15 ఏళ్లు దాటిన వ్యక్తిగత వాహనాలు★★.. ఆటో రిక్షాలు:1,026./ కార్లు: 5,25,057./మోటార్ సైకిల్: 31,36,599./ ఇతర వాహనాలు: 24.904./ ట్రాక్టర్లు,ట్రాలర్లు: 84,020. ఇలా జీవితకాలం దాటిన మరియు 15 ఏళ్ల దాటిన వాహనాలపై కాలయాపన చేయకుండా కాలం చెల్లిన వాహనాలు రోడ్లపై తిరగకుండా గ్రీన్ టాక్స్ పెంపుతో సహా కాలం చెల్లిన వాహనాల "స్క్రాప్ పాలసీ" ప్రతిపాదనలు కఠిన తరం చేయాల్సిన అవసరం ఉంది.

మనిషి వస్తు వినిమయ ప్రపంచంలో జీవిస్తున్నప్పటి,వాటి జీవితకాల పరిమితి మేరకే వాడుకోవాలి.అంతకంటే ఎక్కువ కాలం వాడుకుంటే సభ్య సమాజానికి, పర్యావరణానికి పూడ్చలేని నష్టం చేసినన వారు అవుతారు. నిజ జీవితంలో బాధ్యతగా ఉండటం ప్రధాన కర్తవ్యంగా భావించాలి,కానీ చాలామంది ఇతరుల బాధ్యతలను గుర్తు చేస్తారు. కానీ ఎవరి బాధ్యతలను వారు తూ.చ తప్పకుండా అమలు చేయాలనే సోయి చాలా అవసరం.ఈ నిర్ణయం వల్ల పర్యావరణంలో కాలుష్యాన్ని తగ్గించడం.అలాగే ప్రతి నిత్యం జరిగే ఫిట్నెస్ లేని వాహనాల ప్రమాదాలకు అడ్డుకట్ట వేయబడుతుంది. ఈ మానవ నిర్లక్ష్యానికి తోడు ప్రభుత్వాల ఉదాశీనత వీడి వెంటనే పాలకులు,పాలితులు కట్టుదిట్టమైన కార్యాచరణతో కాలం చెల్లిన వాహనాలు రోడ్లపైన తిరుగకుండా ఉంటేనే సమాజ, పర్యావరణ హితాన్ని కోరుకున్న వారు అవుతారు.



**మేకిరి దామోదర్,**
**సామాజిక విశ్లేషకులు, వరంగల్, ఫోన్: 9573666650**

# రేవంత్ రెడ్డి ఏడాది పాలన!



తెలంగాణ రెండవ ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ఏడాది పదవీకాలాన్ని పూర్తిచేసుకుంటున్నారు. అనేక ప్రచారాలు, ఒత్తిళ్ల మధ్య కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక ఏడాది పాటు ముఖ్యమంత్రిగా బాధ్యతలను పూర్తిచేయడమనేది పెద్ద విషయమే. అయితే ఈ ఏడాదిలో ఆయన ఏం సాధించారో చూడటం కూడా అవసరమే.

వై ఎస్ రాజశేఖర్ రెడ్డి లా రేవంత్ రెడ్డి జీన్స్ లో కాంగ్రెస్ రక్తమున్న నాయకుడు కూడా కాదు. భారతీయ జనతా పార్టీ మూలాలతో, తెలుగుదేశం పార్టీ శిక్షణలో రాటుదేలి ఎదిగిన నాయకుడు! అలాంటి రేవంత్ రెడ్డి కొన్ని తరాలుగా కాంగ్రెసు పార్టీనే నమ్ముకుని ఉన్న నాయకులందరినీ బైపాస్ చేసి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్ఠించగలిగారంటే.. అది కేవలం ఆయన కష్టార్జితం. శ్రమ ఫలం.

రేవంత్ రెడ్డి దూకుడు, కష్టనష్టాలకు వెరవని తత్వం ఇవన్నీ కలిపి ఆయనను రేసులో ముందంజలో ఉంచి ముఖ్యమంత్రి అయ్యేలా చేశాయి. సీఎం పదవికి తాను ఎంపిక కావడానికి దారి తీసిన కారణాలు, పార్టీ అధిష్ఠానాన్ని ఇంప్రెస్ చేసిన అర్హతలు ఏవైనా కావొచ్చు గాక.. ఎన్నయినా ఉండవచ్చు గాక.. పదవిలో కలకాలం కొనసాగడానికి అవి చాలవు అనే సంగతి రేవంత్ కు చాలా బాగా తెలుసు. అందుకే సీఎం అయ్యేదాకా ఒక తీరు .. అయిన తర్వాత మరో తీరు అన్నట్టుగా ఆయన తన పనితీరును నిర్దేశిరచుకున్నారు. 'ఆరు గ్యారంటీలు' అనే జనాకర్షక హామీలతో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకువచ్చిన రేవంత్ రెడ్డి.. పగ్గాలు చేపట్టిన వెంటనే రెండిరటిని నెరవేర్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించారు. ఆరోగ్య శ్రీ బీమా లిమిట్ ను పది లక్షల రూపాయలకు పెంచారు. సర్వత్రా జనామోదం పొందిన నిర్ణయాలు అవి.

ముఖ్యమంత్రి పదవిలోకి వచ్చిన తర్వాత తీసుకుంటున్న నిర్ణయాలు, అనుసరిస్తున్న విధానాలు, దూకుడు విషయంలో సహచరులు నోరెత్తలేక మౌనంగా ఉండి పోయే పరిస్థితిని సృష్టించాలని రేవంత్ రెడ్డి ముందుగానే ఒక స్థిరాభిప్రాయానికి వచ్చినట్లుగా కనిపిస్తోంది. ఆయన పనితీరు దానికి తగ్గట్టుగానే ఉంది.దానికి తగ్గట్లుగానే ఆయన పని చేసుకుంటూ పోతున్నారు. పార్టీలో సీనియర్ సహచరులలో అసంతృప్తి రాకుండా తనకు చేతనైన చర్యలు తీసుకుంటున్నారు. డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను ఎన్నికల ఫలితాల సమయంలోనే డిప్యూటీ ముఖ్యమంత్రిగా కూర్చుండబెట్టారు. అప్పటి వరకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నివాసం గా ఉన్న భవంతిని, తన జమానాలో డిప్యూటీ అయిన భట్టికి కేటాయించారు. అంతేకాదు, అన్ని ప్రభుత్వ కార్యక్రమాలలో ముఖ్యమంత్రితో సమానంగా భట్టివిక్రమార్కకు ప్రాధాన్యం ఇస్తూ వచ్చారు. చివరికి ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేసే ఫోటోల విషయంలో కూడా ముఖ్యమంత్రితో సమానంగా భక్తి విక్రమార్క ఫోటోలు కూడా పెట్టిస్తూ ఆయనను సంతృప్తి పరిచారు.

పరిపాలన పరంగా తన ముద్ర చూపించుకోవడం లక్ష్యంగా, తాను మాత్రమే చేయగలిగిన శైలి పనులు ఇవి అనిపించేంత దూకుడుగా ఆయన నిర్ణయాలు తీసుకోవడం ప్రారంభించారు. తెలంగాణ చరిత్రలోనే హైడ్రా కూల్చివేతలు ప్రత్యేక అధ్యాయం! నీటి వనరులను, సరస్సులు, కాలువలను కాపాడడానికి చాలా మొండి ధైర్యంతో హైడ్రా ఆలోచనకు రేవంత్ రూపకల్పన చేశారని చెప్పాలి. అన్ని రకాలుగానూ.. ఇంతటి వైభవోపేతమైన భాగ్యనగరం.. వర్షాకాలంలో దుర్భర జీవితానికి ఆలవాలం అవుతున్నదంటే.. నీటివనరులు శాశ్వత దురాక్రమణలకు గురై ఉండడమే అనే కఠోరసత్యాన్ని సీరియస్ గా పట్టించుకున్న ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. నీటి వనరుల ఆక్రమణల విషయంలో ఎంతటి వారి ఆస్తులైనా సరే, ఎంత విలువైన నిర్మాణాలు అయినా సరే.. వెనక్కు తగ్గేది లేదని.. సమూలంగా నేలమట్టం చేసేయడమే అని ఆయన పలు సందర్భాల్లో నిరూపించుకుని ముందుకు సాగారు. అలాగని, రేవంత్ రెడ్డి పరిపాలనలో లోపాలు లేవని చెప్పలేం. సకాలంలో రైతుబంధు నిధులు ఇవ్వకపోగా రుణమాఫీ చేస్తానని ప్రకటించిన హామీ ఇవాల్టి దాకా పూర్తి స్థాయిలో అమలు కాలేదు. హైడ్రా కూల్చివేతల విషయంలో చిన్న చిన్న అవాంతరాలు ఎదురవుతూనే ఉన్నాయి. మూసీ నది ప్రక్షాళన విషయంలో పేదల ఇళ్లు కూల్చి వేయడం అనేది పెద్ద రాద్ధాంతంగా మారిపోయింది.

మూసీ నదిని ప్రక్షాళన చేయడం ఆ ప్రాంతం మొత్తానికి పూర్వవైభవం తీసుకురావడం అనేది అతి పెద్ద బృహత్కార్యం. ఇలాంటి కార్యాన్ని తలపెట్టినప్పుడు అవాంతరాలు రావడం సహజం. రాజకీయ అభ్యంతరాలను పట్టించుకోకుండా ప్రజలకు మంచి చేస్తున్నానా లేదా, అలాగే తన నిర్ణయం వలన ఎన్ని పేద కుటుంబాలు పూర్తిగా ఛిద్రమవుతాయి అందుకు తన ప్రభుత్వం చూపగలిగిన పరిష్కారం ఏమిటి? ఇలాంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. పేదలకు ఎలాంటి అన్యాయం జరగకుండా వారి ఉపాధులు ఏమాత్రం దెబ్బ తినకుండా వారు అదనపు ఇబ్బందులు పడకుండా తన ఆత్మ సాక్షికి తెలిసేలాగా పరిష్కారాలను చూపగలి గారా లేదా అనేది ముఖ్యం. ఆ విషయంలో రేవంత్ రెడ్డి ఇంకా పూర్తిగా దృష్టి సారించినట్లుగా అనిపించడం లేదు

మరోవైపు, సీఎం మార్పు బూచీనా చూపిస్తే రేవంత్ రెడ్డి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడానికి, ఆయనలో ఒకరకమైన భయాన్ని రేకెత్తించడానికి ప్రతిపక్షాలు తమ శక్తివంచన లేకుండా పనిచేస్తూనే ఉన్నాయి. కేటీఆర్, కిషన్ రెడ్డి వంటి విపక్ష నాయకులు ఇప్పటికి కొన్ని వందల సార్లు.. రేవంత్ రెడ్డి పదవి త్వరలోనే పోతుందని చెబుతూ వచ్చారు. కానీ వారి అలాంటి మైండ్ గేమ్ కు రేవంత్ ఏ మాత్రం లొంగలేదు. మరింత దూకుడుగా, మరింత ఆత్మవిశ్వాసంతో, మరింత ఘనంగా అడుగులు వేస్తున్నారు. అవినీతి మరకలు తనకు అంటకుండా చూసుకుంటున్నారు. ఎక్కడ నెగ్గాలో కాదు.. ఎక్కడ తగ్గాలో తెలియడం గొప్ప అనే సిద్ధాంతాన్ని ఆయన కూడా పాటిస్తున్నారు. ప్రజాందోళనల్ని ఆయన గౌరవిస్తున్నారు. ఒక రాజకీయ నాయకుడికి ఇది చాలా ముఖ్యమైన లక్షణంగా ఉండాలి. చాలా మంది ప్రజాందోళనల్ని గుర్తించకుండా, గౌరవించకుండా.. తమ భవిష్యత్తును తామే నాశనం చేసుకుంటూ ఉంటారు. రేవంత్ రెడ్డి అలాంటి తప్పులు అంతగా చేయడం లేదు.

ఒక పార్టీ అధికారంలోకి వస్తే.. తొలి ఏడాదిలోనే మేనిఫెస్టో మొత్తం పూర్తిచేసేస్తుందని, చేసేయాలని ఎవ్వరూ ఆశించరు. కానీ హామీల గురించి ప్రతిపక్షాలు ప్రతినిత్యం గోలచేస్తూనే ఉన్నాయి. రేవంత్ అన్ని హామీలకు డెడ్ లైన్ల సహా ఒక కార్యచరణ ప్రణాళిక ప్రకటిస్తే.. ప్రతిపక్షాల నోర్లకు తాళాలు పడతాయి. ఆయన ఇలాంటి జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది.

# రాయలసీమలో రెండో రాజధాని పెట్టాలి

**- ఏకపక్ష నిర్ణయాలతో ప్రాంతీయ విభేదాలకు అవకాశం**
**- హైకోర్టు బెంచ్‌ను కర్నూలులో ఏర్పాటు చేస్తామనడం సరికాదు**
**- మాజీ మంత్రి సాకే శైలజానాథ్ కీలక వ్యాఖ్యలు**




**అమరావతి:** కర్నూలులో ఏర్పాటు కావాల్సిన హైకోర్టును అమరావతికి తీసుకెళ్లి, హైకోర్టు బెంచ్ ను కర్నూలులో ఏర్పాటు చేస్తామని చెప్పడం సరికాదని మాజీ మంత్రి సాకే శైలజానాథ్ అన్నారు. హైకోర్టును కర్నూలులో ఏర్పాటు చేస్తామని గత వైసీపీ ప్రభుత్వం ప్రతిపాదించిందని గుర్తు చేశారు. అమరావతికి హైకోర్టును తరలించడం సరికాదని అన్నారు. కర్నూలులో బెంచ్ ను ఏర్పాటు చేయడం రాయలసీమకు అన్యాయం చేయడమేనని చెప్పారు. కడప కేంద్రంగా ఉన్న ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని అమరావతికి తరలించారని... కడపలో ఉంటే ఇబ్బంది ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాజధానిని, హైకోర్టును అమరావతిలో ఏర్పాటు చేస్తున్నందువల్ల... రాయలసీమ ప్రాంతంలో రెండో రాజధానిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఏకపక్ష నిర్ణయాలతో ప్రాంతీయ విభేదాలు తలెత్తి... మళ్లీ వేర్పాటువాదం బలపడే ప్రమాదం ఉందని అన్నారు.

# పవన్ తీరు చూస్తుంటే గబ్బర్ సింగ్-3 గుర్తుకు వస్తోంది

**- పవన్ కల్యాణ్ పై బొత్స సత్యనారాయణ విమర్శలు**
**- కూటమి ప్రభుత్వంపైనా బొత్స విమర్శలు**
**- ఆరు నెలల్లో రూ. 70 వేల కోట్ల అప్పులు**
**- చేసిన అప్పులు ఎక్కడకు పోయాయి?**
**- ఇప్పటి వరకు ఎన్నికల హామీలను అమలు చేయలేదు**



**అమరావతి :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిలపై వైసీపీ ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ విమర్శలు గుప్పించారు. కాకినాడ పోర్ట్ నుంచి బియ్యం స్మగ్లింగ్ అవుతోందని పవన్ అంటున్నారని... స్మగ్లింగ్ చేస్తున్న వాళ్లపై చర్యలు తీసుకోవద్దని ఎవరన్నారని ప్రశ్నించారు. పవన్ తీరు చూస్తుంటే గబ్బర్ సింగ్-3 గుర్తుకు వస్తోందని అన్నారు. మంత్రి ప్రమేయం లేకుండానే ఇలాంటి కార్యక్రమాలు జరుగుతాయా? అని ప్రశ్నించారు. పవన్ చిత్తశుద్ధిని తాను శంకించడం లేదని చెప్పారు. 2004లో మంత్రి అయినప్పుడు తనకు ఎన్నో అధికారాలు ఉంటాయని భ్రమ పడ్డానని తెలిపారు. మంత్రి పదవి వచ్చినప్పుడు తొలుత 'హూ' అంటామని... ఆ తర్వాత 'ఆ' అంటామని చెప్పారు. కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయిందని... ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు అమలు చేయలేదని ఆయన విమర్శించారు. ఎన్నికల హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చెప్పారు. ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం మోపారని... యూనిట్ కు రూ. 1.20 పెంచారని బొత్స అన్నారు. విద్యుత్ ఛార్జీలను పెంచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలపై అప్పుల భారాన్ని పెంచుతున్నారంటూ వైసీపీ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేశారని... కూటమి ప్రభుత్వం గత 6 నెలల్లో చేసిన రూ. 70 వేల కోట్ల అప్పులు ఎక్కడికి పోయాయని అడిగారు. మీ సోకులకు వాడుకుంటున్నారా? అని ప్రశ్నించారు. పెన్షన్లు తప్ప ఒక పథకాన్ని కూడా కూటమి ప్రభుత్వం ఇవ్వడం లేదని మండిపడ్డారు. ప్రజల్లో కొనుగోలు శక్తి పడిపోయిందని బొత్స అన్నారు. గతంలో పథకాలు అందడం వల్ల మార్కెట్ మంచిగా ఉండేదని చెప్పారు. ఇప్పుడు వ్యాపారాలేమీ జరగడం లేదని అన్నారు. వాటాల కోసం ఎమ్మెల్యేలు తన్నుకుంటున్నారని... ఆ గొడవలకు చంద్రబాబు పంచాయితీ చేయడం ఏమిటని ఎద్దేవా చేశారు. బెల్ట్ షాపులకు కూడా వేలం వేస్తున్నారని... తమ సమీప గ్రామంలో బెల్టు షాపుకు రూ. 50 లక్షలకు వేలం వేశారని చెప్పారు. షర్మిల ఒక రాజకీయ పార్టీ నాయకురాలిగా మాట్లాడటం లేదని బొత్స అన్నారు. ఆమెను మీరు గుర్తిస్తున్నారేమో కానీ, తాము మాత్రం గుర్తించడం లేదని చెప్పారు. పీసీసీ చీఫ్ గా పలు అంశాలపై మాట్లాడాలని, వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ మాట్లాడకూడదని అన్నారు. గతంలో తాను కూడా పీసీసీ అధ్యక్షుడిగా పని చేశానని గుర్తు చేసుకున్నారు.

# సజ్జల భార్గవరెడ్డికి సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట

**రెండు వారాల వరకు భార్గవరెడ్డిని అరెస్ట్ చేయవద్దని ఆదేశం**



**అమరావతి:** వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు, వైసీపీ సోషల్ మీడియా ఇన్చార్జి సజ్జల భార్గవరెడ్డికి సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట లభించింది. టీడీపీ, వైసీపీ నేతలపై అసభ్యకర పోస్టులను పెట్టిన కేసుల్లో తనపై నమోదైన ఎఫ్ఐఆర్ లను కొట్టివేయాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆయన ఆశ్రయించారు. అయితే ఈ పిటిషన్ ను విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. హైకోర్టులో పిటిషన్లు వేసుకోవాలని సూచించింది. ఏపీ హైకోర్టును ఆశ్రయించేందుకు ఆయనకు రెండు వారాల సమయం ఇచ్చింది. అప్పటి వరకు భార్గవరెడ్డిని అరెస్ట్ చేయవద్దని పోలీసులను ఆదేశించింది. భార్గవరెడ్డి తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్, ఏపీ ప్రభుత్వం తరపున మరో సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. పాత విషయాలకు కొత్త చట్టాల ప్రకారం కేసులు పెడుతున్నారని సిబాల్ అన్నారు. చట్టాలు ఎప్పటివనేది ముఖ్యం కాదని... మహిళలపై చేసిన అసభ్యకర వ్యాఖ్యలను చూడాలని లూథ్రా చెప్పారు. దర్యాప్తుకు కూడా భార్గవరెడ్డి సహకరించడం లేదని... సుప్రీంకోర్టు ముందు కూడా అనేక విషయాలను గోప్యంగా ఉంచారని తెలిపారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు స్పందిస్తూ... అసభ్య వ్యాఖ్యలు చేసే ఎవరైనా చట్టపరమైన పరిణామాలను ఎదుర్కోవాల్సిందేనని వ్యాఖ్యానించింది.

# ఏ అంశంపైనైనా ప్రజలు చెప్పిందే ఫైనల్

- **ప్రజల నుంచి నిరంతర ఫీడ్ బ్యాక్ తీసుకోవాలి**
- **ఫీడ్ బ్యాక్ ఆధారంగానే సేవలలో మార్పులు**
- **మెరుగైన సేవల కోసం నేరుగా అభిప్రాయ సేకరణ**
- **ఐవిఆర్ఎస్ విధానాన్ని విస్తృతంగా ఉపయోగించాలి**
- **నాణ్యమైన సేవలకై ప్రజలు ఖచ్చితమైన అభిప్రాయం చెప్పాలి**
- **ప్రజలను కోరిన ఏపీ సీఎం చంద్రబాబు**
- **ప్రజాభిప్రాయ సేకరణతో ముందుకు వెళ్లాలని నిర్ణయం**



**అమరావతి:** చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సరికొత్త నిర్ణయాన్ని తీసుకుంది. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, పౌర సేవలపై ప్రజల నుంచి నిరంతర ఫీడ్ బ్యాక్ తీసుకోవాలన్నది ఆ నిర్ణయం. ఆ ఫీడ్ బ్యాక్ ఆధారంగానే సేవలలో మార్పులు, కొనసాగించాలని ముఖ్యమంత్రి తాజా ఆదేశాలిచ్చారు.. మెరుగైన సేవల కోసం నేరుగా లబ్ధిదారుల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టాలని సూచించారు. అందుకు ఐవిఆర్ఎస్ విధానాన్ని విస్తృతంగా ఉపయోగించాలని సూచించారట. ఏ అంశంపైనైనా ప్రజలు చెప్పిందే ఫైనల్ కావాలని, నాణ్యమైన సేవల కోసం ఖచ్చితమైన అభిప్రాయం చెప్పాలని కూడా ప్రజలను కోరుతున్నారు ఏపీ సీఎం చంద్రబాబు.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలు, చేపట్టే కార్యక్రమాలు, తీసుకునే నిర్ణయాలపై ప్రజాభిప్రాయ సేకరణ ప్రకారం ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రజలకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించేందుకు వారి అభిప్రాయాల మేరకు నడుచుకోవాలనుకుంటోంది. దీనిలో భాగంగా ఇకపై ప్రభుత్వం అమలు చేసే పథకాలపై ఫోన్లు చేయడం ద్వారా ఆయా కార్యక్రమాల అమలు తీరును తెలుసుకోనుంది. లబ్ధిదారులకే నేరుగా కంప్యూటర్ బేస్డ్ ఫోన్ కాల్స్ ద్వారా ఆ పథకం వల్ల ప్రయోజనం, దాని అమలు, సేవల్లో నాణ్యత వంటి అంశాలపై ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోనుంది. లబ్ధిదారుల నుంచి ఆయా పథకాల అమలుపై వారి అభిప్రాయం కోరుతూ ఐవీఆర్ఎస్ కాల్స్ వెళతాయి. వాటిపై ప్రజలు ఇచ్చే రేటింగ్ ఆధారంగా ప్రభుత్వం మార్పులు చేర్పులు చేసుకుని పని చేయనుంది. ఇంటింటికీ పింఛన్లు, దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ వంటి పథకాల లబ్ధిదారుల నుంచి ఈ ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారు. పింఛను సక్రమంగా ఇంటి వద్దనే అందుతుందా లేదా..? దీపం పథకం ఉచిత గ్యాస్ సిలిండర్ పొందడంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా..? వంటి ప్రశ్నల ద్వారా లబ్ధిదారుల నుంచి ఇకపై నిరంతరం అభిప్రాయాలు తీసుకోనున్నారు. పథకాలతో పాటు ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన పాలసీల అమలుపైనా ప్రజాభిప్రాయం తెలుసుకోనుందట చంద్రబాబు ప్రభుత్వం. ఉచిత ఇసుక విధానం అమలు, మద్యం కొత్త పాలసీ, అమ్మకాలపైనా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించనున్నారు. పథకాలు, కార్యక్రమాలతో పాటు రానున్న రోజుల్లో రెవెన్యూ, మునిసిపల్, విద్యుత్ వంటి పలు కీలక శాఖల్లో ప్రజలు పొందుతున్న పౌరసేవలపై కూడా %×ఎ=ూ% ద్వారా ప్రజల నుంచి సమాచారం సేకరించనున్నారు. నేరుగా ప్రజల నుంచి వచ్చే ఈ సమాచారంలో ప్రజలు ఎక్కడైనా అసంతృప్తి వ్యక్తం చేస్తే..వాటికి గల కారణాలు విశ్లేషించి సేవలను మరింత మెరుగుపరచనున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగుల్లో కూడా బాధ్యత పెంచి మంచి సేవలు ప్రజలకు అందేలా చేయాలని ప్రభుత్వం భావిస్తోందట.. ప్రజలు చెప్పిందే ఫైనల్ అనే విషయం ప్రాతిపదికన ప్రభుత్వం పనిచేయాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారట.. అదే సమయంలో ఇలా ప్రభుత్వం నుంచి వచ్చే ఫోన్ కాల్స్ కు ప్రజలు ఒపిగ్గా తమ అభిప్రాయాలు చెప్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరుతున్నారు. ఈ ఫోన్ కాల్స్ కు ప్రజలు వెచ్చించే ఒకటి రెండు నిముషాల సమయంతో ప్రభుత్వ నుంచి ఉత్తమ సేవలు పొందే అవకాశం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దీనికి ప్రజలు తమ వంతుగా సహకరించాలని.. మంచి పాలనకు, నాణ్యమైన ప్రభుత్వ సేవలు అందించే కార్యక్రమంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ఐవిఆర్ఎస్ విధానం ద్వారా వచ్చే ఖచ్చితమైన అభిప్రాయాల ద్వారా గతంలో మంచి ఫలితాలు సాధించిన సందర్భాలు ఉన్నాయి. సార్వత్రిక ఎన్నికల సమయంలో పార్టీ అభ్యర్థుల ఖరారు విషయంలో చంద్రబాబు ఇదే విధానాన్ని పాటించారు. అలాగే విజయవాడ వరదల సమయంలో ప్రజలకు ప్రభుత్వం నుంచి అందే సాయంపైనా కాల్స్ ద్వారా సమాచారం తీసుకున్నారు. ఇప్పుడు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల్లో దీన్ని విరివిగా వాడేందుకు ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారనీ సీఎంఓ తెలిపింది.

# పీడీఎస్ బియ్యం తరలింపు వెనుక పెద్ద మాఫియా

**ఇదో జాతీయస్థాయి కుంభకోణం - నిజాలు నిగ్గు తేల్చాలని వైఎస్ షర్మిల డిమాండ్**



**అమరావతి:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొన్నిరోజుల కింద కాకినాడ పోర్టులో తనిఖీలు చేపట్టిన నేపథ్యంలో, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో స్పందించారు. రాష్ట్రంలో పీడీఎస్ బియ్యం విదేశాలకు తరలించడం వెనుక పెద్ద మాఫియా ఉందని, ఇదో జాతీయస్థాయి కుంభకోణం అని పేర్కొన్నారు. అక్రమ బియ్యాన్ని పట్టుకునేందుకు బోట్లు వేసుకుని సముద్రంలో హడావిడి చేయడం కాదు... నిజాలు వెలికి తీయాలి... ఈ మేరకు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని షర్మిల స్పష్టం చేశారు. "పేదల పొట్టకొట్టి రూ.48 వేల కోట్ల ప్రజల డబ్బును పందికొక్కుల్లా తినేశారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా వెనుక ప్రజా ప్రతినిధుల హస్తం ఉంది. క్షేత్రస్థాయి నుంచి ఉన్నతస్థాయి వరకు కొంతమంది అవినీతి అధికారుల పాత్ర ఉంది. ఎవరికి దక్కాల్సిన వాటా వాళ్లకు చేరుతుండడంతో నిఘా వ్యవస్థ పూర్తిగా కళ్లు మూసుకుంది! గత మూడేళ్లలో ఏపీలోని పోర్టుల నుంచి 2 కోట్ల టన్నుల రేషన్ బియ్యం అక్రమంగా రవాణా అయింది. దీన్ని బట్టే మన చెక్ పోస్టుల పనితీరు ఎలా ఉందో అంచనా వేయొచ్చు. పేదలకు చెందాల్సిన రేషన్ బియ్యం పోర్టుల వరకు ఎలా వెళుతోంది? గత ప్రభుత్వ పెద్దలకు రైస్ మాఫియాతో లింకులు ఉన్నాయా? ఇందులో మిల్లర్ల చేతివాటం ఉందా? రేషన్ డీలర్ల మాయాజాలమా? ప్రతి రోజు తనిఖీల సంగతేంటి? ఈ నిజాలు వెలికితీయాల్సిన అవసరం ఉంది. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు కమిటీ వేయాలి. లేకపోతే విచారణ బాధ్యతలు సీబీఐకి అప్పగించండి. ఏపీ అంటే అన్నపూర్ణమ్మ... మనది ప్రపంచానికి అన్నం పెట్టే రాష్ట్రం. అలాంటి రాష్ట్రాన్ని రేషన్ బియ్యం మాఫియాకు అడ్డాగా మార్చారు. కష్టపడి పంట పండించే రైతుకు కన్నీళ్లు దక్కుతుంటే... బియ్యం అక్రమార్కులకు కాసులు దక్కుతున్నాయి... ఇదీ మన రాష్ట్ర దుస్థితి" అంటూ షర్మిల సోషల్ మీడియాలో ధ్వజమెత్తారు. తన పోస్టుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లను ట్యాగ్ చేశారు.

## మీడియా అత్యుత్సాహం ప్రదర్శిస్తోంది

**దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ విమర్శలు**



**హైదరాబాద్:** సంచలన దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ అరెస్ట్‌కు సంబంధించి గత కొన్ని రోజులుగా చర్చ సాగుతోన్న విషయం తెలిసిందే. వర్మను పోలీసులు అరెస్ట్ చేయబోతున్నారని. అందుకే వర్మ తప్పించుకుని తిరుగుతున్నాడని పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయి. అయితే వర్మ తాజాగా ఈ వార్తలపై స్పందించారు. తన అరెస్ట్ విషయంలో ఒక సెక్షన్ మీడియా అత్యుత్సాహం ప్రదర్శిస్తోందని ఆరోపణలు చేశారు. వర్మపై కేసులు నమోదైన నేపథ్యంలో తొలిసారి బహిరంగంగా మాట్లాడారు. సోమవారం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ఏర్పాటు చేసిన మీడియా నమోదు కావడంపై దర్శకుడు రామ్ గోపాల్ వర్మ స్పందించారు. ఈ రోజు హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమోదైన కేసులు ఉద్దేశపూర్వకంగా ఉన్నాయనే అనుమానంతోనే ముందస్తు బెయిల్ కోసం అప్లై చేసుకున్నానని తెలిపారు. మనది ఫ్రీ వరల్డ్ అన్న వర్మ, వ్యంగ్యం అనేది మీడియా సహా ప్రతి చోటా ఉంటుందన్నారు. ప్రస్తుతం సోషల్ మీడియాను ఓపెన్ చేస్తే వందలాది మీమ్స్ కనిపిస్తాయన్న వర్మ.. తాను ఏడాది క్రితం చేసిన పోస్ట్ కూడా అలాంటిదేనని క్లారిటీ ఇచ్చారు. అయితే ఏడాది తర్వాత ఒక వ్యక్తి మేలుకుని తనపై పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇచ్చాడన్నారు. ఈ పోస్టును కారణంగా చూపుతూ ఏపీలోని అనేక చోట్ల కేసులు నమోదు అయ్యాయని, ఇది ఉద్దేశపూర్వకంగా చేస్తున్నదే అనే అనుమానంతో నేను ముందస్తు బెయిల్ కోసం అప్లై చేసుకున్నానని తెలిపారు. పోలీసులు ఇంతవరకు నను అరెస్ట్ చేస్తున్నట్లు కూడా ప్రకటించలేదన్న వర్మ.. ఇంతలో ఒక సెక్షన్ మీడియా సంస్థలు వర్మను ఎందుకు అరెస్ట్ చేయడం లేదని, వర్మ భయపడి పారిపోయాడని న్యూస్ టెలికాస్ట్ చేస్తూ వస్తున్నాయన్నారు. ఇదే మీడియా సంస్థలు నాయకులతో పాటు ఇతరుల మీద అనే ప్రోగ్రామ్స్ చేస్తుంటాయన్న వర్మ.. మొదటి సారి పోలీసులు సంప్రదించినప్పుడు తాను అందుబాటులో లేనని, రెండోసారి కూడా ఇంకాస్త సమయం కావాలని అడిగానన్నారు. అయితే కావాలంటే వర్చువల్‌గా వీడియోలో మాట్లాడుతానని పోలీసులకు తెలిపినట్లు వర్మ తెలిపారు. ఇక తాను అప్లై చేసుకున్న ముందుస్తు బెయిల్ విషయంలో జ్యుడిషియల్ ప్రాసెస్ జరుగుతోందని వర్మ చెప్పుకొచ్చారు. సెన్సార్ ఇబ్బందుల్లే తాను పొలిటికల్ మూవీస్ మానేస్తానని తెలిపినట్లు వర్మ చెప్పుకొచ్చారు. తాను ఏదైనా పోస్ట్ చేస్తే తనను, తన ఫ్యామిలీని తిడుతూ వందల కామెంట్స్, మీమ్స్ వస్తాయన్న వర్మ.. పత్రికల్లో వచ్చే కార్టూన్స్ ఎవరో ఒక నాయకుడి మీద సెటైర్ వేసేవనని, ఇది దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా జరుగుతోందన్నారు. ఇక తాను చేసే పోస్ట్ లో అర్థం ఒక్కొక్కరికి ఒకలా కనిపించవచ్చని, అది ఎవరి వ్యక్తిగత దృష్టి కోణాన్ని బట్టి ఉంటుందన్నారు. తాను చేసిన తప్పేంటో, ఏ సెక్షన్ లో అరెస్ట్ చేస్తున్నారో పోలీసులు చెప్పకముందే కొన్ని మీడియా సంస్థలు హడావుడి చేస్తున్నాయని అన్నారు.

## ముగిసిన కార్తీక మాస శివచతుస్సప్తాహ భజనలు..!

**అమరావతి:** లోక కల్యాణం కోసం శ్రీశైల దేవస్థానం కార్తీకమాసం పొడవునా నిర్వహించిన శివచతుస్సప్తాహ భజనలు సోమవారం మార్గశిర శుద్ధ పాడ్యమితో ముగిశాయి. కార్తీక శుద్ధ పాడ్యమి (2024 నవంబర్ రెండో తేదీ) నుంచి ప్రారంభమైన ఈ భజన కార్యక్రమం కార్తీక మాసం అంతా కూడా నిరంతరంగా రేయింబవళ్లు అఖండ శివ పంచాక్షరి నామ భజన చేసినట్లు శ్రీశైలం దేవస్థానం ఈఓ చంద్రశేఖర్ ఆజాద్ తెలిపారు. కర్నూల్ శ్రీ గురు నిమిషాంబ దేవి భజనమండలికి నవంబర్ రెండో తేదీ నుంచి ఏడో తేదీ వరకూ, కర్నూల్ చెన్నకేశవ నాటక కళా భజన మండలికి గత నెల ఏడో తేదీ నుంచి 12 వరకూ భజనలకు అవకాశం కల్పించారు. కర్ణాటకలోని బళ్లారి శ్రీశైల మల్లికార్జున భజన సంఘం వారు నవంబర్ 12 నుంచి 17 వరకు, రాయచూర్ జిల్లా గోపన దేవరహల్లి శ్రీ మౌళి బసవేశ్వర భజన్ సంఘ్ వారు గత నెల 17 నుంచి 22 వరకూ, రాయచూర్ జిల్లా సుమ్మేశ్వరాహాల్ శ్రీ మల్లికార్జున భజన మండలి ఆధ్వర్యంలో గత నెల 22 నుంచి 27 వరకూ, రాయచూర్ జిల్లా గోపన దేవరహల్లి శ్రీ ప్రభులింగ్ సేవా సంఘ్ ఆధ్వర్యంలో గత నెల 27 నుంచి ఈ నెల రెండో తేదీ వరకూ భజనలు చేశారు.

# సీఎం చంద్రబాబుతో పవన్ కల్యాణ్ భేటీ

**- రాజ్యసభ సభ్యుల ఎంపిక, బీజేపీ ప్రతిపాదనపై చర్చ - తాజా రాజకీయ పరిణామాలు ప్రస్తావన**
**- కాకినాడలో రేషన్ బియ్యం మాఫియాపై ఆరా - నామినేటెడ్ పోస్టులపై కసరత్తు - మరో 15 రోజుల్లో ప్రకటన**

**అమరావతి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. సోమవారం మధ్యాహ్నం ఉండవల్లిలోని సీఎం చంద్రబాబు నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఈ భేటీలో వీరిద్దరి మధ్య పలు కీలక అంశాలు చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా రాజ్యసభ సభ్యుల ఎంపిక, బీజేపీ ప్రతిపాదనపై చర్చ జరిగినట్టు తెలుస్తోంది. ఇటీవల ఢిల్లీ పర్యటన వివరాలను చంద్రబాబు దృష్టికి పవన్ తీసుకొచ్చినట్లు సమాచారం.. అంతే కాకుండా తాజా రాజకీయ పరిణామాలు సైతం ప్రస్తావనకు వచ్చాయి. కాకినాడలో రేషన్ బియ్యం మాఫియా పైనా సీఎం, డిప్యూటీ సీఎం చర్చించారు. ఇక సోషల్ మీడియాలో పోస్టులపై తీసుకుంటున్న చర్యలపైనా ఇరువురు నేతలు చర్చించినట్టు తెలుస్తోంది..వైసీపీ రాజ్యసభ సభ్యుల రాజీనామాతో ఖాళీ అయిన మూడు స్థానాల్లో.. ఎన్నికలు జరగనున్నా యి.. నేటి నుంచి నామినేషన్లను స్వీకరించనున్న తరుణంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ భేటీ కావడం ఆసక్తి రేపింది.. ఈ భేటీలో రాజ్యసభకు వెళ్లే వారి పేర్లు తెరపైకి వచ్చినట్లు తెలుస్తోంది.. టీడీపీకి ప్రస్తుతం రాజ్యసభలో ప్రాతినిథ్యం లేదు. దీంతో ఈ ఉప ఎన్నిక ద్వారా పెద్దల సభలోకి మళ్లీ ఎంట్రీ అవ్వాలని భావిస్తోంది. అయితే.. రాజ్యసభ రేసులో టీడీపీ నుంచి మాజీ రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావు, ఇక గుంటూరు ఎంపీ సీటును త్యాగం చేసిన మాజీ ఎంపీ గల్లా జయదేవ్, కంభంపాటి రామ్మోహన్ ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది.. జనసేన కూడా ఓ స్థానాన్ని అడుగుతున్నట్లు సమాచారం.. పొత్తు ధర్మంలో భాగంగా.. అనకాపల్లి లోక్ సభ సీటుని త్యాగం చేసిన మెగాబ్రదర్ నాగబాబు కూడా రేసులో ఉన్నారని సమాచారం.. దీంతో ఆయనకు రాజ్యసభ అవకాశం ఇవ్వాలన్న వాదన వినిపిస్తోంది. ఇక బీజేపీ కూడా మిత్ర ధర్మంగా తమకు ఒక సీటును ఆశిస్తున్నట్టు తెలుస్తోంది. ఆపార్టీ నుంచి మాజీ సీఎం కిరణ్ కుమార్‌రెడ్డి రేసులో ఉన్నట్లు సమాచారం.. ముఖ్యంగా రాజ్యసభ ఎన్నికలపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు టాక్ వినిపిస్తోంది. రాజ్యసభకు డిసెంబర్ 3 నుంచి 10 వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు గడువు డిసెంబర్ 13. డిసెంబర్ 20న పోలింగ్ నిర్వహించి అదే రోజు ఫలితాలను ప్రకటించనుంది ఎన్నికల సంఘం.. కాగా.. ఒక్క రాజ్యసభ అభ్యర్థి విజయం సాధించాలంటే కనీసం 25 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం.. ప్రస్తుతం వైసీపీ బలం 11 మాత్రమే. అందువల్ల ఆ పార్టీ రాజ్యసభ బరిలో నిలిచే అవకాశం లేదు. దీంతో మొత్తం రాజ్యసభ స్థానాలు కూటమి పార్టీలకే దక్కనున్నాయి. అలాగే రాజధాని అమరావతిలో చేపట్టబోయే అభివృద్ధి పనులపై చంద్రబాబు, పవన్ కల్యాణ్ చర్చించారు. డిసెంబర్ 15వ తేదీ నుంచి అమరావతి పనులను వేగవంతం చేయాలని ఈ సందర్భంగా వారు నిర్ణయించారు. అలాగే రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలతోపాటు ఇటీవల ఢిల్లీ వేదికగా చోటు చేసుకున్న కీలక పరిణామాలపై వీరు చర్చించారు. అయితే సీఎం చంద్రబాబు నాయుడు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఆయన మృతి పట్ల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విచారం వ్యక్తం చేశారు.ఇక నామినేటెడ్ పోస్టుల విషయంలో త్వరలో నాలుగో జాబితా విడుదలపై కసరత్తు చేస్తున్నారు. అందులోభాగంగా పలువురి పేర్లు ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. మూడు జాబితాల విషయంలో ఎటువంటి వివాదాలకు తావు లేకపోవడంతో నాలుగు జాబితా సైతం కష్టపడి పని చేసిన వారికి పదవులు కేటాయించాలని వీరిద్దరు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తుంది. మరో 15 రోజుల్లో నాలుగో జాబితా విడుదల చేసే అవకాశముంది. కాకినాడ పోర్ట్ నుంచి ప్రజా పంపిణి బియ్యం స్మగ్లింగ్ అవుతున్న నౌకను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్వయంగా సీజ్ చేయించారు. ఈ నేపథ్యంలో ఈ విషయం రాష్ట్రవ్యాప్తంగా సంచలనమైంది. ఈ అంశంపై వైసీపీ నేతలు



పేర్ని నాని, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఆరోపణలు గుప్పించిన సంగతి తెలిసిందే. అయితే ఈ బియ్యం అక్రమ రవాణా విషయంపై సీఎం చంద్రబాబు సీరియస్ అయిన విషయం విధితమే. తాజాగా వీరి భేటీలో ఈ అంశాన్ని ప్రధానంగా చర్చించినట్లు సమాచారం ఇక ఈ ఏడాది మే, జూన్ మాసాల్లో ఏపీ అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ, జనసేన, టీడీపీ కలిసి కూటమిగా ఏర్పడి ఎన్నికలకు వెళ్లాయి. ఈ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటులో భాగంగా ఈ మూడు పార్టీలకు చెందిన ఆశావహులు.. ఎన్నికల బరిలోకి దిగలేదు. ఈ నేపథ్యంలో వారికి నామినేటేడ్ పదవులు కేటాయిస్తామని.. ముందే పార్టీల అధినేతలు హామీ ఇచ్చారు. దీంతో ఈ ఎన్నికల్లో కూటిమ ఘన విజయం సాధించింది. దీంతో నామినేటేడ్ పోస్టుల భర్తీకి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులోభాగంగా ఇప్పటికే మూడు జాబితాలను విడుదల చేసింది. నాలుగో జాబితా విడుదలకు రంగం సిద్ధం చేస్తుంది.

# కాంగ్రెస్ పాలనలో రైతు కళ్ళల్లో ఆనందం

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు
- అంబరాలు అంటిన సంబరాలు
- మణుగూరులో ఘనంగా రైతు విజయోత్సవ ప్రజా పాలన సభలు








**మణుగూరు డిసెంబర్ 2(నినాదం న్యూస్) :**
ఎంతోకాలంగా రైతు కళ్ళల్లో ఆనందం చూడటం సంతోషకరంగా ఉందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. రైతు విజయోత్సవ ప్రజా పాలన సభలు మణుగూరులో అంబరాలంటేన సంబరాలు సోమవారం హనుమాన్ గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రజాపాలన రైతు విజయోత్సవసభలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సభల ముఖ్య ఉద్దేశంతో ఎమ్మెల్యే రైతు సమస్యలపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలం ముగుస్తుందని, ఏడాది కాలంలో కాంగ్రెస్ పార్టీ సాధించిన రైతు విజయోత్స పాలన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఏడాదికాల పరిపాలనలో చాలావరకు హామీలను నెరవేర్చడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతు బాగుంటేనే అన్నదాత కళకళలాడితేనే ఈ రాష్ట్రం ప్రజలు సస్యశ్యామలంగా ఉండే అవకాశం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి అమలు చేసిన రైతు భరోసా రైతు బంధు రుణమాఫీ రైతు సబ్సిడీ పథకాలను తూచే తప్పకుండా అమలు చేయడంతో ఈ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతం నుంచి పై స్థాయి వరకు రైతులు ఆనందంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు వ్యవసాయం దండగ అని వాగ్దానాలు చేసిన వాళ్ళు కుట్రాలను తిప్పికొడుతూ వ్యవసాయమే పండగ నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డికి ఈ రాష్ట్ర రైతులు ఎన్నటికీ రుణపడి ఉంటారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి రైతుకు రెండు లక్షల మేరకు రుణమాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి ఘనత దేశంలో ఏ రాష్ట్రము చేయలేదని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయం బాగుంటేనే పల్లెలు బాగుంటాయని పల్లె ప్రాంతాలు బాగుంటేనే పట్టణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతుందని ఆ ఉద్దేశంతోనే రైతుకు అన్ని విధాలుగా ఈ రాష్ట్ర ప్రభుత్వం సహకరించి ఉందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధువు రైతు రుణమాఫీ రైతు భరోసా లాంటివి రైతులు పరిశీలన చేసుకోవాలని ఆత్మసాక్షిగా కాంగ్రెస్ పార్టీకి సహకరించాలని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో సాగునీటి కోసం అనేక ఇరిగేషన్ ప్రాజెక్టులను అభివృద్ధిపరిచి రైతులకు రెండు పంటలకు సాగునీరు అందించిన ఘనత రేవంత్ రెడ్డి అని ఆయన అన్నారు. అలాగే రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉద్యోగాలు లేక బజారులలో జులాయిగా తిరిగే పరిస్థితి నుంచి, ఈరోజు మేఘ డీఎస్సీ పేరుతో వేల ఉద్యోగాలు నిరుద్యోగులకు కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. రుణమాఫీపై రైతు భరోసాపై రైతు సబ్సిడీపై ప్రతిపక్ష బిఆర్ఎస్ అర్థం లేని ఆరోపణలు చేస్తుందని రైతులు ఇటువంటి ఆరోపణలు తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ సాగునీటికి నీరు అందించే ప్రయత్నంలో భాగంగా ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించి నా అవి ఎందుకు పనికి రాకుండా పోతున్నాయని ప్రజల సొమ్ము వృధాగా నీటిలో కలిసిపోయిందని ఆయన ఆరోపించారు. కాలేశ్వరం పేరుతో కోట్ల రూపాయలు దండుకున్న కేసీఆర్ ఆయన కొడుకు మేనల్లుడు మాట్లాడుతున్న కల్ల బొల్లి మాటలను రైతులు నమ్మవలసిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. రైతుబంధు పేరుతో గత ప్రభుత్వము ప్రజల సొమ్ముని వృధా చేస్తూ భూస్వాములకు కూడా రైతుబంధువేసి ఈ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని ఆయన ఆరోపించారు. రైతుబంధు అనే పథకం కేవలం నిరుపేద రైతులకు పెట్టుబడి సహాయం అందిస్తే దానిని రైతుబంధు అంటారని ఆయన అన్నారు. భూస్వాములకు బూర్జవ వ్యవస్థలకు రైతుబంధు అందించి రైతుబంధు కు ఉన్న అర్థాన్నే మార్చేసిన ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని ఆరోపించారు. నిజమైన లబ్ధిదారులకు రైతుబంధు అందిస్తూ అలాగే కుల గణన పేరుతో నిర్వహిస్తున్న సర్వే దేశములో ఏ రాష్ట్రం కూడా నిర్వహించలేదని ఒక్క రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రమే నిర్వహిస్తుందని ఆయన సగర్వంగా పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలను చూడలేని ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ పార్టీపై లేనిపోని ఆరోపణలు చేస్తూ ప్రజల్లో అపాస పాలవుతున్న బిఆర్ఎస్ తీరు ప్రశ్నార్థకంగా మారిపోతుందని ఆయన అన్నారు. రైతుకు సకాలంలో విత్తనాలు పురుగుమందులు సాగునీరు అందించడం రైతు భరోసాని అమలు చేయడం రైతు సబ్సిడీలు కూడా అమలు చేయడంతో రైతుల కళ్ళల్లో ఆనందం విరజింతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వందలాది మంది పాల్గొని విజయోత్సభలను ఘనంగా నిర్వహించారు.

## కేజీబీవీ ఉపాధ్యాయులకు బేసిక్ పే ఇవ్వాలి

**- టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ హతిరామ్**




**ఆళ్లపల్లి డిసెంబర్ 2 నినాదం న్యూస్**
కేజీబీవీ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ పే మంజూరు చేసి వెంటనే వారికి జీతాలు చెల్లించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ హతిరామ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ సంఘం అధ్యక్షులు రామకృష్ణ అధ్యక్షతన ఎంపీ యుపిఎస్ పాతూరు పాఠశాలలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయుల సమస్యలన్నీ పరిష్కరించాలని, 2008 డీఎస్సీ ఉపాధ్యాయులకు వెంటనే నియామక పత్రాలు అందించాలని, అసలు విద్యార్థుల మెనూ ఛార్జ్ పెంచాలని, 37 జీవో ద్వారా నష్టపోయిన స్థానికత కోల్పోయినటువంటి ఉపాధ్యాయులకు వారి స్థానికత ఆధారంగా పోస్టింగ్ ఇవ్వాలని కోరారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న సిఆర్టిల జీతాలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న మండల ఎంఈఓ శాంతారావు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బి. బాబులాల్, మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు తమ విధి నిర్వహణలో అలసత్వం వహించకుండా విద్యాశాఖ నుండి వచ్చే అన్ని కార్యక్రమాలు పాఠశాలలో అమలు చేయాలని ఉపాధ్యాయులు అందరూ క్వాలిటీ అందుకోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సభ్యులు చందర్ రావు,యాదన్న బాబు, నాగేశ్వరరావు, సుజాత, సమ్మక్క, సరోజిని, నశ్రీన్, వేణుగోపాల్, నారాయణమ్మ, నాగు, రవీందర్, సురేష్, రాంబాయి, తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ సమస్యలపై ప్రజావాణిలో ఎమ్మెల్యే ఫిర్యాదు




**అల్వాల్, డిసెంబర్ 2 (నినాదం న్యూస్)**
డివిజన్ సమస్యలపై సికింద్రాబాద్ మారేడ్ పల్లిలోని జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ కార్యాలయంలో ప్రజావాణిలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఫిర్యాదు చేశారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మిర్జాలగూడలో ఆర్టీసీ పైపుల నిర్మాణం జరుగుతుందని, దానికోసం అవుట్లెట్ వెంట్ అలాగే మల్లికార్జున నగర్‌లో అంతర్గత రోడ్ల నిర్మాణం తో పాటు ఈస్ట్ ఆనంద్ బాగ్ నుండి జట్స్ చౌరస్తా మీదుగా రెండు బాక్స్ డ్రైన్ లు నిర్మించాలన్నారు. తద్వారా వర్షాకాలంలో ముంపు ప్రాంతాలలో వరదనీరు ఇళ్లల్లోకి చేరకుండా నేరుగా బాక్స్ డ్రైన్ ద్వారా నీరు బయటికి వెళ్తుందని, గల్ఫ్ లింక్ కాలనీ స్వర్ణాంధ్రకాలనీ డ్రైనేజీ సమస్యతో పాటు గౌతమ్ నగర్ డివిజన్లోని పలు సమస్యలను పరిష్కరించాలని జోనల్ కమిషనర్‌ని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సునీత యాదవ్, బి.ఆర్.ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, మల్లికార్జున నగర్ కాలనీవాసులు జైగిరి లక్ష్మీనరసింహస్వామి కాలనీవాసులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్లాంటేషన్ పోడు సమస్యకు పరిష్కారం చూపండి

**- ఎమ్మెల్యేకు వినతి**



**కారేపల్లి డిసెంబర్ 2 నినాదం న్యూస్:**
ఫారెస్టు ప్లాంటేషన్ కు ప్రత్యామ్నాయం పోడు చూపుతామని తరతరాలుగా మాణిక్యారం, ఎర్రబోడు కు చెందిన పేదలు సాగుచేసుకుంటున్న పోడును పారెస్టు తీసుకుందని, ఆ ప్లాంటేషన్ పోడు వెంటనే ప్రత్యామ్నాయ పోడు చూపాలని కోరుతూ సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర ఆధ్వర్యంలో బాధిత పేదలు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఆదివారం అభివృద్ధి పనులు శంకుస్థాపనకు ఎర్రబోడు వచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన బాధితులు తమ గోడును వినిపించారు. పోడు ప్లాంటేషన్ సమస్య రగులుతుందని ఎమ్మెల్యే హామీతో ఇంతకాలం వేచిచూశామని బాధితులు తెలిపారు. పోడు భూమే జీవనాధారమని ప్లాంటేషన్ పోడును ఇప్పించాలని వారు ఎమ్మెల్యేను కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే జనవరి మాసం కల్ల ప్లాంటేషన్ పోడు సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. ప్లాంటేషన్ సమస్యపై ఇప్పటికే ఫారెస్టు అధికారులతో మాట్లాడినానని వారిని కూడా పోడులోకి వెళ్లవద్దని చెప్పినట్లు తెలిపారు. భయపడాల్సిన అవసరం లేదని పోడు దక్కేవరకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కే.అరుణ, సుగుణ, సంధ్యా, మల్లమ్మ, హరికిషన్, కరపటి అరుణకుమారి, సీహెచ్.కృష్ణ, పుల్లారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరిక

**కారేపల్లి, డిసెంబర్ 2 నినాదం న్యూస్:**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనకు ఆకర్షితులై సింగరేణి మండల పరిధిలోని గేటు కారేపల్లి గ్రామానికి చెందిన 30 కుటుంబాలు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సింగరేణి మండలం లో విస్తృతంగా పర్యటించారు. ఈ నేపథ్యంలో సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి గ్రామంలో గేటు కారేపల్లికి చెందిన భూక్య నాగార్జున, మూడు శ్రీనివాస్, పూసం ఎల్లయ్య, సపావట్ అప్పయ్య ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 30 కుటుంబాలు ఎమ్మెల్యే రాందాస్ నాయక్,పువాళ్ల దుర్గాప్రసాదరావుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండవా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రజలకు విడదీయరాని అనుబంధం ఉందని అందుకే ప్రజా పాలన వచ్చి కాంగ్రెస్ లోకి చేరడం సంతోషకరమైన విషయం అన్నారు. గత ప్రభుత్వం పది ఏళ్లలో చేయలేని పనులన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవత్సర కాలంలోనే చేసిందని అన్నారు. గేటుకారేపల్లి గ్రామస్తులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, గ్రామంలో పార్టీని బలోపేతం దిశగా కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్, సొసైటీ చైర్మన్ దుగ్గిని శ్రీనివాసరావు, నాయకులు బానోత్ రామ్మూర్తి నాయక్, గేటుకారపల్లి కాంగ్రెస్ నాయకులు సాయిని తిరుపతయ్య, గుడిపూడి నరసయ్య, చెరుకూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విస్తృత పర్యటన

- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు
- బిటి రోడ్డు శంకుస్థాపనకు ఘనస్వాగతం పలికిన వినోద్ నాయక్




**కారేపల్లి డిసెంబర్ 02 నినాదం న్యూస్**
సింగరేణి మండలంలో సోమవారం నాడు వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పర్యటనలో భాగంగా పంతులు నాయక్ తండ, మోట్ల గూడెం, రేలకాయలపల్లి , తవసి బోడు, ఎర్రబోడు, మోట్ల గూడెం, గాంధీనగర్, కొత్తూర్ తండా, ఉసిరికాయలపల్లి, పోలంపల్లి, గ్రామాలలో సిసి రోడ్లకు శంకుస్థాపనలు చేశారు. అలాగే మాణిక్యరం గ్రామంలో పోడు భూములలో వేసిన వ్యవసాయ బోర్లను ప్రారంభించారు. కారేపల్లి మండల కేంద్రంలో కారేపల్లి నుంచి మాదారం రోడ్డుకు శంకుస్థాపన అలాగే కస్తూరిబా విద్యాలయంలో విద్యార్థుల మౌలిక సదుపాయాల కోసం వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.

**సూర్య తండ బిటి రోడ్డుకు శంకుస్థాపన**
సింగరేణి మండలం అప్పాయి గూడెం నుండి వయా సూర్య తండా మీదుగా రావోజి తండా కు వెళ్లే రోడ్డు గుంతలు ఏర్పడి బురదమయంగా మారడం తో ప్రయాణికుల కష్టాలను చూసి స్థానిక శాసనసభ్యులు దృష్టికి తీసుకువెళ్లిన సూర్య తండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు చందవాత్ వినోద్ కోరిక మేరకు సుమారు రెండు కోట్ల నిధులతో మంజూరు అయిన బీటీ రోడ్డును వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ శంకుస్థాపన చేశారు. ఈ



ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాందాస్ నాయక్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు చందావత్ వినోద్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ గ్రామ సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకువచ్చి ప్రజలకు మంచి పాలనను అందించాలని అలాగే రాబోయే ప్రభుత్వ పథకాలలో ఏలాంటి అవినీతికి తావు లేకుండా లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేసి మీ ఎదుగుదలకు మీరే బాటలు వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, నాయకులు ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొని పర్యటనను విజయవంతం చేశారు.



## ఘనంగా కార్పొరేటర్ జన్మదిన వేడుకలు



**అల్వాల్, డిసెంబర్ 2 (నినాదం న్యూస్)**
నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తున్న అల్వాల్ డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న, ప్రతినిత్య కృషి వలురాలు, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ గౌరవనీయులు శ్రీమతి చింతల విజయశాంతి శ్రీనివాస్ రెడ్డికి పార్టీలకతీతంగా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఆలయంలో అన్నప్రసాదం



**మల్లాపూర్, డిసెంబర్ 02 (నినాదం న్యూస్) :**
ఉమా మహేశ్వర ఆలయంలో అన్నప్రసాదం నిర్వహించారు. కొత్త ధాం రాజ్ పల్లి లోని పురాతన ఆలయమైన శ్రీ ఉమా మహేశ్వర దేవాలయంలో ప్రతి నెల మొదటి సోమవారం అన్నప్రసాద కార్య క్రమం నిర్వహి స్తున్నారు. సోమవారం నిర్వహించిన అన్నదానానికి గ్రామానికి చెందిన సింగిరెడ్డి రాంరెడ్డి శంకరమ్మ దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. తదనంతరం తమ ఇంటి వద్ద అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మల్లాపూర్‌లో వరుస దొంగతనాలు

**మల్లాపూర్, డిసెంబర్ 02 (నినాదం న్యూస్):**
వరుస దొంగతనాలతో మండలాన్ని హడలెత్తిస్తున్న దొంగలు. ఇటీవల మండల కేంద్రంలోని నగల దుకాణంలో దొంగతనం జరగగా అది చేదించకముందే సోమవారం చిట్టాపూర్ గ్రామంలో దొంగతనం జరిగింది. చిట్టాపూర్ గ్రామానికి చెందిన బుక్క రాజేశం 28 వ తేదీన వరంగల్ వెళ్ళగా తిరిగి సోమవారం రోజున ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తలుపులు పగలగొట్టి బీరువాలో ఉన్న నగదు దోచుకుపోయినట్టు బుక్క రాజేశం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఘటన స్థలానికి చేరుకున్న సిఐ నిరంజన్ రెడ్డి, ఎస్సై కిరణ్ కుమార్ కేసు నమోదు చేసుకుని క్లూస్ టీం తో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## ప్రజా సంక్షేమం విస్మరించి పాలిస్తున్న కాంగ్రెస్

**- బీఆర్ఎస్ యూత్ జిల్లా నాయకులు సాగబోయిన సతీష్**



**కారేపల్లి డిసెంబర్ 2 నినాదం న్యూస్:**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని విస్మరించిందని బీఆర్ఎస్ యూత్ జిల్లా నాయకులు సాగబోయిన సతీష్ విమర్శించారు. సోమవారం కారేపల్లి మండలం మొట్లగూడెంలో జరిగిన యూత్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతును విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం పండుగల పేరుతో హడావిడి చేస్తుందన్నారు. కాంగ్రెస్ మోసాన్ని రైతులు గ్రహించారన్నారు. రెండు విడుతల రైతు బంధు ఇవ్వలేదని, రుణమాఫీ సగం కూడా కాలేదన్నారు. రైతు పెట్టుబడికి అప్పులు తెచ్చుకోని వ్యవసాయం చేస్తున్నాడన్నారు. మిర్చి ధర పూర్తిగా పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో చేసింది ఏమి లేదన్నారు. 6 గ్యారంటీలు అర కొరగా ఇస్తూ అన్నింటిని అమలు చేశామని గొప్పలు పోతున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం వ్యతిరేకతో రోడ్డుపైకి ప్రజలు వస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు కృష్ణారావు, కనకం ఉపేందర్, వాంకుడోత్ పూర్ణ, బట్ర రాంనాధం, నామ శంకర్, బట్ర ధరయ్య, బట్ర రవి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో రైతులకు ప్రాధాన్యం

- పినపాక ఎమ్మెల్యే పాయం
- బాణాసంచా కాల్చి ఘన స్వాగతం పలికిన శ్రేణులు
- సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం




**పినపాక డిసెంబర్ 02 నినాదం న్యూస్**
కాంగ్రెస్ పాలనలో రైతులకు సముచిత ప్రాధాన్యం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్న సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవ సంబరాలలో భాగంగా సోమవారం ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లోని జీ వీ ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సంబరాలకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున డప్పు చప్పులతో బాణసంచ కాల్చి సంబరాలు నిర్వహించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, దేశానికి అన్నం పెట్టే రైతన్న సుభిక్షంగా ఉండాలన్న సంకల్పంతో ప్రజా రంజక పాలన సాగిస్తుందన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేసి చూపిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదన్నారు. మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రూ 500కే గ్యాస్, రైతులకు రూ 2 లక్షల రుణమాఫీ పథకాలను అమలు చేసి , ఇందిరమ్మ ఇల్లు, గృహలక్ష్మి పథకంలో భాగంగా అర్హులైన ప్రతి మహిళకు నెలకు రూ 2500 ఆర్థిక సాయం అమలకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి అన్నారు. ప్రజలు గమనించాల్సిన విషయం ఏమిటంటే గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో రాష్ట్రం దివాలా తీసిందని, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి, పేదల కోసం, ప్రజల కోసం పనిచేసే ప్రజా వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేసిన పాపం, గత పాలకులదని అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్న మొక్కవోని దీక్షతో ధైర్యంతో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయటం దేశ చరిత్రలోనే సరికొత్త అధ్యయమన్నారు. ప్రభుత్వం చేసిన కుంభకోణాలు, దందాలకు పేదలపై భారం పడిందన్నారు. గత పదేండ్లలో బీఆర్ ఎస్ ఇచ్చిన హామీలలో ఉచిత ఎరువులు, నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫీ ఎందుకు అమలు చేయలేక పోయిందో ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. ధరణి పేరుతో రాష్ట్రంలో ఉన్న భూములన్నీ బీ ఆర్ఎస్ నాయకులకు అన్యాక్రాంతమయ్యాయన్నారు. లగచర్ల ఘటనలో బీ ఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూసి, బొక్క బోర్లా పడ్డారన్నారు. ఈ రాష్ట్రంలో ఆర్థికపరమైన సమస్యలు ఎన్ని ఉన్నా సంక్షేమ పథకాల అమలకు వెనుకాడబోమని, బీ ఆర్ఎస్ నాయకులకు గ్రామాల్లో కొచ్చి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. వరి వేస్తే ఉరే అన్న సన్నాసులు ఎక్కడ.. సన్న రకం ధాన్యానికి మద్దతు ధరతో, క్వింటా కు 500 రూపాయల బోనస్ ఇస్తున్న ప్రభుత్వం ఎక్కడా అని నిలదీయాలని సూచించారు. మరో ఏడాదిలో అద్భుతమైన అభివృద్ధితో దేశం గుర్తించేలా రాష్ట్ర పాలన ఉండబోతుందన్నారు. కార్యక్రమంలో పినపాక మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, పినపాక మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొర్సా ఆనంద్, గంగిరెడ్డి వెంకట్ రెడ్డి, పేరం వెంకటేశ్వరరావు, ఉడుముల లక్ష్మారెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పరిమి వెంకటేశ్వరరావు, తోలెం కళ్యాణి, ఈసం భవతి, బందారు సాంబశివరావు, ఆరె నవీన్, తోలేం అర్జున్, ఉప్పలపాటి కిషోర్, మల్లయ్య, నవాతి శ్రీను, పడాల రాము, బూర రవి, కొమరం రాములు, మద్దెల సమ్మయ్య, కస్తూరి లింగయ్య, స్వతంత్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పిఎల్ విశ్వేశ్వర్ రావు**



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లోని విద్యార్థులకు నాణ్యమైన పోషకాలు కల్గిన ఆహారం అందించాలని తెలంగాణ విద్యా కమీషన్ సభ్యులు ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వర్‌రావు అన్నారు. సోమవారం ములుగు జిల్లాలోని పలు పాఠశాలలు, వసతి గృహాలను ఆయన సందర్శించారు. ఇందులో భాగంగా వెంకటాపూర్ తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాల, బండారుపల్లిలోని తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్, జవహర్‌నగర్ తెలంగాణ మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ విద్యాలయం, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ బాలుర రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఆయన సందర్శించి వివరాలను, సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో ప్రభుత్వం ప్రకటించిన మెనూ ఆధారంగా విద్యార్థులకు భోజనం అందించాలని, కూరగాయలు, కిరాణా సరుకులు, వంటనూనె, పండ్లు, మిగతా భోజన సామాగ్రి అందించడంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. వంట గది, డైనింగ్ హాల్స్ పరిశుభ్రత పాటించాలని అన్నారు. అదేవిధంగా పాఠశాల పరిసరాలు, భోజనగది పరిసరాలు నీరు నిల్వ ఉండకుండా దోమలు కీటకాలు సంచరించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని, డిసిఇబి కార్యదర్శి ఈ సూర్యనారాయణ, ఐటీడీఏ డిడి పోచం, ఏసీఎంఓ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):** వివిధ రకాల మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా 18 మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలను తెలుసుకుని వాటిని చట్టప్రకారం పరిష్కరించాలని సంబధిత పోలీసు అధికారులను అదేశించారు. అలాగే ప్రజలు నిర్భయంగా మూడో వ్యక్తి ప్రమేయం ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసుల సేవలను వినియోగించుకోవాలని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు అలసత్వం వహించవద్దని ఆయన పేర్కొన్నారు.

## 2కే రన్‌ను విజయవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):** ప్రజా పాలన, ప్రజా విజయోత్సవ వేడుకల్లో భాగంగా డిసెంబర్ 03న జిల్లా కేంద్రంలోని డా, బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానం నుండి డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించనున్న 2 కే రన్ లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, పట్టణ ప్రజలు, యువకులు ప్రతి ఒక్కరు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు. డిసెంబర్ 03న 2 కే రన్ నిర్వహణపై సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 3న 2కే రన్ నిర్వహించాల్సి ఉందని, ఉదయం 8 గంటలకు ప్రతి ఒక్కరు డా బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానికి చేరుకోవాలని, అక్కడి నుండి ప్రధాన రహదారిలోని డా బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు 2 కే రన్ నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవ వేడుకల్లో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబర్ 1 నుండి 9 వరకు చేయాల్సిన కార్యక్రమాలపై ప్రతి శాఖకు షెడ్యూల్ ఇచ్చారని, షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):** వివిధ సమస్యలపై ప్రజావాణిలో చేసుకుని దరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా దరఖాస్తు ఇవ్వడానికి మూడు చక్రాల సైకిల్ పై వచ్చిన దివ్యాంగుడిని మీకు పింఛను వస్తుందా.... ఎంత వస్తుందని ఆప్యాయంగా పలకరించారు. పింఛన్ వస్తుందని ఉపాధి కొరకు బిసి కార్పొరేషన్ ద్వారా రుణ సహాయం అందించాలని కోరగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని బిసి సంక్షేమ అధికారిని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న ప్రజావాణి నుండి వచ్చిన దరఖాస్తులు పరిష్కరించి ప్రజావాణి వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులు సత్వర పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు వారి కార్యాలయ పరిధిలో ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమించి సకాలంలో పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమస్య పరిష్కారానికి అందచేసిన దరఖాస్తుదారునికి సమస్య పరిష్కార స్వభావంపై లిఖితపూర్వకంగా సమాచారం అందించాలని ఆయన పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం చాలా ముఖ్యమైందని దరఖాస్తులు పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ మంగిలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి**



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి. అధికారులకు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి ఆర్డీఓ వెంకటేష్ తో కలసి ఆయన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజాదర్బార్ కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. డిపిఓ దేవ్ రాజ్, సిపిఓ ప్రకాష్, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సి కార్పొరేషన్ ఈడి తుల రవి, ఈఈ పంచాయితి రాజ్ అజయ్ కుమార్, డిఎఓ తేజోవతి, డి డబ్లుఓ ఇంచార్జి పాల్గొన్నారు.

# అవగాహనతోనే ఎయిడ్స్ నివారణ సాధ్యం

- **ములుగును ఎయిడ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుకోవాలి**
- **జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాలరావు**




**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** అవగాహనతోనే హెచ్ఐవీ ఎయిడ్స్‌లాంటి వ్యాధుల నివారణ సాధ్యమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాలరావు అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా సోమవారం జిల్లా ప్రధాన ఆసుపత్రి నుండి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ వరకు చేపట్టిన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ర్యాలీ అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మీటింగ్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ గురించి ఎంత ఎక్కువగా చర్చిస్తే ప్రజలలో అంత అవగాహన పెరుగుతుందని తెలిపారు. నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో జిల్లాలో ఎయిడ్స్ నివారణ పై అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, తెలిపారు. జిల్లాలో హెచ్ఐవి నివారణ కార్యక్రమంలోని భాగంగా రెండు హెచ్ఐవి నిర్ధారణ కేంద్రాలను ములుగు, ఏటూరు నాగారంలో ఏర్పాటుచేసి, హెచ్ఐవి పరీక్షలు చేస్తున్నామని, దీవితోపాటు ఏఆర్టి కేంద్రాల ద్వారా హెచ్ఐవి సోకిన వారికి మందులను వ్యాధిగ్రస్తులకు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పనిచేస్తున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యులకు హెచ్ఐవి ఎయిడ్స్ పై శిక్షణ ఇచ్చామని, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో హెచ్ఐవి స్క్రీనింగ్ పరీక్షలు చేస్తున్నామని చెప్పారు. హెచ్ఐవి ఎయిడ్స్ హై రిస్క్ ప్రాంతాలను గుర్తించి గ్రామాలలో కళాజాత బృందంతో అవగాహన కల్పిస్తున్నామని, సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో ఇంటెన్సిఫైడ్ డోర్ టు డోర్, పబ్లిక్ ప్రాంతాలలో కరపత్రాలు పోస్టర్లతో ఐఇసి క్యాంపెయిన్ నిర్వహించి అవగాహన కల్పించామని తెలిపారు. టీబి సోకిన వారందరికీ హెచ్ఐవి పరీక్షలు నిర్వహిస్తున్నామని, అందరి సహకారంతో స్క్రీనింగ్ పరీక్షలు చికిత్సలు అవగాహన కార్యక్రమాలు చేస్తూ రాబోయే రోజుల్లో ములుగు జిల్లాను హెచ్ఐవి ఎయిడ్స్ రహిత, జిల్లాగా మార్చడానికి కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. జిల్లాలో 3705 మంది గర్భిణీ స్త్రీలకు హెచ్ఐవి పరీక్షలు నిర్వహించమని అందులో ఎవ్వరికి వ్యాధి నిర్ధారణ కాలేదని, 5206 ఇతరులకు హెచ్ఐవి పరీక్షలు నిర్వహించగా అందులో 12 మందికి వ్యాధి నిర్ధారణ అయిందని వారికి ఏఆర్టి ద్వారా మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ములుగు జిల్లా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్లాల్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రణధీర్, డెమో ఇంచార్జ్ సంపత్ డిపి ఏమో సాంబయ్య కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ దుర్గారావు, పూర్ణ సంపత్ రావు, నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషనర్ జ్యోతి, జూనియర్ కాలేజ్ ఎన్సిసి కోఆర్డినేటర్ రామారావు, రీజినల్ లీగల్ సెల్ కౌన్సిల్ మేకల మహేందర్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయి పర్యటన ఉద్యోగికి ఉపయోగకరమే

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వ సెక్షన్ అధికారులు ప్రభుత్వ పథకాల అమలుపై గ్రామ, క్షేత్రస్థాయి పర్యటన ఉద్యోగ జీవితంలో ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. జిల్లాకు10 రోజుల పర్యటకు వచ్చిన ఆరుగురు సభ్యుల కేంద్ర సెక్షన్ అధికారుల బృందం కాటారం, రేగొండ మండలాల్లో పర్యటించి ప్రభుత్వ పాఠశాలలు, అంగన్ వాడి కేంద్రాలు, మహిళా స్వయం సహాయక సంఘాలు, పార్కులు, డంపింగ్ యార్డులు తదితర పథకాలను పరిశీలించారు. పర్యటన పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సెక్షన్ అధికారులతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత నెల 26 నుండి డిసెంబర్ 2 వరకు అధికారులు జిల్లాలోని కాటారం మండలంలోని గంగారం, నస్తూరు పల్లి, రేగొండ మండలంలోని రంగయ్య పల్లి, నారాయణపూర్ గ్రామాల్లో పర్యటించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా క్షేత్ర స్థాయి పర్యటనలో గమనించిన అంశాలు, పర్యటన ఎలా ఉంది, ఏమేమి అంశాలు గమనించారని అడిగి తెలుసుకుని వారి నుండి ఫీడ్ బ్యాక్ తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కేజీబివి పాఠశాల్లో విద్యార్థులతో భోజనం చేశామని బావుందని తెలిపారని, మారుమూల గ్రామలున్న మన జిల్లాలో కేంద్ర అధికారుల బృందం పర్యటించి ప్రజల జీవన స్థితిగతులు, ఆర్థిక అంశాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించుకోవడం జరిగిందని తెలిపారు. 72 శాతం అటవీ భూములున్న ఈ జిల్లాలో పంటల సాగు, ప్రభుత్వ పథకాలపై పరిశీలనపై అవగాహన పొందడం ఉద్యోగి భావి జీవితానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన అధికారుల బృందం జిల్లాకు పర్యటనకు రావడం చాలా సంతోషమని తెలిపారు. డంపింగ్ యార్డులు గ్రామాలకు దూరంగా ఉన్నాయని, దాని వల్ల వ్యర్థాలు సేకరణలు కొన్ని ఇబ్బందులు వస్తున్నాయని గమనించినట్లు తెలిపారు. ప్రభుత్వ భూమి లభించని కారణంగా గ్రామాలకు దూరంగా డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయాల్సి వచ్చిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారుల బృందానికి బెస్ట్ విషెస్ తెలిపారు. కాగా జిల్లా పర్యటన ఎంతో సంతృప్తినిచ్చిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో తెలుసుకునే అవకాశం కలిగిందని, జిల్లా యంత్రాంగం సహకారం పట్ల హర్షం వ్యక్తం చేశారు. క్షేత్ర స్థాయి పర్యటనలో ప్రజలు పథకాల గురించి తెలిపారని అధికారుల బృందం తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిపిఓ నారాయణ రావు, ఆర్డిఓ మంగిలాల్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీల రేట్లు పెంచాలి




**నర్సంపేట, డిసెంబర్ 2(నినాదం న్యూస్):** పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలీ కూలీ రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఏఐ ఎఫ్ టీయు (న్యూ )ఆధ్వర్యంలో నల్లబెల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేశం మాట్లాడుతూ గతంలో రైస్ మిల్ యాజమాన్యాలతో కార్మికులు చేసుకున్న ఒప్పందం డిసెంబర్ 21 తో ముగుస్తుందన్నారు.మళ్ళీ కొత్తగా ఒప్పందం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ప్రస్తుత పరిస్థితులలో నిత్యావసర సరుకుల ధరలు పెరిగినందున రేట్లు పెంచాలన్నారు. విద్య, వైద్యం పేదలకు అందని ద్రాక్షగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వ్యతిరేక విధానాల వలన కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారన్నారు. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం కరోనా సమయంలో కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు, చట్టాలను రద్దు చేసిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే కార్మిక కోడ్ లను రద్దు చేసి గత కార్మిక చట్టాలను కొనసాగించాలని పేర్కొన్నారు. కార్మికులకు ఇబ్బందిగా ఉన్న ప్లాస్టిక్ సంచులను నిషేదించాలని, కార్మికులు పనిచేసే ప్రదేశాలలో త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని, 50 సంహాంత్సరాలు నిండిన ప్రతి కార్మికుడికి 5 వేలు ఫించన్ ఇవ్వాలని, ఆరోగ్య బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రం డిప్యూటీ తహసీల్దార్ కు అందజేశారు. ఈ కార్యక్రమం లో సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి, మండల అధ్యక్షులు ఈర్ల రాజు, నాయకులు ఐలయ్య, వనయ్య, సాగర్, రవి, బీక్షపతి, దేవరాజు, ప్రశాంత్, మధు, రవి, లింగయ్య, అశోక్, బాబు, సునయ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీలో ప్రతిభను చాటిన మేధా కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు



**నర్సంపేట, డిసెంబర్ 2 (నినాదం న్యూస్ ):** హన్మకొండ లోని జక్రియా ఫంక్షన్ హల్ లో ఈ నెల 1న బిఎంఆర్ కరాటే దూ -మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీలో కాజిపేటకు చెందిన మేధా కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు పథకాలతో పాటు ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించి ప్రతిభను చాటారు. 2వ జాతీయ స్థాయి లెవెల్ ఓపెన్ కరాటే కుంగ్ -పూ ఛాంపియన్ షిప్ -2024 పోటీలో స్కూల్ నుంచి 16 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో 7గురు బంగారు పథకాలు, ముగ్గురు సిల్వర్, 6 గురు బ్రాంజ్ పథకాలు సాధించారు. పథకాలతో పాటు ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డా. వి. మధుకర్ రెడ్డి అభినందించారు.

## తెలంగాణ మలి దశ ఉద్యమ తొలి అమరుడు భూక్యా ప్రవీణ్



**డోర్నకల్/మరిపెడ డిసెంబర్ 01 (నినాదం న్యూస్) :** మలి దశ ఉద్యమంలో భాగంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనతోనే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని,మా నీళ్ళు,మా నిధులు మాకే కావాలని కోటి ఆశలతో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నడుం బిగించి దీక్షలు ధర్నాలు రాస్తారోకోలు,లాంటి ఎన్నో కార్యక్రమాలలో పాల్గొని.అసువులు బాసిన భూక్య ప్రవీణ్ నాయక్ త్యాగాన్ని గుర్తుచేసుకొని ఆయన వర్ధంతి సందర్భంగా లంబాడీల ఐక్యవేదిక డోర్నకర్ నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జి బాణోత్ ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో మరిపెడ మండల కేంద్రంలో నిర్వహించిన. కార్యక్రమంలో పాల్గొన్న లంబాడీల ఐక్యవేదిక ముఖ్య సమన్వయకర్త గుగులోత్ రమేష్ నాయక్,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోత్ ప్రవీణ్ నాయక్ 2009 సంవత్సరంలో అప్పటి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్ర శేఖర్ తెలంగాణ సాధన కోసం ఆమరణ నిరహార దీక్ష ను మొదలు పెట్టడం జరిగింది.దాంతో ఉలిక్కిపడిన అప్పటి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం దానిని అణిచి వేయడానికి, కల్వకుంట చంద్ర శేఖర్ రావు దీక్ష స్థలం నుండి అరెస్టు చేసి ఖమ్మం జైలుకు తరలించడం జరిగింది.గుగులోత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ మనం ఈరోజు అమరుడు భూక్య ప్రవీణ్ నాయక్ చేసిన త్యాగనికి గుర్తుచేసుకొని స్మరించుకోవాల్సిన,అవసరం ఉందని. పేర్కొన్నారు. ఒక బంజారా బిడ్డగా ఒక తెలంగాణ బిడ్డగా ఆయన కలలు కన్నా తెలంగాణ ఇంకా ఈ రాష్ట్రంలో రాలేదని మేము భావిస్తున్నమన్నారు... అప్పటి ఆంధ్ర పెత్తందారుల చేతుల నుంచి ఈరోజు మరల రెడ్డి దొరలు, వెలమ దొరల చేతిలో బందీ అయిందన్నారు.తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి పల్లె ప్రకృతి వనాలు, హరితహారాల పేరిట, రైతు వేదికల పేరిట,, ప్రాజెక్టుల పేరు మీద, పరిశ్రమల పేరు మీద ఇతర కారణాలను భుచిగా చూపించి గిరిజన బంజారా వ్యవసాయ రైతుల భూములను లాక్కొవడం జరిగింది.. ఉన్న కొద్దీ భూమి కూడా ప్రభుత్వం లాక్కోవడంతో పొట్టతిప్పల కోసం కపట్టణాలకు వలస వెళ్లి అడ్డ కూలీలుగా జీవనం సాగిస్తున్నారన్నారు.

## అక్రమ పట్టాను రద్దు చేయాలని అదనపు కలెక్టర్‌కు వినతి



**ములుగు ప్రతినిధి(నినాదం న్యూస్):** ములుగు మండలంలోని 100 42 సర్వే నంబర్లలో అక్రమ పట్టాను రద్దు చేసి గిరిజనలకు న్యాయం చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండి అంజాద్ పాషా జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. గత 45 సంవత్సరాల నుండి గిరిజన ఇతర పేద ప్రజలు ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూమ్ నిర్మించుకొని నివాసం ఉంటున్నారని ఈ ప్రభుత్వ భూమిని హాట్కర్ కిరణ్ అనే అతను అక్రమంగా పట్టా చేసుకొని రైతు భరోసా రైతు భీమాను వర్తింప చేసుకుంటున్నారని పేర్కొన్నారు. పేదలు నివాసం ఉంటున్న ప్రభుత్వ భూమిని అక్రమంగా పట్టా చేసుకున్న అట్కర్ కిరణ్ పట్టాను రద్దు చేసి పేద ప్రజలకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు భూక్యాపరం సింగ్ లూనావత్ సాంబు నాయక్, పోలిశెట్టి మహేందర్, జాటోత్ కొమ్మల్ హాట్కర్ హేమలాల్, భూక్య పద్మ, పాడియా లక్ష్మి, కుర్ర వీరమ్మ, హాట్కర్ సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అన్నదాన కార్యక్రమం...


## 50 రోజులపాటు కొనసాగిన అన్నదానం

**-దేవాలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు**



**కోదాడ (అనంతగిరి) డిసెంబర్ 2 (నినాదం న్యూస్):** 50 రోజులపాటు నిరంతరం ఎటువంటి ఆటంకాలు లేకుండా అన్నదాన కార్యక్రమం దాతల సహకారంతో కొనసాగిందని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప దేవాలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు పేర్కొన్నారు. సోమవారం 50వ రోజు అన్నదాన కార్యక్రమం కొనసాగింది. ఈ అన్నదాన కార్యక్రమంలో దాతలుగా అనంతగిరి వాస్తవ్యులు దుర్గాప్రసాద్ ,పద్మావతి దంపతులు వ్యవహరించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ వాసు మాట్లాడుతూ... కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా అయ్యప్ప మాల ధరించిన స్వాములకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ఉండాలని ఉద్దేశంతో దేవాలయ సన్నిధిలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి ఏడాది చేస్తున్న అన్నదాన కార్యక్రమానికి దాతల నుండి అపూర్వ స్పందన లభిస్తుందని వారు గుర్తు చేశారు. 50 రోజుల పాటు దాతల సహకారంతో అన్నదానం నిర్విఘ్నంగా కొనసాగిందని, సహకారం అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆయన ధన్యవాదాలు తెలిపారు. దేవాలయ అభివృద్ధిలో భాగంగా భవిష్యత్తులో దాతల సహకారం తప్పనిసరిగా అవసరం ఉంటుందని, ప్రతి ఒక్కరూ దేవాలయ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు. అనంతరం ఎనిమిది వందల అయ్యప్ప మాలదారులు ఇరుముడితో శబరిమల బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ఐతనబోయిన వెంకటేశ్వర్లు, కొండపల్లి కిషన్ రావు, వేనేపల్లి నారాయణరావు, దామోదర్ రావు, నల్లచర్ల రామకృష్ణ, గాదం లింగయ్య, గాదం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## క్రాంతి ఫౌండేషన్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు



**కోదాడ ,డిసెంబర్ 2 (నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలోని క్రాంతి ఫౌండేషన్ పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాపోలు శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయ వేషధారణలో పాఠ్యాంశాలు బోధించే తీరును వారు ప్రశంసించారు. నైతిక విలువలు నేర్చుకొని విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి నియోజకవర్గ విజయోత్సవాల కోఆర్డినేటర్‌గా సొంటి రెడ్డి పున్నారెడ్డి

**- మాజీ మంత్రి షబ్బీర్ అలీతో సలహాలు సూచనలు తీసుకున్న పున్నారెడ్డి**



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 2 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి పరిపాలన ఏర్పడి మొదటి సంవత్సరం విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలు రాష్ట్రమంతా ఘనంగా నిర్వహించుటకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. ఈ సందర్భంగా కామారెడ్డి నియోజకవర్గానికి కోఆర్డినేటర్‌గా టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొద్దిలాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డిని ప్రభుత్వాన్ని నియమించిందిలన విజయోత్సవాల సందర్భంగా మాజీ మంత్రి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఓబీసీ ప్రభుత్వ సలహాదారులు, కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ షబ్బీర్ అలీని సొంటి రెడ్డి పున్నారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి మొదటి సంవత్సర ప్రజాపాలన విజయవత్సవాలపై ఆయన సలహాలు సూచనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లాల్ మహమ్మద్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అన్వర్, రాజ్ కుమార్, పవన్, మర్లింగా తదితరులు పాల్గొన్నారు.

## జీడిమెట్ల ఆర్టీసీ డిపోలో వనభోజన మహోత్సవాలు

**- వనభోజనాలకు డిపో ఉద్యోగులందరూ విధిగా పాల్గొనాలి**
**- డిపో మేనేజర్ ఆంజనేయులు**

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 2 (నినాదం న్యూస్ )**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల లోని ఆర్టీసీ డిపోలో డిసెంబర్ 3వ 4వ తేదీలు మంగళ, బుధవారాలలో డిపోలో ఘనంగా వరభోజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ ఆంజనేయులు తెలిపారు. డిపోలో పనిచేస్తున్న అన్ని వర్గాల ఉద్యోగులు కార్మికులు విడుదలవారీగా డిపో అధికారులు సూచన మేరకు వనభోజన కార్యక్రమంలో పాల్గొనాలని డిపో మేనేజర్ సూచించారు. ఆర్టీసీ సిబ్బంది ప్రతినిత్యం తమ విధుల్లో ఊపిరి శిలపని విధంగా అలసట అనుకోకుండా, ప్రయాణికులతో ఎంతో ఓర్పు నేర్పుతో వారి మనసులను గెలుచుకుంటూ నిర్విరామంగా విధులు నిర్వహించే సిబ్బందికి ఒక రోజైనా అందరితో కలిసి ఆనందంగా గడిపేందుకు ఆర్టీసీ యాజమాన్యం సహకారంతో వనభోజన రెండు రోజులు ఏర్పాటు చేస్తున్నట్లు డిపో మేనేజర్ ఆంజనేయులు వివరించారు. వనభోజన కార్యక్రమం ఏర్పాటు చేస్తే ఉద్యోగస్తులు సిబ్బంది అందరూ ఏకకాలంలో పాల్గొనడం సాధ్యం కానందున రెండు రోజులు వరభోజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అధికా రుల సూచనల మేరకు సిబ్బంది ఈ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా డిపో మేనేజర్ కోరారు.

## సిఎం సహాయనిధి పేదలకు గొప్పవరం

**- కొలన్ హన్మంత్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 2 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన చెక్కులను మంజూరు పత్రాలను బాధితులకు, వారి కుటుంబ సభ్యులకు కొలను హనుమంత రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000ల సీఎం సహాయనిధి నుండి మంజూరి చేయించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి 126,132 డివిజన్ల లోని చెందిన వాసులు దేవర నర్సింహా, కానరామ్ లకు రూ 60,000 ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక సహాయం మంజూరైనట్లు పేర్కొన్నారు. అర్హులైన వారందరూ ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని, పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దులపల్లి పిఎస్‌సిఎస్ చైర్మన్ గరిష్యే రాజు, డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్, జేమ్స్, కొంపల్లి మున్సిపాలిటీ పిఎసిఎస్ చైర్మన్ రాజు, మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, పండరి రావు, బైరి ప్రశాంత్ గౌడ్, గణేష్, సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, ఎండి. లాయక్, బుయ్యని శివ, సంతోష్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగి రెడ్డి, బాల్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, నరేందర్ రెడ్డి, పుల్లెం రాజు, అజయ్, రజాక్, బాలాజీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి : సిపిఎం

**- మండల కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 2 (నినాదం న్యూస్)**
సిపిఎం పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతుబజార్ నుండి ఉషోదయ టవర్స్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్ మాట్లాడుతూ పేద ప్రజల, కార్మికుల అసంఘటిత రంగాల కార్మికుల తరపున పోరాటం చేస్తున్న సిపిఎం జిల్లా మహాసభలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. కుత్బుల్లాపూర్ ప్రాంతంలో పార్టీ ఆధ్వర్యంలో ఇల్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, రెండు పడక గదుల ఇల్లు స్థానికులకు కేటాయించాలని గతంలో పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించి ప్రభుత్వ నిర్బంధాన్ని కూడా లెక్కచేయకుండా జైళ్లకు వెళ్లడానికి కూడా సిద్ధ పడి సూరారం, గాజులరామారం, మెట్టుకానిగూడలో ఉన్న ప్రభుత్వ స్థలాలను అన్యాక్రాంతం కాకుండా ప్రజల అవసరాలకు ఉపయోగపడే విధంగా పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించి సాధించామన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న భూకబ్జాదారులు, నాయకుల మీద బెదిరింపులు దాడులకు కూడా వెనకాడ కుండా భూ పోరాటం నిర్వహించి రాజీవ్ గృహకల్ప, ఇందిరమ్మ ఇండ్లు సాధించిన ఘనత సిపిఎం పార్టీదీ అని అన్నారు. పేదల పక్షాన పోరాడే భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పసుల అంజయ్య, రావుల స్వాతి, ఈ దేవదానం బి సత్యం డి కరుణాకర్, ఎండి జాకీర్ హుస్సేన్, పార్టీ సీనియర్ నాయకులు పి శంకర్, పార్టీ సభ్యులు ఆరిఫ్ బాబా, ఎస్కే ఖలీల్, మల్లారెడ్డి, కే శీను యాదవ రెడ్డి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




## బాచుపల్లి తెలుగు విశ్వవిద్యాలయ అభివృద్ధికి పూర్తి సహకారం

**- విద్యార్థులకు విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి కలిగించాలి**
**- మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 2 (నినాదం న్యూస్)**
బాచుపల్లి తెలుగు విశ్వవిద్యాలయ అభివృద్ధి సాధిస్తాం అని ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 39వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు, అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డిలతో కలిసి ముఖ్య అతిథులుగా హాజరైనారు. అనంతరం బాచుపల్లి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ ప్రాంగణం, భవన సముదాయంను ప్రారంభించారు. విద్యార్థుల సాంప్రదాయ వేష ధారణ, వివిధ చిత్ర కళలను అతిథులందరూ వీక్షించి వారికి అభినందనలు తెలిపారు. వేదికపై విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ వెలుదండ విశ్వవిద్యాలయంలో నెలకొన్న చేపట్టవలసిన అభివృద్ధి పనులను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. విద్యార్థులకు కావలసిన శాస్త్ర సాంకేతిక అభివృద్ధికి సహకరించాలని, విశ్వవిద్యాలయంలో చదువుతున్న విద్యార్థులకు కోరారు. అందుకు స్పందించిన ముఖ్య అతిథి మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ బాచుపల్లిలోని తెలుగు విశ్వవిద్యాలయ అభివృద్ధికి సమన్వయంతో అందుకు పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. తెలుగు విశ్వవిద్యాలయ సర్వతోముఖాభివృద్ధికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు సమకూర్చుతామని హామీ ఇచ్చారు. విశ్వవిద్యాలయంలో చదువుతున్న విద్యార్థులకు విద్యుత్ తో పాటు నైపుణ్యాభివృద్ధి ఆచార్యుల బృందం కంకర బద్ధులై సహకరించాలని సూచించారు. శాంతా బయోటెక్నిక్ వ్యవస్థాపకులు పద్మభూషణ్ డాక్టర్ కోడూరు ఈశ్వర్ వరప్రసాద్ రెడ్డికి లక్ష రూపాయల నగదుతో పాటు విశ్వవిద్యాలయం పురస్కారాన్ని మంత్రి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ



బాచుపల్లి లో ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించుటకు ప్రభుత్వము పూర్తి సహకారం అందిస్తుందన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు విశ్వవిద్యాలయంలో తెలుగు సాహిత్యం,లలిత కళలు,సాంస్కృతిక రంగాలలో విశేషంగా కృషి చేసిన తెలుగు ప్రముఖులకు తెలుగు యూనివర్శిటీ ప్రతి సంవత్సరం విశిష్ట పురస్కారంతో సత్కరించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అందులో భాగంగానే సాంస్కృతిక విభాగం నుండి ఈసారి శాంత బయో టెక్నిక్స్ వ్యవస్థాపకులు పద్మభూషణ్ డాక్టర్ కోడూరు ఈశ్వర వరప్రసాద్ రెడ్డికి మంత్రి చేతుల మీదుగా పురస్కారాన్ని అందించడం సంతోషంగా ఉన్నదని పేర్కొన్నారు. ఈశ్వర వరప్రసాద్ రెడ్డి సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రంగంలో చేసిన విశిష్ట కృషికి కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డుతో సత్కరించిందని తెలిపారు. తెలుగు భాషా సంస్కృతులపై అపారమైన అభిమానం,భారతీయ సంస్కృతిపై విశేషమైన అవగాహన కలిగిన వ్యక్తి అని, వారి మార్గదర్శక ప్రయత్నాలకు శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ,గీతం, విజ్ఞాన్ వంటి పలు యూనివర్సిటీల నుండి గౌరవ డాక్టరేట్ అందుకున్నారని,వారి ప్రయాణం ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శప్రాయంగా నిలవాలని కోరుకుంటూ కోడూరు ఈశ్వర వరప్రసాద్ రెడ్డి ని శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందించి హృదయ పూర్వక అభినందనలు,శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వెలుదండ నిత్యానంద రావు,రిజిస్ట్రార్ హనుమంతరావు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణంరాజు,అసిస్టెంట్ డైరెక్టర్ రింగు రామమూర్తి,మాజీ వైస్ చాన్సలర్లు,అధ్యాపక బృందం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సాబేర్ అలి,కార్పొరేటర్ చిట్ల దివాకర్,కోఆప్షన్ సభ్యులు తలారి వీరేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి,సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి,ఆయా డివిజన్ సీనియర్ నాయకులు,యువ నాయకులు,ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.









## వినతి పత్రాలకే పరిమితమైన ఎమ్మెల్యే మర్రి

**- సంవత్సరం కావస్తున్న నయా పైసా తెచ్చింది లేదు**
**- కార్పొరేటర్లు సీనియర్ నాయకుల ఆరోపణ**

**అల్వాల్, డిసెంబర్ 2(నినాదం న్యూస్)**
మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఆనంద్ బాగ్ క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ కార్పొరేటర్ సీనియర్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్లు సీనియర్ నాయకులు మాట్లాడుతూ మర్రి రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొంది సంవత్సర కాలమైన మర్రి రాజశేఖర్ రెడ్డి ఒక నయాపై అభివృద్ధి చేయలేదని కేవలం వినతి పత్రాలకే పరిమితమయ్యారని తను చేసిన పని ఏమిటో శ్వేత పత్రం విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్లు నాయకులు డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తెచ్చిన నిధులతోనే కొబ్బరికాయలు కొడుతూ తానే అభివృద్ధి చేస్తున్నానని చెప్పుకుంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటున్నారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మౌలాలి కమాన్ ఆర్ యు బి పనులు తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తెచ్చిన నిధుల తోటే కాకుండా ఇప్పుడు సంవత్సరంలో



సుమారు రూ.21 కోట్లు అభివృద్ధి పనులకు మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు సహకా రంతో తాను సాంక్షన్ చేయించడం జరిగింది తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, రాజ్ జితేంద్రనాథ్, సీనియర్ నాయకులు బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జి ఎన్ వి సతీష్ కుమార్,బీకే శ్రీనివాస్, పిట్టల శ్రీనివాస్, లక్ష్మీకాంత్ రెడ్డి, ఎస్ ఆర్ ప్రసాద్, బాబు, సత్యనారాయణ, రాందాస్ సంతోష్ ముదిరాజ్, నరేందర్ గౌడ్, సయ్యద్ మబ్బు, ఫరీద్, అధ్యక్షులు సంపత్ గౌడ్ వైనాల ప్రవీణ్, వినోద్ యాదవ్, ఇందిరా ప్రియదర్శిని ఆశ చెన్నారెడ్డి, చంద్రకాంత్ ఇస్త్రారి, కన్న, సిరిగిరి రాజు, బాలరాజు యాదవ్ ఆగమయ్య, వెంకటేశ్వరరావు, ఫారుక్, మంద భాస్కర్, చందు, తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండుగగా 18 కలశాల మహా పడిపూజ

**- కొలను శ్రీనివాస్ రెడ్డి గురుస్వామి కుటుంబ సభ్యులతో కలిసి మహా పడిపూజ**

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 2 (నినాదం న్యూస్)**
మాన్యశ్రీ అరుణ్ గురు స్వామి దివ్య కరకమలములచే కొలన్ శ్రీనివాస్ రెడ్డి గురుస్వామి (18వ మాలాధారణ) 18 కలశాల మహా పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కూకట్పల్లిలోని వివేకానంద నగర్ కాలనీ లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో కొలను శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సమేతంగా సతీమణి కార్పొరేటర్ కొలను తేజశ్రీ, కుమారులు తరుణ్ రెడ్డి, రిత్విక్ రెడ్డితో కలిసి ఈ మహా పడి పూజా పూజలు నిర్వహించారు. ఈ మహా పడి పూజా మహోత్సవానికి కూకట్పల్లి, కుత్బుల్లాపూర్ ప్రాంతాల నుంచి అయ్యప్ప మాల ధార భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుతూ స్వామివారి ఆశీస్సులు పొందారు.









## నిజాంపేట్ రాజీవ్ గృహ కల్పకు బస్సు సౌకర్యం

**- కాంగ్రెస్ ప్రజాపాలన సంబరాలలో భాగంగా కల్పించిన కొలన్ హన్మంత్ రెడ్డి**

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 2 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ గృహ కల్ప వాసులు గత 10 సంవత్సరాలుగా బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గత ప్రభుత్వంలో ఎంతోమంది నాయకులకు విజ్ఞప్తి చేసిన పట్టించుకూలేదని కొలను హనుమంత రెడ్డిని కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల బాధలను విన్న వెంటనే కొలను హనుమంత రెడ్డి కూకట్ పల్లి ఆర్టీసీ డిపో మేనేజర్‌తో మాట్లాడి బస్సు సౌకర్యం కలిపించించారు. సోమవారం రాజీవ్ కనకాల నుండి వివిధ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు కొలను హనుమంత రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్బంగా కాలనీ వాసులు కొలను హనుమంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ హయంలో నిర్మించిన రాజీవ్ గృహ కల్ప కాలనీకి మల్లి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన సంబరాలలో బస్సు సౌకర్యం కలిగినందుకు ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వ చౌక దారుల దుకాణం సందర్శించి గడిచిన మొదటి సం.. లో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన ఎలా ఉన్నదని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మైనారిటీ అధ్యక్షులు అంజద్, లక్ష్మణ్, ప్రభాకర్ రెడ్డి, రాంచందర్ నాయక్, రవి, మర్తమ్మ కాలనీ వాసులు పాల్గొన్నారు.



## లగచర్ల ఘటనలో మరో నలుగురు లొంగుబాటు

**- వైద్య పరీక్షలు నిర్వహించి జైలుకు పంపిన పోలీసులు**



**కొడంగల్ డిసెంబర్ 2(నినాదం న్యూస్)**
గతనెల11న లగచర్ల లో జరిగిన ఘటనలో మరో నలుగురు నిందితులు సోమవారం కొడంగల్ కోర్టులో లొంగిపోయారు. ఘటన జరిగి నేటికీ 23 రోజులు గడిచినప్పటికీ, పోలీసుల గాలింపుల్లో పోలీసుల చేతికి అందకుండా పరారీలో ఉన్న వీరు సోమవారం ఉదయం స్వయంగా కోర్టుకు వచ్చి న్యాయమూర్తి ముందర లొంగిపోయారు. పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి,కొడంగల్ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స లు నిర్వహించి జైలుకు తరలించారు. లొంగిపోయిన వారిలో హకీంపేట గ్రామానికి చెందిన శివకుమార్, హన్మంతు, రాంచందర్,రోటిబండా తాండకు చెందిన లోక్యనాయక్ ఉన్నారు. ఇప్పటికీ జైలుకు వెళ్లిన వారి సంఖ్య 33కు చేరింది.

## రాష్ట్రంలో తక్షణమే రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ చేపట్టాలి

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ రహీం**

**కొడంగల్ డిసెంబర్ 2(నినాదం న్యూస్)**



ఉపాధి హామీ కూలీలు మరియు వ్యవసాయ కార్మికుల పట్ల కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కూడా కక్ష సాధింపు ధరణి అవలంబిస్తున్నాయని కొడంగల్ సిపిఐ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అబ్దుల్ రహీం అన్నారు. ప్రజలు ఉపాధి లేక ఆకలితో అలమటిస్తుంటే ప్రధాని నరేంద్ర మోడీ ఉపాధి హామీ కేటాయించే నిధులు తగ్గించడంతోపాటు ఉపాధి హామీ చట్టాన్ని నీరు కారుస్తున్నారని అన్నారు మతం పేరుతో దేశ ప్రజలను విడదీస్తూ ఓటు బ్యాంకు రాజకీయానికి పాల్పడుతున్నారని దేశంలో సుడో మతవాదుల ప్రాబల్యం పెరుగుతుంది అని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకుంటే పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు చేస్తామని హెచ్చరించారూ ముఖ్యంగా గత పది సంవత్సరాలుగా తెలంగాణ ప్రజలు నూతన రేషన్ కార్డులు పొందలేదనీ, తెలంగాణ ప్రజలకు కనీసం ఈ ప్రభుత్వమైనా తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేస్తుందని ఎంతో ఆశగా ఎదురు చూస్తుంటే, ప్రభుత్వం రోజుకు రోజు వాయిదా వేస్తున్నారు తప్ప రేషన్ కార్డుల ప్రక్రియ ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదనీ, తొందరగా రేషన్ కార్డులు మొదలు పెట్టాలని అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం అందేలా చూడాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అబ్దుల్ రహీం విజ్ఞప్తి చేశారు.

## అభాగ్యునికి ప్రవీణ్ సేవలు

**కొడంగల్ డిసెంబర్ 2(నినాదం న్యూస్)**
కొడంగల్ పట్టణంలో కొన్ని సంవత్సరాలుగా అనాథగా తిరుగుతున్న వృద్ధుడికీ అమ్మనాన్న ఫౌండేషన్ నిర్వాహకులు ప్రవీణ్ చేరదీసి సేవలు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఉన్న అనాథ వ్యక్తి పెరిగిన జుట్టు, గడ్డం, మాసిపోయిన బట్టలతో ఉన్న అతడికి, హేర్ కటింగ్, సేవింగ్ చేసి స్నానం చేయించి నూతన వస్త్రాలు కట్టించారు. గాయంతో ఉన్న అతడికి చికిత్స చేశారు.అనాథల పట్ల తన అభిమానాన్ని చాటుకుంటూ ఇది వరకు చాలా మంది కి తనవంతు సేవలు చేశారు ప్రవీణ్.

# ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

## -ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించిన వైద్య సిబ్బంది

**జమ్మికుంట, డిసెంబర్ 2 (నినాదం న్యూస్):**



జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అర్బన్ జమ్మికుంట లో డాక్టర్ రాజేష్ కుమార్ డాక్టర్ మొలుగు చందన గార్ల ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలో సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీని వైద్య సిబ్బంది చే నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ మొలుగు చందన మాట్లాడుతూ, ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని, ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు అందరూ కృషి చేయాలనీ అన్నారు. హెచ్ ఐ వి వైరస్ మానవ శరీరంలో రోగనిరోధక శక్తిని తగ్గిస్తుంది అన్నారు. అసురక్షిత శృంగారం వలన, కలుషితమైన రక్తం ఎక్కించడం వల్ల, కలుషిత సిరంజిలు, సూదులు వాడటం వల్ల ఈ వైరస్ ఒకరి నుండి ఇంకొకరికి వ్యాపిస్తుంది అన్నారు. మన భారత దేశంలో 5 వ స్థానంలో మన తెలంగాణ రాష్టం ఉంది అన్నారు. అన్ని పాఠశాలలో, జూనియర్ కళాశాలలో మరియు డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఎయిడ్స్ వ్యాధి గ్రాస్తులపై వివక్ష చూపరాధన్నారు. ఈ కార్యక్రమములో డాక్టర్ రాజేష్ కుమార్, డాక్టర్ మొలుగు చందన, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్స్ అరుణ, సదానందం, రత్న కుమారి, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, అర్బన్ ఏ ఎన్ ఎం లు అర్బన్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# పద్మనాయక ఫంక్షన్ హాల్ కోసం కబ్జాచేసిన భూమిని ప్రభుత్వం స్వాదీనం చేసుకోవాలి

- స్వాదీనం చేసుకున్న భూమిని గురుకులాలు, హాస్టల్స్ విద్యార్థుల కోసం కేటాయించాలి
- అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్

**కరీంనగర్, డిసెంబర్ 2(నినాదం న్యూస్ ):**



ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి పద్మనాయక పంక్షన్ హాల్స్ పై పిర్యాదు చేయడం జరిగింది. అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ పద్మనా యక పంక్షన్ హాల్స్ ఏలాంటి నిర్మాణ అనుమతులు లేవని ఆరోపించారు. దీనపై రెవిన్యూ, నగరపాలక సంస్థ అధికారు లతో ఈ భూమి పై సమగ్ర విచారణ చేయగలణి డిమాండ్ చేశారు. ఒకవేళ ప్రభుత్వ భూమి అని తెలితే తక్షణమే ఈ భూమిని అద్దె భవనాలల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకు లాలకు, హాస్టల్స్ విద్యార్థులకు స్వంత భవనాల కోసం కేటాయించాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఉన్న పద్మనాయక ఫంక్షన్ హాల్ లు గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిని అక్రమించుకొని ఫంక్షన్ హాల్స్ నిర్మించుకున్నారని ఆరోపించారు. ఈ ఫంక్షన్ హాల్ కు నగరపాలక సంస్థ నుండి ఎలాంటి నిర్మాణ అనుమతులు లేవు. ప్రభుత్వ భూమిని కొన్ని సంవత్సరాలు గా కబ్జా చేసి అక్రమంగా నిర్మాణం చేస్తున్న ఫంక్షన్ హాల్ లకు రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ నిధుల నుండి 30లక్షలు కేటాయించడం అన్యాయం అన్నారు. తక్షణమే ఈ నిధులను వెనక్కు తీసుకోవాలని కోరారు. పద్మనాయక ఫంక్షన్ హాల్స్ కు మూడు హాల్స్ ప్రభుత్వ నిబంధనలు ప్రకారం మూడు హాల్స్ కు పార్కింగ్ స్థలం లేదు. ఫంక్షన్ హాల్కు పర్మిషన్, పార్కింగ్ స్థలం, ఫైర్ సేఫ్టీ వంటివి ఏమి లేవని అన్నారు. కానీ ఇవి ఏవి పట్టించుకోకుండానే ప్రభుత్వ యంత్రాంగం ప్రభుత్వం నుండి వచ్చిన నిధులు కేటాయించి పునరుద్ధరణ పనులు చేపట్టడం పట్ల అధికారుల తీరు పై అనేక అనుమానాలు వస్తున్నాయిణి అన్నారు. పద్మనాయక ఫంక్షన్ హాల్స్ నిర్మాణం అనుమతులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పద్మనాయక ఫంక్షన్ హాల్స్ పై రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో సమగ్ర విచారణ చేయించాలని , ప్రభుత్వ భూమి అని తేలితే తక్షణమే ఆ భూమిని జిల్లాలో అద్దె భవనాలల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ గురుకులాలకు లేదా హాస్టల్స్ కు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ప్రశాంత్ కుమార్, బద్రినేత, నాయకులు మహేష్, రాము పాల్గొన్నారు.

# బెజ్జంకిలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ

**కరీంనగర్, డిసెంబర్ 2(నినాదం న్యూస్ ):**




మానకొండూరు నియోజకవర్గం బెజ్జంకి మండల కేంద్రంలో నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ విస్తృతంగా పర్యటించారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రజా విజయోత్సవాలలో భాగంగా తెలంగాణ మోడల్ స్కూల్లో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో పాల్గొని 2కె రన్ ప్రారంభించారు.మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో గతంలో ఇచ్చిన హామీ మేరకు అసంపూర్తిగా ఉన్న డార్మెటరీ హాల్ నిర్మాణానికి 24 లక్షల నిధులతో చేపట్టిన పనులను ప్రారంభించారు.బెజ్జంకి మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డుపై సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల వర్షాకాలంలో రోడ్డుపై నీరు నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారు.గత వర్షాకాల సమయంలో డ్రైనేజీ వ్యవస్థ శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని ఇచ్చిన హామీ మేరకు డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు.డ్రైనేజ్ నిర్మాణ పనుల కోసం ఇరిగేషన్,రెవెన్యూ,పంచాయతీరాజ్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయి పర్యటన చేశారు ఆతి త్వరలోనే డ్రైనేజీకి ప్లానింగ్ చేసి పనులు ప్రారంభిస్తామన్నారు.

# స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

## -బ్రహ్మోత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట, డిసెంబర్ 2 (నినాదం న్యూస్):**



శ్రీ దుబ్బ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మినీ కొ మ ర వె ల్లి గా పేరుగాంచిన జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ దుబ్బ మల్లికార్జున స్వామి ఆలయంలో సోమవారం ప్రారంభమైన బ్రహ్మోత్సవాలకు హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. బ్రహ్మోత్సవాలకు హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కాగా ఆలయ అధికారులు పూజారులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.జాతరలో నిర్వహించిన మల్లన్న స్వామి కళ్యాణమోత్సవ కార్యక్రమంలో పెద్దపట్నంలో పాల్గొని భక్తులతో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.జాతర ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పోల్నేని సత్యనారాయణ రావు, జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, పోడేటి రామస్వామి, మల్లికార్జున్, పర్లపల్లి రమేష్, ఆలయ అధికారులు పూజారులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం

# కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం

- ప్రజా ప్రభుత్వంలో సకల జనులు సంబరంగా ఉన్నారు
- రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆనందాన్ని వ్యక్తం చేసిన లబ్ధిదారులు
- పలు కూడళ్ళలో ప్రజాపాలన విజయోత్సవాలకు హాజరైన సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, డిసెంబర్ 02(నినాదం న్యూస్ ):**

ప్రజా ప్రభుత్వంలో సకల జనులు సంబరంగా ఉన్నారని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.నగరంలోని శాతవాహన యూనివర్సిటీ ఎదుట మహాత్మా జ్యోతిబాపూలే చౌరస్తా వద్ద, నాకా చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఏడాది ప్రజా పాలన విజయోత్సవ సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరై.. కాంగ్రెస్ పార్టీ జెండాలను ఆవిష్కరించి స్థానికులు లబ్ధిదారులతో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాలు ప్రజలను మోసం చేసి లక్షల కోట్ల అప్పులు మిగిల్చిన బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం నుండి విముక్తి లభించి ప్రజా పాలన వచ్చి ఏడాది అవుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు ప్రజలతో మమేకమై ఈ సంబరాల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. 500 కు గ్యాస్ సిలిండర్ వస్తుందా, బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారా, 200 యూనిట్ల లోపు వినియోగించుకున్న లబ్ధిదారులకు గృహ జ్యోతి వస్తుందా, కులగణన సక్రమంగా జరుగుతుందా అని ప్రజలను తాము అడిగితే.. సంతోషం వ్యక్తం చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ తాము తమకు సకాలంలో అందుతున్నాయని, ఆనందంగా చెప్పడంపై రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని, ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన పాపాలను కడుగుతూ ప్రజలకు ఆమోదయోగ్యమైన ప్రజాపాలనను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందిస్తుందన్నారు. నగరవ్యాప్తంగా కలియతిరిగి ప్రజలను కలుస్తూ.. వారికి అందుతున్న సంక్షేమ పథకాలపై ఆరా తీస్తూ సంబరాలను నిర్వహిస్తామన్నారు. తాము వెళ్లిన చోటల్లా ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని, స్వచ్ఛందంగా ప్రజలు సంబరాలు పాల్గొంటున్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు తమకు బేషుగ్గా అందుతున్నాయని, ప్రజా పాలనను అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ రాబోయే 20 సంవత్సరాల పాటు అధికారంలో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. ఎండి తాజ్, కొరివి అరుణ్ కుమార్,సమద్ నవాబ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,డివిజన్ ల బాధ్యులు అస్తపురం రమేష్, మల్లికార్జున్, తిరుమల,రజిత రెడ్డి,కమ్రొద్దిన్, షేక్ శేహెన్ష,సిరాజొద్దిన్,బషీర్, మహమ్మద్ భారీ, షబానా మహమ్మద్,నదిం,జాఫర్ , ఇమామ్,స్వప్న,గన్ను మహేందర్ రెడ్డి,కిరణ్ రెడ్డి,వాడే వెంకట్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన దుబ్బ మల్లన్న స్వామి జాతర





- దేవాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన వొడితల ప్రణవ్
- వైభవంగా పెద్దపట్నం,కళ్యాణ కార్యక్రమాలు.
- ఘనంగా స్వాగతం పలికిన అధికారులు,నాయకులు

**జమ్మికుంట, డిసెంబర్ 2 (నినాదం న్యూస్):**

అత్యంత మహిమ కలిగిన కోరిన కోర్కెలు తీర్చే,మినీ కొమరవెల్లిగా పేరుగాంచిన దుబ్బ మల్లన్న ఆలయాన్ని దర్శించుకోవడం ఆనందంగా ఉందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం రోజున జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారంలో గల దుబ్బ మల్లన్న ఆలయంలో జరిగే పెద్దపట్నం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు,నాయకులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని త్వరలోనే ఆలయ కమిటీలు నియమించి దేవాలయల అభివృద్ధికి మరింత తోడ్పాటును అందిస్తామని అన్నారు.ఇటీవల వేములవాడకు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన నిధులే ఇందుకు నిదర్శనమని అన్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా మార్చడానికి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకెళ్తానని ఆయన ఎంతో మహిమగల దుబ్బ మల్లన్న స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయడం ద్వారా భక్తుల కోరికలు నెరవేరుతాయని ఇక్కడి వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉందని ఆయన అన్నారు. ఆలయంలో వేసిన పెద్దపట్నం అందరినీ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరి సదానందం దేశిని కోటి ఎర్రం సతీష్ రెడ్డి కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్ నాయకులు పూదరి శివకుమార్ గౌడ్ పింగళి రాకేష్ పాతకాల అనిల్ ముద్దమల్ల రవి సలీం సీనియర్ నాయకులు పాపిరెడ్డి మాధవరావు ఆలయ అర్చకులు ఒగ్గు పూజారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అందరివాడు నియోజక వర్గ ఇన్‌చార్జ్ వొడితల ప్రణవ్






**జమ్మికుంట, డిసెంబర్ 2 (నినాదం న్యూస్):**

హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ యువనేత వొడితల ప్రణవ్ సోమవారం మున్సిపల్ పరిధిలోని ధర్మారం దుబ్బ మల్లన్న స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం జమ్మికుంట పట్టణంలోని పుల్లారావు టిఫిన్ సెంటర్ వద్ద రోడ్డుపై కార్యకర్తలతో కలిసి అల్పాహారం చేశారు. అప్పటికే ప్రణవ్ అక్కడకు వస్తున్నాడని సమాచారం తెలిసిన స్థానిక నేతలు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో అక్కడకు చేరుకున్నారు. అందరినీ పేరుపేరునా పలకరిస్తూ వారితో ఆప్యాయంగా మాట్లాడుతూ అందరితో కలిసి అల్పాహారాన్ని స్వీకరించారు. అనంతరం అక్కడే ఉన్న గో ఆశ్రమంలో ఆవులను చూసి వాటికి అరటి పండ్లను అందించారు. ఏమాత్రం గర్వం లేకుండా అంతా తనవారే అనుకుంటూ వారితో ఆప్యాయంగా మాట్లాడి కార్యకర్తల నాయకుల యోగక్షేమాలు తెలుసుకొని చిరునవ్వుతో వారికి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పొన్నగంటి మల్లయ్య దేశిని కోటి పుల్లూరి సదానందం ఎర్రం సతీష్ రెడ్డి పాతకాల అనిల్ అజయ్ గౌడ్, జగదీశ్వర్ రెడ్డి ఎర్రబెల్లి రాజేశ్వరరావు మాజీ కౌన్సిలర్ సదానందం తదితరులు ఉన్నారు.

# గురుకులాల బాట పట్టిన బిఆర్ఎస్వి నాయకులు

- -హాస్టల్లో పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి
- -సొంత భవనాల లోనే హాస్టల్లో నిర్వహించాలి
- -పలు హాస్టల్ల ను సందర్శించిన టిఆర్ఎస్వి నాయకులు




**జమ్మికుంట, డిసెంబర్ 2 (నినాదం న్యూస్) :**

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బి ఆర్ ఎస్ వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పలు గురుకులాలను హాస్టలను తనిఖీ చేసినట్లు టిఆర్ఎస్వి పట్టణ అధ్యక్షుడు కొమ్ము నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, హాస్టల్లో గురుకులాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవడానికి పట్టణంలోని కస్తూర్బా గురుకుల బాలికల పాఠశాల అలాగే మైనార్టీ బాలికల పాఠశాల సాంఘిక సంక్షేమ పాఠశాలను సందర్శించడం జరిగిందని నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా మహిళా నేత ఆకినపల్లి శిరీష అక్కడున్న విద్యార్థులతో సిబ్బందితో మాట్లాడి సౌకర్యాలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 2014వ సంవత్సరంలో కేసీఆర్ ముఖ్యమంత్రి అయినప్పటినుండి గురుకులాల సంఖ్య పెంచారని అన్ని రకాల మౌలిక వసతులు కల్పించి మెరుగైన విద్యను గురుకుల విద్యార్థులకు అందించడం జరిగిందని పారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటినుండి గురుకుల విద్యార్థులకు అరకొర వసతులు కల్పిస్తూ పౌష్టిక ఆహారం అందించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని వారు అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం లేదని వారికి ఇచ్చినటువంటి మెనూ ప్రకారం చికెన్ మటన్ బాయిల్డ్ ఎగ్స్ ను అందించడం లేదని వారు తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 886 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని అందులో 48 మంది చనిపోవడం జరిగిందని ఇది చాలా బాధాకరమని వారు తెలిపారు. ఇంత జరిగినా ఈ ప్రభుత్వం అధికారులు నిమ్మకు నీరెత్తకుండా వ్యవహరిస్తున్నారని కొన్ని పాఠశాలల్లో సిబ్బంది లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని అలాగే నీటి కొరత మరుగుదొడ్ల కొరత ఉందని వారు అన్నారు. కొన్ని పాఠశాలలో మైదానాలు లేవని గత ఐదు నెలలుగా అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న పాఠశాలలకు కిరాయి కూడా చెల్లించడం లేదని యజమానులు తమ దృష్టికి తీసుకు వచ్చినట్లు వారు తెలిపారు. ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించక పోవడం సిగ్గుచేటు అని వారు అన్నారు. వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని పిల్లలకు మెనూ ప్రకారం ఆహారం అందించాలని విద్యార్థులకు ఏదైనా సమస్య ఉంటే హెల్ప్ లైన్ నెంబర్ 8522044336 నెంబర్ కు ఫోన్ చేసి సమస్యలు వివరించాల్సిందిగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మగోరి హరీష్ యాదవ్ పాతకాల అజయ్ గురుకుల ప్రవీణ్ ఎండి రహమాన్ అఖిల్ 8వ వార్డు కౌన్సిలర్ పొన్నగంటి శ్రీలత రాష్ట్ర నాయకురాలు ఆకినపల్లి శిరీష వార్డు అధ్యక్షులు ఎండి సలీం పనికారి రమేష్ కే మల్లికార్జున తదితరులు ఉన్నారు

# బిఆర్ఎస్‌లో చేరిన యూత్ కాంగ్రెస్ నాయకుడు సాయికిరణ్ రావు

## -లండన్‌లో బిఆర్ఎస్‌లో చేరిన పలువురు ఎన్నారైలు



**కరీంనగర్, డిసెంబర్ 2(నినాదం న్యూస్ ):**

ప్రస్తుతం లండన్ లో ఉంటున్న పలువురు ఎన్నారైలు, కరీంనగర్ జిల్లాకి చెందిన కాంగ్రెస్ నాయకుడు సాయి కిరణ్ రావు తెలంగాణలోని వివిధ జిల్లాలకు చెందిన నర్సింగ రావు, పవన్ కళ్యాణ్, భరత్ రావు, హర్ష వర్ధన్ రెడ్డి, సంజయ్ రెడ్డి, నందీప్ దొగ్గల తదితర ఎన్నారైలు. ఎన్నారై బీ.ఆర్.యస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం ఆధ్వర్యంలో బీ.ఆర్.యస్ పార్టీ లో చేరడం జరిగింది. వీరికి అనిల్ కూర్మాచలం కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.సాయి కిరణ్ రావు కరీంనగర్ నియోజికవర్గ ఎన్. ఎస్. యూ. ఐ రాష్ట్ర కార్యదర్శిగా, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా పని చేసి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేశానని, కానీ తెలంగాణలో సంవత్సర కాలంగా జరిగిన విధ్వంసం చూసి చాలా బాధపడ్తున్నానని, ప్రపంచంతో పోటీపడి కెసిఆర్, కేటీఆర్ తెలంగాణను ఎంతో అభివృద్ధి చేశారని ఇలాంటి నాయకత్వం ఉంటేనే తెలంగాణకు మేలు జరుగుతుందని భావిస్తూ నేడు బీ.ఆర్.యస్ పార్టీలో చేరుతున్నట్టు సాయి కిరణ్ రావు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో, విఫలమైందని, కెసిఆర్ నాయకత్వాన్ని బలపరచాలనే ఉద్దేశంతో బీ.ఆర్.యస్ పార్టీ లో చేరుతున్నట్టు నర్సింగ రావు, పవన్ కళ్యాణ్, భరత్ రావు, హర్ష వర్ధన్ రెడ్డి, సంజయ్ రెడ్డి, నందీప్ దొగ్గల తెలిపారు.ఈ సమావేశంలో ఎన్నారై బీ.ఆర్.యస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం , ఎన్నారై బీ.ఆర్.యస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పారమిత పాఠశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన



**కరీంనగర్, డిసెంబర్ 2(నినాదం న్యూస్ ):**

స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా డిసెంబర్ 2 రోజున భువనగిరి జిల్లాలోని ఉద్యానవనాన్ని విద్యార్థిని విద్యార్థులు సందర్శించారని పాఠశాల ప్రధానో పాద్యాయులు ప్రశాంత్ తెలిపారు. క్షేత్ర పర్యటనలో భాగంగా 5వతరగతి చదువుతున్న 200 మంది విద్యార్థులు భువనగిరి పట్టణం లోని ఉద్యానవనాన్ని ప్రత్యక్షంగా చూసి వివిధ రకాల పంటలు పండించే వ్యవసాయ క్షేత్రాలను కలియ తిరుగుతూ... పొలం దున్నటం, వరి నాటు వేయడం, పంట పొలాలకు నీటిని అందించే విధానాలు అక్కడి రైతులను ఇంటర్వ్యూ విధానంలో అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో చిన్నారులు స్వయంగా వరి నాట్లు వేసి, పంట పొలాలకు నిరందించి రైతన్న పడే కష్ట సుఖాలను తెలుసుకున్నారు. ఈ క్షేత్ర పర్యటనను ఉద్దేశించి పారమిత పాఠశాలల ఛైర్మన్ డా:ఇనుగంటి ప్రసాదరావు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం అలా మనందరికి అన్నం పెట్టె రైతు యొక్క కష్ట సుఖాలు చిన్నతనం నుండే తెలుసుకొని రైతు యొక్క గొప్పతనాన్ని తెలుసుకునేలా వివరించడం హర్షించదగిన శుభ పరిణామం అని విద్యార్థులను అభినందిస్తూ ఇలాంటి విజ్ఞాన విహారయాత్రలు విద్యార్థులకు మానసికోల్లాసానికి విషయ పరిజ్ఞానానికి ఎంతగానో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. ఇట్టి క్షేత్ర పర్యటనకు సహకరించిన తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ అనుకర్ రావు, వినోదరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, సమన్వయ కర్త శ్వేత ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై నిషేదాజ్ఞలు కొనసాగింపు

**కరీంనగర్, డిసెంబర్ 2(నినాదం న్యూస్):**

సాధారణ పౌరులు, ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేదాజ్ఞలను ఈ నెల 31 వరకు పొడిగించడం జరిగిందని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాధులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.

## వామ్మో.. కాకరకాయ..
# అని అనకండి..

కాకరకాయ అంటే వామ్మె.. ఆ కర్రీ నా అస్సలు వద్దు అని చాలా మంది వామ్మో.. కాకరకాయ.. అని అనకండి.. దాని ప్రయోజనాలు తెలిస్తే తినకుండా ఉండరు.. కాకరకాయ అంటే.. వామ్మె.. ఆ కర్రీ నా.. అస్సలు వద్దు అని చాలా మంది అంటారు. అంత చేదు తినడం మా వల్ల కాదని అంటుంటారు. కాకరకాయ కర్రీని తినేందుకు చాలా మంది విసుక్కుంటారు. కానీ, ఇందులోని చేదు ఆరోగ్యానికి ఎంత మంచి చేస్తుందో తెలుసుకోలేరు. కాకరకాయ చేదు రుచి ఉన్నప్పటికీ వివిధ ఆరోగ్య ప్రయోజనాల కోసం కొంతమంది ఎక్కువగా వాడుతుంటారు. కాకరకాయ తింటే ఆరోగ్యానికి ఎంతో మంచిదని నిపుణులు చెబుతున్నారు.



**ఇన్సులిన్ సమ్మేళనాలు..**

కాకరకాయలో పాలీపెప్టైడ్–పి అనే ఇన్సులిన్ లాంటి సమ్మేళనాలు ఉంటాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో ఎంతగానో సహాయపడుతుంది. కాబట్టి, మధుమేహం ఉన్నవారు కాకరకాయ తింటే చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

**ఫైబర్ కంటెంట్..**

ఇందులో అదనంగా ఫైబర్ కంటెంట్ కూడా ఎక్కువగా ఉంటుంది. జీర్ణవ్యవస్థకు సంబంధించిన ఆరోగ్యాన్ని పెంపొందించడానికి కాకరకాయ గొప్పగా ఉపయోగపడుతుంది. ఇందులో ఫైబర్ క్రమం తప్పకుండా పేగు కదలికలను ప్రోత్సహించడం మాత్రమే కాకుండా మలబద్ధకం ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది. జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో ఉపయోగపడుతుంది.

**విటమిన్లు, ఖనిజాలు..**

కాకరకాయలో విటమిన్లు, ఖనిజాలు ఎక్కువగా ఉంటాయి. ఇందులో విటమిన్ సి కూడా ఉంటుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి మన శరీరాన్ని రక్షించడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా, రోగనిరోధక పనితీరును మెరుగుపరుస్తుంది. పొటాషియం, ఐరన్ వంటి ఇతర ముఖ్యమైన ఖనిజాలు కూడా ఇందులో ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తికి ఎక్కువగా ఉపయోగపడతాయి.


**గుండె ఆరోగ్యానికి..**

కాకరకాయలో పొటాషియం, మెగ్నీషియం వంటి సమ్మేళనాలు అధికంగా ఉన్నాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి ఇవి అవసరం. ఈ ఖనిజాలు రక్తపోటును నియంత్రించడంలో ఎక్కువగా సహాయపడతాయి. గుండె సమస్యలు, స్ట్రోక్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి.

**బరువు తగ్గేందుకు..**

కాకరకాయలో తక్కువ కేలరీలు ఉంటాయి. బరువు తగ్గేందుకు ప్రయత్నిస్తున్న వారికి కాకరకాయ ఎంతో మేలు అని నిపుణులు చెబుతున్నారు.

## బరువు పెంచే
# అలవాట్లు ఇవే!



మనం అనుసరించే కొన్ని ఉదయపు అలవాట్లు మన అధిక బరువుకు కారణమవుతూ ఉంటాయి. అవేంటంటే....

**అతి నిద్ర:**
నిద్ర తగ్గితే బరువు పెరుగుతామనే విషయం అందరికీ తెలిసిందే! అయితే నిద్ర పెరిగినా ఇదే ఫలితం దక్కుతుంది. రోజుకు పది గంటలు నిద్రపోయే వ్యక్తుల్లో బిఎమ్ఐ పెరిగిపోయే అవకాశాలున్నాయని పరిశోధనల్లో తేలింది. కాబట్టి వీలైనంత త్వరగా నిద్రకు ఉపక్రమించి, వీలైనంత త్వరగా నిద్ర లేవాలి.

**వెలుతురు:** పడక గదిలోకి సహజసిద్ధమైన వెలుగు ప్రసరించేలా చూసుకోవాలి. కిటికీలు, కర్టెన్లు మూసి ఉంచి, సూర్యరశ్మి చొరబడకుండా చీకట్లో నిద్ర లేవడం వల్ల శరీరం బడలికను వదిలించుకోలేదు. ప్రకృతిసిద్ధమైన ప్రయోజనాలను అందుకోలేదు. శరీర జీవగడియారం క్రమ పద్ధతిలో నడుచుకోవాలంటే నిద్ర లేచిన వెంటనే శరీరానికి సూర్యరశ్మి సోకనివ్వాలి.

**పడక సర్దడం:** రాత్రి పడుకునే ముందు, ఉదయం నిద్ర లేచిన వెంటనే దుప్పట్లు మడత పెట్టడం, దిండ్లు, పరుపును సర్దుకునే అలవాటు అలవరుచుకోవాలి. ఇలాంటి అలవాటు వల్ల రాత్రి పడక చేరిన వెంటనే నిద్ర ముంచుకొస్తుంది. నిద్రలేమి సమస్య తప్పుతుంది. అలాగే ఒక క్రమశిక్షణ అలవాటై, వేళకు నిద్ర ఆవరిస్తుంది, ఉదయం కొత్త హుషారుతో మేలుకోగలుగుతాం.

**బ్రేక్‌ఫాస్ట్:** రోజులో అత్యంత ముఖ్యమైన ఆహారం బ్రేక్‌ఫాస్ట్. దీన్ని ఎటువంటి పరిస్థితుల్లోనూ మానేయకూడదు. ఉదయాన్ని ఉపవాసంతో మొదలుపెట్టి, మధ్యాహ్నం అవసరానికి మించిన ఆకలితో ఎక్కువ ఆహారం తినడం అనారోగ్యకరం. ఈ అలవాటు అధిక బరువుకు దారి తీస్తుంది. కాబట్టి తగినన్ని పిండిపదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వులు ఉండే బలవర్థకమైన బ్రేక్‌ఫాస్ట్‌తో రోజును మొదలుపెట్టాలి.

# రక్తహీనతతో బాధపడుతున్నారా..

**ఇటీవల చిన్న పిల్లలు, స్త్రీలలో రక్తహీనత సమ్యలు ఎక్కువగా తలెత్తుతున్నట్లు ఆరోగ్య నివేదికలో తేలింది. వాస్తవానికి మనం తీసుకునే ఆహారం ద్వారానే శరీరంలో రక్తం తయారవుతుంది. హిమోగ్లోబిన్ ఒకవేళ తక్కువగా ఉంటే శరీరంలో రోగనిరోధక వ్యవస్థ సరిగా పనిచేయదు. దీని వల్ల వ్యాధుల బారిన పడాల్సి వస్తుంది. అందుకే శరీరంలో హిమోగ్లోబిన్ ప్రొడ్యూస్ అయ్యేందుకు తప్పకుండా ఈ ఆహార పదార్థాలు తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.**






**అరటి పండు..**

అరటి పండు.. శరీరంలో రోగ నిరోధక శక్తిని, హిమోగ్లోబిన్ లెవల్స్‌ను పెంచడంలో సహాయపడుతుంది. ఇందులో ఐరన్ తోపాటు ఫైబర్ కంటెంట్ పుష్కలంగా ఉంటుంది. బాడీలో ఫోలిక్ యాసిడ్, రెడ్ బ్లడ్ సెల్స్ పెరగడంలో అరటి పండు ఎంతగానో సహాయపడుతుంది. అలాగే బీట్ రూట్, ఉసిరికాయ, నిమ్మ వంటివి కూడా హిమోగ్లోబిన్ పెరుగుదలకు సహాయపడతాయి.

**ఆకు కూరలు..**

హిమోగ్లోబిన్ లెవెల్స్ పడిపోకుండా ఉండాలంటే ఆకుకూరలను ఎక్కువగా తీసుకోవాలి. ముఖ్యంగా పాలకూర, తోటకూర, బచ్చలికూర తింటే శరీరంలో హిమోగ్లోబిన్ పెరుగుతుంది. వీటితోపాటు గ్రీన్ కలర్‌లో ఉండే బ్రొకోలీ, క్యాప్సికం కూడా హిమోగ్లోబిన్ లెవల్స్ పెంచడంలో సహాయపడతాయి. వీటిలో విటమిన్ ఎ, సి, మెగ్నీషియం, ఐరన్ వంటి పోషకాలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి ఎర్రరక్త కణాల పెరిగేందుకు ఇవి తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మంచిది.



**దానిమ్మ పండు..**



దానిమ్మ పండు.. ఇది హిమోగ్లోబిన్ స్థాయిని పెంచగలిగే అద్భుతమైన ఫలం. దీని వల్ల బ్లడ్ కౌంట్ ఎక్కువగా పెరుగు తుంది. ప్రోటీన్, విటమిన్ కార్బోహైడ్రేట్స్ దానిమ్మ పండులో పుష్కలంగా ఉంటాయి.

**ఖర్జూరం..**



ఖర్జూరంలో ఆరోగ్యానికి ఉపయోగపడే సహజ పోషకాలు చాలా ఉంటాయి. ఇందులో ఉండే విటమిన్ బి కాంప్లెక్స్, ఐరన్ హిమోగ్లోబిన్ పెరుగుదలకు సహాయపడుతుంది. షుగర్ పేషెంట్లు రోజూ ఒక ఖర్జూర పండును తింటే ఆరోగ్యానికి మంచిదని నిపుణులు చెబుతున్నారు.

నినాదం మార్కెట్

## అదానీ గ్రూప్ స్టాక్స్ 65 శాతం
## పెరగనున్నాయా.. నిజమేనా..

**అదానీ గ్రూప్ కంపెనీ అయిన అదానీ పోర్ట్స్,సెజ్ స్టాక్ దాని వాటాదారులకు 65 శాతం వరకు రాబడిని ఇవ్వగలదని పలు బ్రోకరేజ్ సంస్థలు చెబుతున్నాయి. నువామా ఇనిస్టిట్యూషనల్ ఈక్విటీస్, అవుట్‌పెర్ఫార్మ్ రేటింగ్ ఇస్తూ అదానీ పోర్ట్స్ షేర్లు బలమైన పెరుగుదలను చూడవచ్చని తెలిపాయి. ఈ క్రమంలో స్టాక్ ధర స్థాయి నుంచి 65 శాతం జంప్‌తో రూ. 1960 వరకు చేరవచ్చని అంచనా వేశాయి. ప్రస్తుతం (డిసెంబర్ 2న) అదానీ పోర్ట్స్ షేర్ ధర రూ.1197గా ఉంది. ఇటీవల పెట్టుబడిదారుల దినోత్సవంలో భాగంగా బ్రోకరేజ్ సంస్థలు పాల్గొన్న నేపథ్యంలో ఈ స్టాక్ టార్గెట్ ధరను ప్రకటించాయి.**

ఆటోమేటెడ్ పోర్ట్

2030 నాటికి అదానీ పోర్ట్స్ హ్యాండ్లింగ్ వాల్యూమ్ సామర్థ్యం 12 శాతం వార్షిక వృద్ధితో 1 బిలియన్ టన్నులకు పెరుగుతుందని నువామా ఇనిస్టిట్యూషనల్ ఈక్విటీస్ తన నివేదికలో పేర్కొంది. లాజిస్టిక్స్ (కంటైనర్, నాన్–కంటైనర్) కంపెనీ ఆదాయానికి గణనీయంగా దోహదం చేస్తుందని వెల్లడించింది. దీంతోపాటు ఓడరేవులు, లాజిస్టిక్స్ కార్యకలాపాలలో సాంకేతిక పురోగతిలో గణనీయమైన పెరుగుదల ఉంటుందని అంచనా వేసింది. దీనిలో కేరళలో ఉన్న విజింజం ఓడరేవు ఆగ్నేయాసియాలో సెమీ ఆటోమేటెడ్ అయిన మొదటి పోర్ట్ అవుతుందని, ఇది కంపెనీ బ్యాలెన్స్ షీట్‌ను మరింత బలోపేతం చేస్తుందని నివేదిక తెలిపింది.




65 శాతం పెంపుదల
నువామా నివేదిక కారణంగా అదానీ పోర్ట్స్ స్టాక్ మునుపటి ముగింపు ధర రూ. 1190 నుంచి రూ. 1211.65కి ప్రారంభమైంది. ప్రస్తుతం రూ. 1197.20 వద్ద ట్రేడవుతోంది. ఈ స్టాక్ రూ. 1960 స్థాయికి వెళ్లవచ్చని అంటున్నారు. అంటే ప్రస్తుత స్థాయి నుంచి 65 శాతం మేర పెరుగుదల సాధ్యమవుతుందని నువామా చెబుతోంది. నువామాతో పాటు కోటక్ ఇనిస్టిట్యూషనల్ ఈక్విటీస్ కూడా రూ. 1630 టార్గెట్‌తో స్టాక్‌ను కొనుగోలు చేయాలని సూచించింది. కాగా మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రూ. 1530 టార్గెట్ ధరను ఇచ్చింది.

గరిష్ఠ స్థాయి నుంచి స్టాక్ 28 శాతం పడిపోయింది
అదానీ పోర్ట్స్ స్టాక్ గరిష్టంగా రూ. 1621 కంటే 28 శాతం దిగువన ట్రేడవుతోంది. కాగా అమెరికాలో అదానీ గ్రూప్ కంపెనీపై లంచం ఆరోపణలు రావడంతో స్టాక్‌లో భారీ పతనం జరిగింది. మూడు నెలల్లో, నవంబర్ 21, 2024న షేరు గరిష్టంగా రూ.1500 నుంచి రూ.995కి 33 శాతం పడిపోయింది. అయినప్పటికీ 2024లో స్టాక్ తన వాటాదారులకు 16 శాతం రాబడిని అందించడం విశేషం.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..
### 80వేల మార్క్‌ని దాటిన సెన్సెక్స్



దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. ఇటీవల వరుస నష్టాలతో ఒడిదుడుకులను ఎదుర్కొన్న మార్కెట్లు సోమవారం లాభాల బాటలో కొనసాగాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలతో పాటు పెరిగిన కొనుగోళ్లతో.. సెన్సెక్స్ ప్రారంభంలోనే 500 పాయింట్లకుపైగా పెరిగింది. ముఖ్యంగా చివర సెషన్‌లో మార్కెట్లలో కొనుగోళ్లు కనిపించడంతో సెన్సెక్స్ 80వేల పాయింట్ల మార్క్‌ను దాటింది. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 79,743.87 పాయింట్ల వద్ద మొదలైంది.

ఇంట్రాడేలో 79,308.95 పాయిం కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 80,337.82 పాయింట్లకు పెరిగింది. చివరకు 445.29 పాయింట్ల నష్టంతో 80,248.08 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 142.90 పాయింట్ల లాభంతో 24,274 వద్ద ముగిసింది. నిఫ్టీలో అల్ట్రాటెక్ సిమెంట్, అపోలో హాస్పిటల్స్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, శ్రీరామ్ ఫైనాన్స్ అత్యధికంగా లాభపడ్డాయి. హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, సిప్లా, ఎన్‌టీపీసీ, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఎల్అండ్‌టీ నష్టపోయాయి. రియాల్టీ, ఫార్మా, మెటల్, ఆటో, మీడియా ఒకశాతం శాతం వృద్ధితో లాభాల్లో ముగిశాయి. బీబిఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు దాదాపు ఒకశాతం శాతం చొప్పున పెరిగాయి

# నెలరోజుల్లో 2 లక్షల కార్లు..
## సేల్స్‌లో మారుతి సుజుకీ హవా.. ఈవీల లాంచ్ ఎప్పుడంటే..

**ఢిల్లీ: కార్ల అమ్మకాల్లో దిగ్గజ కంపెనీ మారుతీ సుజుకీ రికార్డు సృష్టించింది. 2024 నవంబర్ నెలకుగాను కార్ల అమ్మకాల్లో 10.39 శాతం ఆరోగ్యకరమైన వృద్ధిని చవిచూసింది. గతేడాది నవంబర్ నెలతో పోటిస్తే రిటైల్ చేయబడిన 1,64,439 యూనిట్లతో పోలిస్తే దేశీయ మార్కెట్, ఎగుమతులతో కలిపి కంపెనీ గత నెలలో మొత్తం 1,81,531 యూనిట్లను విక్రయించింది. ఇక దేవీయ ప్యాసింజర్ అమ్మకాల విషయానికొస్తే... దాదాపు 1.41 లక్షల యూనిట్లు విడుదల య్యాయి. గతేడాది ఇదే నెలలో 1.34 లక్షల యూనిట్లను విక్రయించింది. మారుతి సుజుకీ ఇతర ఓఈఎం అమ్మకాలను గతేడాది(4,882)తో పోలిస్తే ఈ ఏడాది(8,660) రెట్టింపు పెరుగుదలను నమోదు చేసింది.**



ఆల్టో, ఎస్–ప్రెస్సో వంటి చిన్న కార్ల సెగ్మెంట్ల సేల్స్ స్వల్పంగా క్షీణించాయి. గతేడాది నవంబర్ లో 9,959 కార్లను విక్రయించగా ఈ ఏడాది నవంబర్లో ఈ సంస్థ 9,750 కార్ల అమ్మకాలను నమోదు చేసింది. బాలెనో, సెలెరియో, డిజైర్, ఇగ్నిస్, స్విఫ్ట్, వ్యాగన్ ఆర్ వంటి కాంపాక్ట్ కార్ సెగ్మెంట్లోనూ కంపెనీ గతేడాదికన్నా తక్కువ సేల్స్ ను చేసింది. గతేడాది ఇదే నెలలో 74,638 కార్లను అమ్మగా.. ఈ ఏడాది నవంబర్లో ఈ సంఖ్య 61,373కి పడిపోయింది. సియాజ్ నవంబర్ 2023లో 278 యూనిట్లు విక్రయించగా, నవంబర్ 2024లో 597 యూనిట్లు విక్రయించారు. ఇందులో రెండంకెల వృద్ధిని నమోదు చేసింది.

ఎస్‌యూవీ, ఎంపీవీ సెగ్మెంట్ విషయానికి వస్తే, మారుతి సుజుకి నవంబర్ 2024లో 59,003 సేల్స్‌తో హైజంప్‌ని చూసింది. ఈ విభాగంలో నవంబర్ 2023లో 49,016 యూనిట్లను మాత్రమే రీటైల్ చేయగలిగింది. ఈ స్వదేశీ ఆటోమేకర్ ఎస్‌యూవీ, ఎంపీవీ విభాగంలో బ్రెజ్జా, ఎర్టిగా, ఫ్రాంక్స్, గ్రాండ్ విటారా, ఇన్విక్టో, జిమ్నీ, ఎక్స్ఎల్6 రూపంలో ఏడు ఉత్పత్తులను తీసుకొచ్చింది.

**మొట్టమొదటి ఎలక్ట్రికల్ వెహికిల్..**

మారుతి సుజుకి భారతదేశంలో తన మొట్టమొదటి ఎలక్ట్రికల్ వెహికిల్ ని విడుదల చేయడానికి సిద్ధంగా ఉంది. జనవరిలో ఢిల్లీలో జరిగే 2025 భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో ఇ–విటారా ప్రారంభం కానుంది. మారుతి సుజుకి ఇ విటారా నేరుగా హ్యుందాయ్ క్రెటా ఈవీకి పోటీగా రానుంది. ఈ రెండూ ఒకే సారి మార్కెట్లోకి రానుండటం విశేషం. రెండు ఎలక్ట్రిక్ ఎస్‌యూవీలు ఒకే ఛార్జ్‌పై 500ప్లస్ కిమీల పరిధితో వస్తాయని అంచనా వేస్తున్నారు. అయితే ధరలు సుమారు రూ. 15–20 లక్షల మధ్యలో ఉండే అవకాశం ఉంది.

## సంబరాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుంది

### -మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మంథని డిసెంబర్ 2 (నినాదం న్యూస్):**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలో అన్ని చేశామంటూ సంబరాల పేరుతో ప్రజలను మోసం చేస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రజా వంచన దినాల్లో బాగంగా సోమవారం రామగిరి మండలంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ సర్కార్ అన్ని రంగాల్లో విఫలం అయిందని, ఏ వర్గానికి మేలు చేయకుండా కేవలం గొప్పలు చెప్పుకోవడానికే పరిమితం అయిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలను మోసం చేసేలా 420 హామీలను తయారు చేసిన మంథని ఎమ్మెల్యే గతంలో ఐదు సార్లు మంథని ప్రజలను మోసం చేశారని, ఈసారి ఏకంగా రాష్ట్ర ప్రజలను మోసం చేశారని ఆయన విమర్శించారు. రైతులకు రుణమాఫీ, రైతుభరోసా పేరుతో దగా చేసిన రేవంత్ సర్కార్ సంక్రాంతికి రైతు భరోసా ఇస్తామంటూ ముందస్తుగా రైతు సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈనెల 4న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెద్దపల్లి జిల్లాకు వస్తున్నారని, యువకుల పేరుతో నిర్వహించే సభకు హజరు కానున్నారని, అయితే యువతకు, విద్యార్థులకు ఏం చేశారో సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలో ఏ వర్గాన్ని వదలిపెట్టలేదని, రైతులను, యువకులు, విద్యార్థులను, మహిళలను, ఆడబిడ్డలను అందరిని పథకాల పేరుతు దగా చేశారన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తే వాటికి సంబంధించిన ఆర్డర్ కాపీలు ఇచ్చి మేమే ఉద్యోగాలు ఇచ్చామంటూ గొప్పలు చెప్పుకుంటున్నారని ఆయన విమర్శించారు. లీడర్లను నిలదీస్తనే పథకాలు అందుతాయనే బావన ప్రజల్లో మొదలైందని, ఇప్పటి వరకు చరిత్రలో జరుగని రీతిలో నిర్మల్, లగచర్ల సంఘటనలు జరిగాయని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించే రోజులు దగ్గర పడ్డాయని, ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రజావంచన దినాలను నిర్వహించడం జరుగుతోందని ఆయన ఈ సందర్బంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గణిత శాస్త్రంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

### -మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య

**సుల్తానాబాద్, డిసెంబర్ 02 (నినాదం న్యూస్):**

గణిత శాస్త్రంలో మండలంలోని ప్రభుత్వ పాఠశా లల ప్రతిభ కనబరిచారని సుల్తానాబాద్ మండల విద్యాధికారి ఆరెపల్లి రాజన్న స్పష్టం చేశారు. సో మవారం సుల్తానాబాద్ మండలంలోని జిల్లా పరిషత్,ప్రభుత్వ ఉన్నత పాఠశాలల తెలుగు,ఇంగ్లీష్ మధ్యమం పదో తరగతి విద్యార్థులకు తెలంగాణ గణిత ఫోరం వారు మండల స్థాయి గణిత ప్రతిభ పోటీల పరీక్షల ను నిర్వహించారు. ఇందులో తె లుగు మధ్యమంలో ప్రథమ పి. నాగమణి (జెడ్ పి హెచ్ ఎస్ సుల్తానాబాద్) ద్వితీయ స్థానం ఎన్. దే వేందర్ (జడ్పీహె చ్ఎస్ బాలుర సుల్తానాబాద్) తృతీయ స్థానం బి రాహుల్ (జడ్పీహెచ్ఎస్ బాలి కల సుల్తానాబాద్)ఆంగ్ల మధ్యమం ప్రథమ స్థానం ఎం శ్రీవాణి (జెడ్పిహెచ్ఎస్ పూసల) ద్వితీయ స్థా నం ఏ. బిందు (జడ్పీహెచ్ఎస్ కనుకుల) తృతీయ స్థానంఎం.వర్షిత(ప్రభుత్వ హైస్కూల్ సుల్తానాబా ద్)విద్యార్థులు ప్రతిభచాటారని పేర్కొన్నారు.వీరి కి మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య చేతు ల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కా ర్యక్రమంలో సి ప్రభాకర్ రెడ్డి ప్రధానోపాధ్యాయు డు జడ్.పి.హెచ్.ఎస్(బాలుర)సుల్తానాబాద్,పూ సాల ప్రధానోపాధ్యాయుడు బి రామకృష్ణ, ఉపా ధ్యాయులు సురేష్, విద్యార్థులు తదితరులు పా ల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బి.ఆర్.ఎస్ నాయకులు

**పెద్దపల్లి రూరల్ డిసెంబర్ 0 2 (నినాదం న్యూస్):**
కాల్వ శ్రీరాంపూర్ మండలం ఉశన్న పల్లి గ్రామానికి చెందిన బీ.ఆర్.ఎస్ నాయకులు కాం గ్రెస్ పార్టీలోకి చేరారు. ఎలి గేడు మండలం,శివపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే విజయరమణా రావు నివాసంలో సోమవారం రోజున ఉషన్నపల్లి గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ముస్కు శ్రీనివాస్,బీ.అర్.ఎస్,గ్రామ శాఖ అధ్యక్షులు ఆవుల తిరుపతి,మాజీ వార్డు సభ్యులు,బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పూస సతీష్,మేడి శంకర్, ముస్కె రాజు కుమార్ లకు,కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి,విజయాలకు కృషి చేయాలని సూచించిన ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పీ.పీ. గోపగోని సారయ్య గౌడ్,మండల అధ్యక్షులు గజానావేనా సదయ్య , కాంగ్రెస్ పార్టీ నాయకులు మునీర్,ఈద సత్యనారాయణ రెడ్డి,వేమా రెడ్డి, అశోక్,బద్రి,బాల సమ్మయ్య,రానవేనా రవీందర్,బాల శివ ప్రసాద్,నోముల కిరణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో గణనీయంగా పెరిగిన వైద్య సేవలు

### -జిల్లా ఆసుపత్రి వైద్య విభాగానికి ప్రత్యేక అభినందనలు
### -మాతా శిశు ఆసుపత్రిలో 210 ప్రసవాలు

**పెద్దపల్లి,డిసెంబర్ 02(నినాదం న్యూస్):**

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు అందే వైద్య సేవలు గణనీయంగా పెరిగాయని, దీనికి కృషి చేసిన వైద్య విభా గాన్ని ప్రత్యేకంగా అభినంది స్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.నవంబర్ నెలలో జిల్లా ఆసుపత్రిలో మొత్తం10 వేల 539 ఔట్ పేషెంట్ లు,1289 మంది ఇన్ పేషెంట్లు వైద్య సేవలు పొందారని కలెక్టర్ తెలిపారు.మన జిల్లా ఆసుపత్రిలో నవంబర్ నెలలో కంటి శస్త్ర చికిత్సలు నవంబర్ 22న ప్రారంభించామని, ఇప్పటి వరకు18 మందికి కంటి శస్త్రచికిత్స సర్జరీలు విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. జిల్లాలోని మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో మొత్తం 5 వేల 88 మంది ఔట్ పేషెంట్లు,667 మంది ఇన్ పేషెంట్లు వైద్య సేవలు పొందారని, నవంబర్ నెలలో మొత్తం 210 ప్రసవాలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. జిల్లా ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ విభాగం, కంటి శాస్త్ర చికిత్స విభాగం, గైనకాలజిస్టులు,జనరల్ సర్జన్, ఈ.ఎన్.టి,డెంటల్ విభాగంలో నిపుణులైన డాక్టర్లు,అత్యాధునికమైన పరికరాలు,ప్రభుత్వ ఆసుపత్రిలో ఫిజియోథెరపీ సేవలు సైతం అందుబాటులో ఉన్నాయని, వీటిని అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఏఐడిఆర్ఎం రెండవ జాతీయ మహాసభలు విజయవంతం చేయండి

### -డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజా రత్నయ్య

**8 ఇంక్లైన్ కాలనీ, డిసెంబర్ 2(నినాదం న్యూస్):**

దళిత హక్కుల పోరాట సమితి డి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో ఈరోజు కమాన్పూర్ మండల సమితి ఆధ్వర్యంలో 8వ కాలనీ లో అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం రెండవ జాతీయ మహాసభల కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుకూరి రాజా రత్నయ్య . మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చి 77 సంవత్సరాలు కావస్తున్న అట్టడుగు వర్గాలైన దళితుల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగంలో పొందపరచిన హక్కులు నేటికీ దళితులకు దరి చేరడం లేదు. సమన్యాయం కల్పనలో మన ప్రభుత్వాల లోపం కొట్టవచ్చినట్టు కనిపిస్తుందన్నారు .భారతదేశంలో వ్యవసాయ ఉత్పత్తులను ఎక్కువగా గ్రామీణ వ్యవసాయ కూలీల పని చేసే దళితులపై ఆధారపడి ఉంటుంది ఏటా 30కోట్ల మెట్రిక్ టన్నుల వ్యవసాయ ఉత్పత్తులను ఉత్పత్తి చేయడంలో దళితులు వ్యవసాయ కూలీలు రైతులతో పాటుగా ప్రధాన స్తంభాలు గా దళిత సామాజిక న్యాయం కోసం విద్యా వైద్య వ్యాపారాన్ని రద్దు చేయాలని .ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని. వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశ సంపదలో దళితుల బాట కోసం సమర శంఖారావం పూరించడానికి 2025 జనవరి 5. 6. 7 .తేదీలలో రెండవ జాతీయ మహాసభలు నిర్ణయిస్తుందనారు.

### నిరుద్యోగ విజయోత్సవ

# సభకు పెద్ద ఎత్తున తరలిరావాలి

- నిరుద్యోగ విజయోత్సవ సభను విజయవంతం చేయాలి
- 9 వేల మంది అభ్యర్థులకు సిఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేత
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**పెద్దపల్లి,డిసెంబర్ 02(నినాదం న్యూస్):**
నిరుద్యోగ విజయోత్సవ సభకు నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఎమ్మెల్యే విజయ రమణారావు పిలుపునిచ్చారు.ఈ నెల 4 న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా పెద్ద ఎత్తున్న నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తరలిరావాలని సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేరుల సమావేశం ఆయన మాట్లాడుతూ,ఈ నెల 4 న జరగబోయే యువ వికాస బహిరంగ సభ ద్వారా ప్రభుత్వం వచ్చి సంవత్సర కాలం పూర్తి అవుతున్న సందర్భంగా గత 10 రోజుల నుండి అనేక కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ యంత్రాంగంతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర మంత్రులు మరియు ఎమ్మెల్యేలందరు పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. స్వర్గీయ ఇందిరా గాంధీ పేరు పై వరంగల్ లో మహిళా సభ, మహబూబ్ నగర్ లో రైతు వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా బహిరంగ సభ మరియు 4 న పెద్దపల్లిలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యువ వికాస బహిరంగ సభ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు.అలాగే గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిందని, కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన అనంతరం ఉద్యోగకల్పనే ధ్యేయంగా ముందుకు సాగుతుందని,గత ప్రభుత్వం లెక్క రైతులను మోసం చెయ్యలేదని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని,ఔటర్ రింగురోడ్డు అమ్ముకొని గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం నామమాత్ర రుణమాఫీ చేస్తే రైతులకు అప్పులకు సరిపోలేదని ఆరోపించారు.రైతుల విషయంలో నల్ల చట్టాలను అమలు చేసిన ఘనత బీజేపీ ప్రభుత్వానిదేనని మండి పడ్డారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ ముమ్మాటికి రైతు ప్రభుత్వమేనని అన్నారు.యువకులు సోషల్ మీడియాలో వచ్చిన తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బూటకపు ఎన్‌కౌంటర్ నిలిపివేయాలి

- మావోయిస్టు ఎన్కౌంటర్ పై న్యాయ విచారణ జరిపించాలి : సీ.పీ.యూ.ఎస్.ఐ,పార్టీ

**పెద్దపల్లి,డిసెంబర్ 02 (నినాదం న్యూస్):**
ములుగు జిల్లా ఎటురునాగారం చల్పాకలో జరిగిన మావోయిస్టు ఎన్కౌంటర్ పై న్యాయవిచారణ జరిపించాలని,బూటకపు ఎన్కౌంటర్లను తక్షణమే నిలిపివేయాలని సీ.పీ.యూ.ఎస్.ఐ, తెలంగాణ రాష్ట్ర సహాయక కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు.ఈమేరకు జిల్లా కేంద్రంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ,దేశంలోని ఖనిజ సంపదను బహుళ జాతి సంస్థలకు అప్పగించడం కోసమే నరహంతక బి.జె.పి.మోడీ,అమిత్ షాలు ఆదివాసి గిరిజన ప్రాంతాల్లో దండకార్యణంలోకి వేలాది సోల్జర్స్ బలగాలను దింపి అమాయక ఆదివాసి బిడ్డలను నిర్బంధించి తీవ్రంగా హింసిస్తూ హత్యలు చేస్తూ, మరోపక్క మావోయిస్టు సభ్యులు పార్టీ అంతర్గత సమాచారం కొరకు చిత్రహింసలు పెట్టి కాల్చి చంపి బూటకపు ఎన్కౌంటర్లు చేస్తూ,ఎదురు కాల్పుల్లో మావోయిస్టు ఎన్కౌంటర్ అంటూ కట్టుకథలు అల్లుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే హిడ్మా ఆపరేషన్ అంటూ ఒక విప్లవ కారుడి కోసం వందల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని ఇన్ ఫార్మర్ వ్యవస్థకు, పోలీస్ వ్యవస్థకు ఖర్చు చేస్తూ వృధా చేస్తున్నారని మండిపడ్డారు.నిజంగా ఎస్సీ.ఎస్టీ.బీసీ.మైనార్టీ వర్గాల అభ్యున్నతికి పాటుపడాలనే తపన పాలకవర్గాలకు ఉన్నట్లయితే నిరుద్యోగులకు

ఉద్యోగాలు కల్పించాలి,పేదలకు సంక్షేమ ఫలాలు అందించాలని, పేదల అభివృద్ధి ముఖ్యం కాదు కేవలం విప్లవకారులని అంతం చేయడమే ముఖ్యం అన్నట్లు ప్రభుత్వం వ్యవహరిస్తుం దన్నారు. 15 రోజుల్లో 200 మందిని ఎన్కౌంటర్ పేరిట హత్య చేశామని,అమిత్ షా పత్రిక ముఖంగా ప్రకటించడం సమాజం గమనించాలని కోరారు.దేశంలో ఇంత శాతం విద్య ఇంత శాతం వైద్యం ఇంత మందికి ఉద్యోగాలు కల్పించామని 10 సం,,రాల్లో చెప్పలేని మోడీ,అమిత్ షాలు ఆదివాసి బిడ్డల్ని 200 మందిని హత్య చేశామని చెప్పడం సిగ్గుచేటని అన్నారు.వెంటనే ములుగు జిల్లా ఏటూరు నాగారం అడవుల్లో తిష్టవేసి ఉన్న పోలీస్ బాలగాలని కుంబింగ్ ను వేంటనే నిలిపివేసి,అమాయక ఆదివాసీ బిడ్డల్ని భూటకపు ఎన్ కౌంటర్లో హత్య చేసిన పోలీసులకు శిక్ష పడేలా సుప్రీంకోర్టు న్యాయ మూర్తిచే న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.చల్పాక ఏన్ కౌంటర్లను అన్నీ విప్లవ శక్తులు, వామపక్షాలు,విద్యార్థి యువజన మహిళ మరియు విద్య వేత్తలు,మేధావులు,కవులు, కళాకారులు ముక్తకంఠంతో కండించాలని సి.పి.యూ.ఎన్.ఐ, తెలంగాణ రాష్ట్ర సహాయక కార్యదర్శి రమేష్ పిలుపునిచ్చారు.

## విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి





### జిల్లా ఇంటర్ విద్యాధికారిని కల్పన

**మంథని డిసెంబర్ 2 (నినాదం న్యూస్):**
ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారంగా విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని జిల్లా ఇంటర్ విద్యాధికారిని కల్పన అన్నారు. సోమవారం మంథని మున్సిపల్ పరిధిలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల (బాలికల)ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.కళాశాల వంట గది,స్టోర్ రూం,తరగతి గదులను,పడక గదులను పరిశీలించారు.విద్యార్థినులతో ఆమె మాట్లాడి రోజు వారీ మెనును ల్యాబ్ ,తరగతి నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదవాలని,కళాశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లల్ని కళాశాలకు పంపిస్తున్నారని వాళ్ల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకు సాగాలన్నారు. అధ్యాపకుల సూచనలు పాటించి ఉత్తీర్ణత లో ప్రథమ స్థానంలో నిలవాలని సూచించారు. విద్యార్థి జీవితంలో ఇంటర్ దశ ఎంతో కీలకమన్నారు. కళాశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీలతకు సూచించారు.

## నగదు రహిత లావాదేవీలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

### మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

**మంథని డిసెంబర్ 2 (నినాదం న్యూస్):**
నగదు రహిత లావాదేవీలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథని కెడిసిసి బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత – నగదు రహిత లావాదేవీలపై మండలంలోని పుట్టపాక గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశానికి సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. బ్యాంకుల లావాదేవీలన్ని డిజిటలీకరణ జరిగినందున ప్రతి ఒక్కరు ఆర్థిక లావాదేవీలపై, నగదు రహిత లావాదేవీలపై అవగాహన ఏర్పర్చుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంత రైతులు, ప్రజల ఆర్థిక, జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు సహకార బ్యాంక్, సంఘాల ద్వారా అందిస్తున్న ఋణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కెడిసిసి బ్యాంక్ మంథని మేనేజర్ కె. ఉదయశ్రీ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు పెరిగి పోతున్నందున ఏటిఎం పిన్ నెంబర్లు, ఓటీపీ పాస్వర్డ్ ఇతరులతో పంచుకోరాదని, ఎటిఎం కార్డు పిన్ నంబర్లు తరుచుగా

మార్చుకోవాలని సూచించారు. సహకార బ్యాంక్ ద్వారా పాడి పశువులు, గొర్రెలు, పండ్లు, ఆయిల్ ఫాం తోటల పెంపకం, పాలీహౌస్లు, పవర్ టిల్లర్స్, గోదాంలకు, ట్రాక్టర్స్, హర్వేస్టర్లు, గోల్డ్ లోన్స్, స్వయం సహాయక సంఘాలకు, గృహ నిర్మాణాలు, కొనుగోళ్లకు, వ్యాపారస్తులకు, ఉద్యోగస్తులకు వ్యక్తిగత, విదేశీ విద్యా, ఋణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది,అధిక సంఖ్యలో బ్యాంకు ఖాతాదారులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళా కార్మికుల కూలి వెంటనే పెంచాలి

**సుల్తానాబాద్, డిసెంబర్ 02(నినాదం న్యూస్):**
రైస్ మిల్లులలో పనిచేస్తున్న మహిళ కార్మికుల కూ లి రేట్లు వెంటనే పెంచాలని సీఐ టీయూ జిల్లా కా ర్యదర్శి ముత్యంరావుడిమాండ్ చేశారు. సోమవా రం సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని శాస్త్రినగ ర్ ఆంజనేయస్వామి ఆలయం వద్ద తాండ్ర అంజ య్య అధ్యక్షతన మహిళ కార్మికుల సమావేశం ని ర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి హాజరై మాట్లాడుతూ, రైస్ మిల్ల ల్లో పనిచేస్తున్నమహిళా కార్మికులకూలి రేట్లు వెం టనే పెంచాలని డిమాండ్ చేశారు.అనంతరం రైస్ మిల్లు మహిళా కార్మికుల నూతన కమిటీని 15 మందితో ఏకగ్రీవంగాఎన్నుకున్నారు.గౌరవ అధ్య క్షులు గా తాండ్ర అంజయ్య, అధ్యక్షురాలుగా గు న్నాల అన్నపూర్ణ,ప్రధాన కార్యదర్శిగా తుడిచర్ల సలోని కోశాధికారిగా,కల్వల శోభ,వర్కింగ్ ప్రెసిడెం ట్,ధోని రమ,కార్యవర్గ సభ్యులుగా విజయ,గుజేటి లక్ష్మి,అంబాల

పద్మ,ఉపాధ్యక్షులుగా న్యాతరి లక్ష్మి ఇరికిల వెంకటమ్మ,జనగారి ఈశ్వరి,సుధా, సులో చన,సరోజన,భూమక్క ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గుమస్తాల సంఘం అధ్యక్షు లు మాతంగి రాజమల్లు, మహిళా కార్మికులు ఐల మ్మ, లత, భాగ్య,సునీత, కళ్యాణి, లావణ్య, విజ య,సుభద్ర ఛాయా,మంజుల,పద్మ మహిళా కా ర్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అప్రమత్తంగా ఉండాలి

### -సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథని డిసెంబర్ 2 (నినాదం న్యూస్):**
వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ సూచించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధి మంథని మండలం సూరయ్యపల్లి, కాకర్లపల్లి, ఎక్లాస్ పూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తూకం వేసి వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. ప్రతీ సెంటర్ లో హమాలిల సంఖ్యను పెంచి కొనుగోళ్లను వేగిరం చేయాలని అన్నారు. వరి ధాన్యం తడవకుండా టార్పాలిన్లతో కప్పి ఉంచుకోవాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లోని కొనుగోలు ప్రక్రియను పరిశీలించి సెంటర్ ఇన్చార్జీలకు పలు సూచనలు చేశారు. సింగిల్ విండో చైర్మన్ వెంట సంఘ డైరెక్టర్ ఆకుల రాజబాబు, తదితరులు ఉన్నారు.

## సనాతన ఆధ్యాత్మికతే హిందువులను ఒక్కటి చేసే తారకమంత్రం


### -విహింప జిల్లా అధ్యక్షుడు డాక్టర్ స్వరూప్ కిరణ్ గౌడ్



**పెద్దపల్లి, (నినాదం న్యూస్) :**
హిందువులంత భగవద్గీత పఠనం చేయించాల్సిన అవసరం ఉందని,విశ్వవ్యాప్తంగా సనాతన ధర్మ విశిష్టతను గుర్తించి అనేకమంది హిందూ విధానాలను అవలంభిస్తున్నారని, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ స్వరూప్ కిరణ్ గౌడ్ అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలోని వైశ్యభవనంలో జరిగిన శ్రీశ్రీమద్భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీల నిర్వహణ,బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ,సనాతన ఆధ్యాత్మికతే హిందువులను ఒక్కటి చేసే తారకమంత్రమని ఆయన అభివర్ణించారు.బంగ్లాదేశ్ లో హిందువుల పట్ల జరుగుతున్న అత్యాచారాలు, మారణహోమం పట్ల ఆందోళన వ్యక్తం చేసిన ఆయన, భారత ప్రభుత్వం బంగ్లాదేశులోని హిందువులకు అండగా ఉండేలా సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రతీ హిందువు భగవద్గీతను తప్పనిసరిగా చదవాలన్నారు. భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీల్లో పాల్గొన్న ప్రతీ విద్యార్థి మేధస్సు అమోఘమని కొనియాదారు.ఇదే స్పూర్తితో రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు. జిల్లా విభాగ్ కార్యదర్శి శ్రీ అయోధ్య రవీందర్,జిల్లా కార్యదర్శి నాగు లమల్యాల సత్యం,ప్రఖండ ఉపాధ్యక్షులు ఆసరి రమేష్,ప్రఖండ సత్సంగ ప్రముఖ్ బొమ్మకంటి రవి, మురళిమోహన్, రాజేందర్,తిరుమల, తారాబాయి,కవితక్క, వేదశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

**విజేతలు నిలిచింది వీరే....**
ఉన్నతవర్గంలో సాహిత్య ఇండియన్ పబ్లిక్ స్కూల్,లయవర్ధిని గాయత్రి విద్యానికేతన్ శుభేక్షణ్ గాయత్రి విద్యానికేతన్, మాధ్యమికవర్గంలో సాయిచరణ్ ఇండియన్ పబ్లిక్ స్కూల్, మనస్విత క్రిష్ణవేణి హైస్కూల్, రామక్రిష్ణ వంశిక్రిష్ణ హైస్కూల్, ప్రాథమికవర్గంలో చాణక్య శిశుమందిరం,సంజయ్ మను అప్పన్నపేట,శ్వాతికాశ్రీ ఇండియన్ స్కూల్ విజేతలుగా నిలిచారు. విజేతలుగా నిలిచిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపించను న్నట్లు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ స్వరూప్ కిరణ్ గౌడ్ తెలిపారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

**ధర్మారం, డిసెంబర్ 2 (నినాదం న్యూస్) :**

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐ జే యు) సభ్యత్వ నమోదు కార్యక్రమం సోమవారం ధర్మారం మండల కేంద్రంలోని గౌతమ బుద్ధ ఫంక్షనల్ లో ప్రారంభించారు. ఐ.జే.యు జిల్లా అధ్యక్షుడు బుర్ర సంపత్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు జర్నలిస్టుల సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించినట్లు ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు ఏనుగు తిరుపతిరెడ్డి అన్నారు.

## పసిపిల్లల జీవితాల్లో

# రిషిక వెలుగులు



రిషిక హాస్పిటల్లో 50 పడకలతో అన్ని రకాల సదుపాయాలతో పిల్లలకు అందుబాటులో ఉంచారు. అంతే కాకుండా పిడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్, నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్, అత్యాధునిక పరికరాలు రిషిక హాస్పిటల్ ప్రత్యేకం...




- కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్న ఆసుపత్రి
- భారీగా రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సేవలు
- ప్రజల మన్నన పొందుతున్న డాక్టర్ బి రమేష్



**జమ్మికుంట, డిసెంబర్ 2 (నినాదం న్యూస్):** నిరుపేద కుటుంబాలలో వెలుగులు నింపుతూ ఎంతో మంది పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ వారికి పునర్జన్మను ప్రసాదిస్తున్నది రిషిక పిల్లల హాస్పిటల్. కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని జమ్మికుంటలో అన్ని రకాల సదుపాయాలతో అతి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యాన్ని అందిస్తూ జమ్మికుంట పట్టణ పరిసర ప్రాంతాలలో మంచి పేరు తెచ్చుకున్న రిషిక హాస్పటల్ యజమా న్యానికి జాతీయ స్థాయిలో అవార్డు కూడా వచ్చింది. పిల్లల ప్రత్యేక వైద్య నిపుణులైన డాక్టర్ బి రమేష్ ఎండి పిల్లల వైద్య నిపుణుల పర్యవేక్షణలో రిషిక పిల్లల హాస్పిటల్లో ప్రతిరోజు ఎంతో మంది పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. జమ్మికుంట పట్టణంలో వీణవంక రోడ్, గాయత్రి బ్యాంకు గల్లీలో గల రిషిక పిల్లల హాస్పిటల్లో ప్రతిరోజు వైద్యం అందిస్తూ పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేస్తున్నారు డాక్టర్ బి. రమేష్. సుమారు 7 సంవత్సరాలుగా జమ్మికుం టలో తన వైద్య సేవలను అందిస్తూ ఇటీవల నూతన హాస్పిటల్ నిర్మించి అన్ని రకాల హంగులతో పిల్లలకు వైద్య సేవలు అందిస్తున్నారు.

### ◈ రిషిక హాస్పిటల్ ప్రత్యేకతలు...

రిషిక హాస్పిటల్లో 50 పడకలతో అన్ని రకాల సదుపాయాలతో పిల్లలకు అందుబాటులో ఉంచారు. అంతేకాకుండా పిడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్, నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్, అత్యాధునిక పరికరాలు రిషిక హాస్పిటల్ ప్రత్యేకం. అంతేకాకుండా క్యాష్ లెస్ వైద్యం, వివిధ ఇన్సూరెన్స్ కంపెనీల కార్డులతో ఉచిత వైద్యం అందించడం రిషిక హాస్పిటల్ ప్రత్యేకత. కరీంనగర్, వరంగల్ లాంటి పట్టణాలకు దీటుగా జమ్మి కుంటలో కార్పొరేట్ స్థాయి హాస్పిటల్ ను ఏర్పాటు చేసి పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ బి. రమేష్ చేస్తున్న సేవలను అంతర్జాతీయ సంస్థలు గుర్తించి ఆయనకు ఉత్తమ డాక్టర్ రత్న అవార్డుకు ఎన్నిక చేశారు. ఇటీవల ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయనకు అవార్డు అందించారు.

### ◈ మెరుగైన వైద్య సేవలు అందించడమే మా లక్ష్యం : డాక్టర్ బి. రమేష్

కంటికి రెప్పలా కాపాడుకుంటూ పిల్లలే తమ ప్రాణంగా చూసుకుంటున్న తల్లిదండ్రులకు ఆ పిల్లలకు ఏదైనా అనారోగ్యంతో బాధపడుతుంటే ప్రాణాలను అరచేతుల పెట్టుకొని తమ వద్దకు వస్తారని, అలాంటి పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించి తల్లిదండ్రుల కళ్ళల్లో ఆనందం చూడడమే రిషిక హాస్పిటల్ లక్ష్యం అని డాక్టర్ రమేష్ తెలిపారు. తమ హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ సేవలు, క్యాష్ లెస్ సేవలు అందిస్తున్నామని, అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయని పిల్లలకు ఎలాంటి సమస్య వచ్చినా 24 గంటలు అందుబాటులో ఉండి సేవ చేయడానికి సిబ్బంది, తాము అందుబాటులో ఉంటామని ఆయన తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

- వంట సామాగ్రిని పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- మధ్యాహ్న భోజన కార్మికులకు అవగాహన సదస్సు
- మెనూ విషయంలో ఎట్టి పరిస్థితుల్లో కాంప్రమైజ్ కావద్దు
- మండల విద్యాధికారి హేమలత



**జమ్మికుంట, డిసెంబర్ 2 (నినాదం న్యూస్) :** ఇటీవల వరుసగా జరుగుతున్న ఘటనలతో అప్రమత్తమైన అధికారులు మధ్యాహ్న భోజన కార్మికులతో సమావేశం నిర్వహించారు. సోమవారం జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులతో అవగాహన సదస్సును మండల విద్యాధికారి హేమలత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా కొనసాగిన మధ్యాహ్న భోజన పథకం ఇప్పుడు ఎందుకు ఇలా జరుగుతుందో ఆయా పాఠశాల ఉపాధ్యాయులు అధ్యయనం చేయాలని ఆమె సూచించారు. గతంలో జరిగిన సంఘటనలు దృష్టిలో పెట్టుకొని ఇకపై ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటన జరగకుండా మధ్యాహ్న భోజన కార్మికులతో ఉపాధ్యాయులు సమన్వయంతో ఉంటూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే విధంగా చూసుకోవాలని ఆమె తెలిపారు. ముఖ్యంగా వంటలు వండే సమయంలో వంట సామాగ్రిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని వంట వండే పరిసర ప్రాంతాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. విద్యార్థులకు భోజనం పెట్టేటప్పుడు ఉపాధ్యాయులు దగ్గరగా ఉండాలని వారు తినేవరకు అక్కడే ఉండాలని వీలైతే మీరు తిన్న తర్వాతనే విద్యార్థులకు భోజనం వడ్డించాలని ఆమె సూచించారు. విద్యార్థులకు వడ్డించే భోజనం విషయంలో ఎలాంటి కాంప్రమైజ్ కావద్దని మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆమె మధ్యాహ్న భోజన కార్మికులకు తెలిపారు. గతంలో కన్నా ఇప్పుడు ప్రభుత్వం బిల్లులు కూడా ఆపడం లేదని డబ్బులు సరిపోడం లేదని గతంలో వచ్చిన ఫిర్యాదుల మేరకు ప్రభుత్వం స్పందించి డబ్బులను కూడా పెంచి ఇవ్వడం జరుగుతుందని ఇకపై ఎక్కడ తప్పు జరగకుండా పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందించే విషయంలో అందరూ జాగ్రత్తగా ఉండాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్నం భోజన కార్మికులు హాజరయ్యారు.



# టెట్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ తరగతులు

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, డిసెంబర్ 2(నినాదం న్యూస్):** వివిఎన్ఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న టెట్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ తరగతులను టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్‌లో అల్ఫోర్స్ విద్యా సంస్థ ఆధ్వర్యం లో ఐఐటి నీటిలో శిక్షణ ఇచ్చిన మాదిరిగానే టెట్ అభ్యర్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు ఈ మేరకు ఆయన క్యాంప్ ఆఫీస్ లో టెట్ శిక్షణకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ, ఇప్పటికే పలు నియోజకవర్గాల పర్యటించిన పర్యటనలో భాగంగా నిరుద్యోగులకు అందుబాటులో ఉచితంగా ఆల్ ఫోర్స్ ఈ క్లాస్ యాప్‌ను అందజేయగా అందులో ఇప్పటికే 50000 మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకున్నట్లు ఆయన తెలిపారు. అందులో 56 కాంపిటీటివ్ ఎగ్జామ్స్ సంబంధించి స్టడీ మెటీరియల్ ఉంచినట్లు ఆయన వివరించారు. అలాగే కరీంనగర్ చెందిన యువత కోసం టెట్ అభ్యర్థులకు ఉపయోగపడేలా వీఎన్నార్ క్లాసెస్ పేరుతో తరగతులు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా తరగతులు జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్‌లో తరగతులు ఉంటాయన్నారు. ఎందుకోసం అభ్యర్థులు డిసెంబర్ 3,4 తేదీలలో ఆన్లైన్లో రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులను ఎంపిక చేసి తరగతులు నిర్వహిస్తామని ఆయన వివరించారు. ఎందుకోసం హైదరాబాదు నుంచి సీనియర్ ఫ్యాకల్టీతో తరగతులు నిర్వహిస్తామని చెప్పారు. ఎందుకు సహకరించిన కిడ్స్ ట్యుటోరియల్ నిర్వాహకులు సత్యం టీచర్స్ అకాడమీ నిర్వాహకుడు చందులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ తరగతులు ఉదయం 9 గంటల నుంచి ఐదు గంటల వరకు తరగతులు ఉంటాయని అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# నేనేం ఐటమ్ గర్ల్‌ను కాదు.. : తమన్నా



రజనీకాంత్ 'జైలర్'లో 'వా.. కావాలయ్యా.. దా.. దా..' అంటూ ఐటమ్ నంబర్లో చెలరేగిపోయింది తమన్నా. ఆ సినిమాలో ఆమె చేసింది చిన్న పాత్రే అయినా.. ఆ పాట, అందులో తమన్నా నాట్యాభినయం కొన్ని నెలలపాటు సోషల్ మీడియాను కుదిపేశాయనే చెప్పాలి. రీసెంట్‌గా 'స్త్రీ 2'లో కూడా ఓ చిన్న పాత్ర చేశారు తమన్నా. అందులో కూడా 'ఆజ్ కీ రాత్..' పాటలో సందడి చేశారు. ఆ సినిమా ఏకంగా 900కోట్ల క్లబ్‌లో చేరింది. దాంతో 'తమన్నా ఐటమ్ సాంగ్ చేస్తే సినిమా హిట్' అనే సెంటమెంట్ మొదలైంది. మామూలుగానే సినిమావాళ్లకు సెంటిమెంట్లు ఎక్కువ. అందుకే.. దర్శక, నిర్మాతలంతా ఐటమ్ సాంగ్స్ చేయమంటూ తమన్నా ఇంటిముందు క్యూ కడుతున్నారట. దాంతో తమన్నా అసహనం వ్యక్తం చేశారు. రీసెంట్‌గా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ 'నేను చేసిన పాటలు ఆ సినిమాల సక్సెస్‌లకు హెల్ప్ అవ్వడం ఆనందంగానే ఉంది. అందుకని, వరుసగా ఐటమ్ నంబర్లే చేయమంటే ఎలా? 'జైలర్' రజనీసార్ సినిమా అవ్వడంతో ఇష్టంతో చేశా.

'స్త్రీ2' డైరెక్టర్ అమర్ కౌశిక్ నాకు మంచి ఫ్రెండ్. తను అడగ్గానే కాదనలేక చేశా. అంతేతప్ప అదేపనిగా ఈ తరహా పాటలు చేయడానికి నేనేం ఐటమ్ గర్ల్‌ని కాదు..' అంటూ అసహనం వ్యక్తం చేసింది తమన్నా భాటియా.

# శ్రీకాంత్ ఓదెలతో చిరంజీవి మెగా ప్రాజెక్టు




ఒక్క సినిమా డైరెక్ట్ చేసిన వశిష్టకు, తన సినిమాను డైరెక్ట్ చేసే ఛాన్స్ ఇచ్చేశారు చిరంజీవి. ఆ సినిమానే 'విశ్వంభర'. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. ఇదిలావుంటే.. 'విశ్వంభర' తర్వాత మరో కుర్ర డైరెక్టర్‌తో సినిమా చేయనున్నారట చిరంజీవి. తనెవరో కాదు, 'దసరా'తో నానికి భారీ విజయాన్ని ఇచ్చిన శ్రీకాంత్ ఓదెల. ప్రస్తుతం నానితోనే 'ప్యారడైజ్' అనే సినిమా చేస్తూ బిజీగా ఉన్నారు శ్రీకాంత్. ఈ సినిమా తర్వాత మెగా మూవీకి ఆయన రెడీ అవుతారనేది లేటెస్ట్ న్యూస్. ఇటీవలే చిరంజీవికి ఆయన ఓ కథ వినిపించారని, ఆ కథ చిరంజీవికి కూడా బాగా నచ్చిందని, బౌండ్ స్క్రిప్ట్‌ని సిద్ధం చేయమని శ్రీకాంత్‌ని చిరంజీవి ఆదేశించారనేది ఫిల్మ్‌వర్గాల్లో బలంగా వినిపిస్తున్న టాక్. చిరంజీవి 'విశ్వంభర', శ్రీకాంత్ ఓదెల 'ప్యారడైజ్'.. ఈ రెండు సినిమాలు పూర్తయ్యాక, ఈ మెగా ప్రాజెక్ట్ ఉంటుందట. ఈ వార్త ఫిల్మ్ వర్గాల్లో పొక్కడంతో కుర్ర డైరెక్టర్లకు అవకాశాలిస్తూ భిన్నమైన ప్రయాణాన్ని చిరంజీవి సాగిస్తున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## 8 ఏండ్ల తరువాత



# ప్రేక్షకుల ముందుకు ఉపేంద్ర



కన్నడ రియల్ స్టార్ ఉపేంద్ర స్వీయ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం. దాదాపు 8 ఏండ్ల గ్యాప్ తర్వాత ఈ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు ఉపేంద్ర. మనో హరన్-శ్రీకాంత్ కేపి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాలో ఉపేంద్రకు జోడీగా రీష్మా నానయ్య నటిస్తుంది. కాంతర ఫేమ్ అజనీష్ లోకనాథ్ సంగీతం సమకూర్చుతున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన గ్లింప్స్ ప్రేక్షకులను ఆకట్టు కుంది. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి వార్నర్ పేరిటా టీజర్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ టీజర్ చూస్తుంటే.. అనే ఫిక్షనల్ వరల్డ్‌లో ఈ సినిమా స్టోరీ ఉండనున్నట్లు తెలుస్తుంది. గ్లోబల్ వార్మింగ్, ఏఐ, కరోనా, ఆర్థిక ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, యుద్ధాలతో ముగిసిన అనంతరం 2040లో భూమి ఎలా ఉండబోతుంది.. ప్రజలు ఎలా జీవిస్తున్నారు. భూమిని కాపిటలిస్ట్‌లు లాక్కొని ఎలా నాశనం చేశారు అనేది ఈ సినిమాలో చూపించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ వరల్డ్‌లో ఉపేంద్ర పవర్‌ఫుల్ రోల్‌గా కనిపించబోతున్నాడు. మరోవైపు ఈ సినిమాను డిసెంబర్ 20న తెలుగుతో పాటు, కన్నడ, మలయాళం, తమిళ భాషల్లో ప్రేక్షకుల ముందుకు తీసుకురా బోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.

# అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే శ్రీలీల సందడి



టాలీవుడ్ హీరో బాలకృష్ణ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న పాపులర్ టాక్ షో అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే. సీజన్ 4లో ప్రతీ ఎపిసోడ్‌కు ఎంటర్‌టైన్ మెంట్ డోస్ పెంచుతూ వెళ్తున్నాడు. ఇప్పటివకే పలువురు సెలబ్రిటీలు సందడి చేయగా.. తాజాగా శ్రీలీల, నవీన్ పొలిశెట్టితో కొత్త ఎపిసోడ్ చేసింది బాలకృష్ణ టీం. ఎపిసోడ్ 6 ప్రోమోను విడుదల చేశారు. మీరు ఎమ్మెల్యే..నేను ఎమ్మెల్యే.. మీరు మెంబర్ ఆఫ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ.. నేను మెంబర్ ఆఫ్ లాస్ట్ బెంచ్ అసోసియేషన్.. అంటూ ఫన్ టైమింగ్ కామెడీతో షురూ అయింది ప్రోమో. రియల్ లైఫ్‌లో చిట్టీ దొరికిందా..? అని నవీన్ పొలిశెట్టి అడిగాడు బాలకృష్ణ. డేట్‌కు వెళ్దామన్నామనుకో ఏ యాక్టర్‌ను తీసుకొని వెళ్తామని అడిగితే.. మనం ఇప్పటికే డేట్‌లో ఉన్నామంటున్నాడు నవీన్ పొలిశెట్టి. బాలయ్యతో శ్రీలీల, నవీన్ పొలిశెట్టి సరదా చిట్‌చాట్, ఆటపాటతో సాగుతున్న సీజన్ 4 ఎపిసోడ్ 6 ప్రోమో నెట్టింట వైరల్ అవుతోంది. ఫుల్ ఎపిసోడ్ డిసెంబర్ 6న విడుదల కానుంది. ఇప్పటికే ఈ షోలో ఏపీ సీఎం నారాచంద్రబాబునాయుడు, మాలీవుడ్ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్, కోలీవుడ్ స్టార్ అల్లు అర్జున్ సందడి చేశారని తెలిసిందే.

# రాజమౌళి.. మహేష్‌బాబు బిజీ..బిజీ : నమ్రత



హాలీవుడ్ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ 'ముఫాసా- ది లయన్ కింగ్'. 2019లో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం 'ది లయన్ కింగ్' సినిమాకు ఈ చిత్రం ప్రీక్వెల్‌గా వస్తుంది. ఈ సినిమా డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా ఇంగ్లీష్, హిందీ, తెలుగు, తమిళం భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది. అయితే ఈ సినిమాకు తెలుగు వెర్షన్‌లో అగ్ర హీరో మహేశ్‌బాబు వాయిస్ ఓవర్ ఇస్తున్న విషయం తెలిసిందే. ఇందులో ప్రధాన పాత్ర అయిన 'ముఫాసా'కి బాలీవుడ్‌లో షారుఖ్ ఖాన్ వాయిస్ ఓవర్ ఇవ్వగా.. తెలుగులో మహేశ్ తన గాత్రాన్ని అందించారు. అయితే ఈ మూవీ విడుదల తేదీ దగ్గరపడటంతో ప్రమోషన్స్‌లో భాగంగా సినిమా పోస్టర్‌ని ఆదివారం హైదరాబాద్‌లో లాంచ్ చేశారు. ఇక ఈ వేడుకకు మహేశ్‌బాబు సతీమణి నమ్రతా శిరోద్కర్ ముఖ్య అతిథిగా హాజరుకాగా.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నమ్రత మాట్లాడుతూ.. మహేశ్ ప్రస్తుతం రాజమౌళి సినిమాతో బిజీగా ఉన్నాడు. అందుకే ఈ వేడుకకు రాలేకపోయాడు. ఇది అనుకోకుండా జరిగింది. ఇది ఫ్యామిలీ ఎమోషనల్ రైడ్. మహేశ్ చాలా ఎంజాయ్ చేస్తూ డబ్బింగ్ చెప్పారు. తప్పకుండా అందరికీ నచ్చుతుందని తెలిపారు. దిగ్గజ దర్శకుడు రాజమౌళి, మహేశ్ బాబు కాంబోలో ఓ సినిమా తెరకెక్కనున్న విషయం తెలిసిందే.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741